Lalithaa®
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 200, పేజీలు : 10+4 వెల : 6.50

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం
గోపాలపట్నం • ఒంగోలు • నరసరావుపేట
హైదరాబాద్



ఏ ఆఫర్‌నూ నమ్మకండి!


తరుగు ఎంత అని అడగండి!

లలితా జ్యువెల్లరి మాదిరిగా తరుగును దాచిపెట్టకుండా, బహిరంగంగా
ఏ ఇతర షోరూంలు చెప్పడం లేదు. ఆఫర్లు అన్నీ కంటితుడుపు పనులే!
తక్కువ తరుగులో నగలు కొనేటప్పుడే మీకు అదనపు బంగారం లభిస్తుంది.
డబ్బులు ఆదా అవుతుంది.

1% అధిక తరుగు = గ్రాముకు రూ.50 నష్టం

Lalithaa®
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

స్థలాభావం కారణంగా నగలను చిన్నవిగా చూపించాం. నేరుగా, మరింత స్పష్టంగా చూసేందుకు లలితా జ్యువెల్లరి షోరూంకు మిమ్మల్ని మనసారా ఆహ్వానిస్తున్నాం.




ఇది మా షోరూంలోని నగల శ్రేణిలో ఓ చిన్న భాగం మాత్రమే! మా వద్ద ఉన్న అన్ని రకాల నగలు ఇదేవిధంగా, మార్కెట్‌లోనే తక్కువ తరుగుకు లభిస్తుంది!

లక్షలాది డిజైన్లు!

# బిజెపి నాయకత్వంపై భగ్గుమన్న రాములమ్మ

### పార్టీలో మాట్లాడేందుకు అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు?: విజయశాంతి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో మాదిరిగానే బిజెపిలో సైతం ధిక్కార స్వరం బయటకు వచ్చింది. బిజెపి నాయకత్వంపై ఆ పార్టీ సీనియర్ నాయకురాలు విజయశాంతి గుర్రమన్నారు. ఉద్యమకారిణిగా ఉన్న తన గొంతు నొక్కేస్తున్నారంటూ రామలమ్మ మండిపడ్డారు. గురువారం సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన ఆమె మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం తనను నిశబ్దంలో ఉంచిం దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో మాట్లాడేందుకు అవకాశం ఎందుకు ఇవ్వడం లేదో తెలుపాలన్నారు. తన సేవలను ఎలా ఉపయోగించుకుంటారో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, లక్ష్మణ్‌కే తెలియాలన్నారు. తాను ఎక్కడి నుంచి పోటా చేయాలనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. నేను అసంతృప్తిగా ఉన్నానో లేదో పార్టీ నేతల వద్ద స్పష్టత తీసుకోవాలన్నారు. సర్వాయి పాపన్న జయంతి సంద ర్భంగా మాట్లాడామని అనుకున్నా, లక్ష్మణ్ వచ్చి మాట్లాడారు.. వెళ్లిపోయారు.. నాకేమి అర్థం కాలేదు, నా సేవలను ఎలా ఉపయోగించుకుంటారో తెలియదు. పార్టీ బాధ్యతలు ఇచ్చినప్పుడే ఏమైనా చేయగలం అన్నారు. నా పాత్ర ఎప్పుడూ టాప్ పాత్రే అన్నారు. రాములమ్మ ఎప్పుడూ రాములమ్మ పాత్రే అన్నారు.

## ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి చేస్తున్న కార్య క్రమాలకు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్ అన్నారు. రాష్ట్రంలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన తరుణ్‌చుగ్‌తో ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతిలు ఎయిర్‌పోర్టు సమీపంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన, పార్లమెంట్ ప్రవాస్ యోజన, ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి, మునుగోడు ఎన్నికలపై చర్చిం చారు. రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి చేస్తున్న కార్య క్రమా లను అడ్డంకులు కల్పిస్తున్నా బిజెపి కార్యకర్తలు నాయకులు భయ పడకుండా ముందుకు సాగుతున్న విధానం, ప్రజల నుంచి బిజెపికి పెరు గుతున్న మద్దతు, కేంద్రమంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొననున్న బహిరంగ సభ కార్యక్రమాలపై సమీక్ష, ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్ర మాన్ని నిరంతరం కొనసాగించాలన్ని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## 27న చలో బైరాన్ వీర బైరాన్‌పల్లి

### మాజీ ఎంపి రాపోలు ఆనందభాస్కర్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** 1947లో హైదరాబాద్ నిజాం సంస్థా నం ప్రజానీకం మువ్వన్నెల జెండాను ఎగురవేసేందుకు విముక్తి, విమోచన, విలీన సాయుధ పోరాటాలు భారీ బలిదానాలు జరిగాయని మాజీ పార్ల మెంటు సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్ అన్నారు. భైరాన్‌పల్లి సాయుధ యోధుల భారీ బురుజు నిర్మించుకుని స్త్రీ పురుషులంతా పోరాటాలు చేశారన్నారు. 1948 ఆగస్టు 27న రజాకార్ మూకలు భైరాన్‌పల్లి చుట్టుముట్టి మారణహోమం సాగించి 118 మంది సమరయోధులను హతమర్చారన్నారు. ఈ సంఘటన జరిగి 74 సంవత్సరాలు గడిచిపోయి 75 సంవత్సరంలో అడుగుపెడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 27న తెలంగాణ వ్యాప్తంగా భైరాన్‌పల్లి అమర దినం పాటించాలన్నారు. వీలైన వారు భైరాన్‌పల్లికి రావాలన్నారు.

## గాంధీభవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జన్మదిన వేడుకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నాయకులు ఆయనకు గనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్, అంజన్‌కుమార్‌యాదవ్, శంబుల శ్రీకాంత్, అల్లం భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహేష కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మొగల్ పాలకులనే ఎదురించి బహుజనుల అభివృద్ధి గురించి ఎంతో కృషి చేశాడన్నారు. మరో వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సుల్తానుల పాలనను ఎదురించి, గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన ధీరుడు అన్నారు. గౌడ సంఘం అధ్యక్షులు కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ హస్తినపాలకులు వెన్నులో వణుకుపట్టించిన తొలి తెలుగు తేజం అన్నారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేయాల్సిన అవసరం లేదు: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాల్సిన అవసరం నాకు లేదని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో తాను చేసిన ఎన్నో కార్యక్రమాలు, క్రమ శిక్షణ చూసి అధిష్టానం నాకు ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్‌గా బాధ్యత ఇచ్చిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా 2018లో ప్రజాచైతన్యయాత్ర కన్వీనర్ కార్యక్రమాలు విజయవంతం చేశానన్నారు.

## మునుగోడు ఉపఎన్నికపై బిజెపి జాతీయ నాయకత్వం ఫోకస్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో, ఆ స్థానాన్ని గెలిచేందుకు బిజెపి జాతీయ నాయకత్వం దృష్టిసారించింది. రాష్ట్రానికి బిజెపి జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ రానున్నారు. శుక్రవారం బిజెపి ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. మునుగోడు ఉప ఎన్నికపై చర్చిస్తారని బిజెపి నేతలు తెలిపారు. దుబ్బాక, హుజురాబాద్‌లలో గెలుపు, నాగార్జునసాగర్‌లో పరిస్థితులు అంచనాలను వేయనున్నారు. ఈ సారి మునుగోడులో గెలిచి దక్షిణ తెలంగాణాలో సత్తా చాటాలని చూస్తున్నారు.

## రీవెరిఫికేషన్‌లో పాసైన విద్యార్థిని

### 31 మార్కులు పెరిగిన వైనం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఇంటర్ బోర్డు తప్పిదంతో పాసైన విద్యార్థిని ఫెయిలైంది. బైపీసీ చదివే ముస్కాన్ బేగం ఇంటర్ మొదటి సం వత్సరంలో అన్ని సబ్జెక్టులలోనూ పాసైంది. సెకండియర్ పరీక్షలను ఈ ఏడాది మే నెలలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాసింది. అన్ని పరీక్షల్లోనూ పాసైన విద్యార్థిని జువాలజీలో 10 మార్కులు వచ్చినట్టు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో వెల్లడైంది. దీంతో విద్యార్థినితోపాటు.. వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళన చెందారు. ముస్కాన్ బేగం తాను జువాలజీ పరీక్ష బాగా రాశానని తల్లిదండ్రులకు చెప్పగా వారు రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేయమని చెప్పడంతో రూ. 600 చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసింది. రీవెరిఫికేషన్‌లో ముస్కాన్ బేగంకు జువాలజీలో 41 మా ర్కులు వచ్చాయి. విద్యార్థినితోపాటు.. వారి తల్లిదండ్రులు కూడా ఇప్పుడు సంతోషంగా ఉన్నారు. ఇంటర్ బోర్డు ఫలితాలను ప్రకటించే ముందే ఒకటికి, రెండుసార్లు చెక్ చేసుకొని ప్రకటించాలని ఎన్నిసార్లు.. ప్రభుత్వం చెబుతున్నా.. ఇంటర్ బోర్డు తీరు మారడం లేదని సంఘాలు విమర్శిస్తున్నాయి. ముస్కాన్ బేగం ఫలితాల్లో జరగిన తప్పుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# నూతన గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు

### నిధుల కేటాయింపు, ఖర్చుపై మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్ సమీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం-సంస్కరణలో భాగంగా ఏర్పాటైన నూతన గ్రామపంచాయతీలన్నింటికి సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీ, కేటాయించిన నిధులతో వారి ఆదేశాల మేరకు త్వరలో కొత్త భవనాలను దశల వారీగా నిర్మిస్తామని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌లు తెలిపారు. భవనాలు లేని పాత గ్రామ పంచాతీల్లోనూ కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన లంబాడా తండాలు, ఏజెన్సీ గూడాల్లోనూ త్వరలోనే కొత్త భవనాలను నిర్మిస్తామన్నారు. ఈ విషయంలో నిధులు, విధి విధానాలు, ప్రణాళికలపై మంత్రుల క్వార్టర్స్ లో చర్చించారు. ఈ సమా వేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ, పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, ఈఎన్‌సి సంజీవరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. వాటిలో గ్రామపంచాయతీ భవనాలు లేని తండాలు 1097 ఉండగా, ఏజెన్సీ ప్రాంతాలలో 688 ఉన్నాయన్నారు. అదేవిధంగా 2960 మైదాన ప్రాంత గ్రామపంచాయతీలల్లో భవనాలు లేవన్నారు. మొత్తం 4745 గ్రామపంచాయతీలకు కొత్త భవనాల అవసరం ఉందన్నారు. అయితే వీటిలో ఇప్పటికే సంబంధిత ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు నుంచి అందిన ప్రతిపాదనలు ఇంకా అందాల్సిన ప్రతిపాదనలు భట్టి దశల వారీగా తండాలకు ఏజెన్సీ ఆవాసాలకు, ఇతర గ్రామాలకు ప్రాధాన్యత ర్కమంలో మంజూరు చేసి వేగంగా నిర్మిస్తామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో కొత్త భవనాల పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు మిగిలిన వాటిని త్వరలో నిర్మిస్తామన్నారు.

#### సర్వాయి పాపన్న తెలంగాణ ఆత్మగౌరవం

సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం అని మంత్రి ఎర్రబెల్లి దయాకం రావు అన్నారు. సామాన్యమైన జీవితం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగాడని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం (లాషాపూర్‌లో ఉన్న నాటి భవనాలను కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. వాటి సంరక్షణకు చర్యలు ప్రారంభించామన్నారు. బడుగుల ఆత్మగౌరవం కోసం సిఎం కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.



#### టిఆర్ఎస్‌లో చేరిన చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండెపాక నాగన్న, బండెపాక సోమయ్యల ఆధ్వర్యంలో 30 మంది నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి మంత్రి ఎర్రబెల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రైవేటు కాలేజీల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల నిర్వహణ తగదు

### ఓయులో ఎస్ఎఫ్ఐ నిరసన

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో పీహెచ్‌డీ అడ్మిషన్ల నిర్వహణను విరమించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ప్రైవేటు కాలేజీలకు కూడా పీహెచ్‌డీ అడ్మిషన్స్ చేసుకునే సెంటర్స్‌ను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి నాయక్, శ్రీను, సాయికిరణ్, అనంత్ శర్మ, కృష్ణ, పవన్, గోపీనాథ్, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ ప్రైవేటు కాలేజీలకు పీహెచ్‌డీ అడ్మిషన్ల నిర్వహణ సెంటర్స్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు కాలేజీలకు పీహెచ్‌డీ గైడ్‌షిప్ చేసే ప్రొఫెసర్లు చాలా తక్కువ మంది ఉంటారని.. అలా గైడ్‌షిప్ ఇచ్చే ప్రొఫెసర్లు విద్యార్థి పీహెచ్‌డీ పూర్తయ్యే వరకు అదే కాలేజీలో కొనసాగుతారనే గ్యారంటీ ప్రైవేటు కాలేజీల్లో ఉండదన్నారు. కాలేజీలో యాజమాన్యం విద్యార్థి అడ్మిషన్ తీసుకున్న తరువాత అధిక ఫీజులు వసూలు చేస్తూ క్వాలిటీ లేని పరిశోధనలను తయారు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రైవేటు కాలేజీల్లో పరిశోధనలు చేయడానికి అవసరమైన సౌకర్యాలు ఉండవని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు లేకుండానే ప్రైవేటు కాలేజీలు కొనసాగుతున్నాయని.. అటువంటి కాలేజీలకు ఇప్పుడు పీహెచ్‌డీ సెంటర్స్ ఏర్పాటు చేయడం అంటే పరిశోధన విద్యను వ్యాపారం చేయడం తప్ప మరోకటి కాదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని రిటైర్డ్ ప్రొఫెసర్లకు, డిగ్రీ లెక్చరర్లకు కూడా గైడ్‌షిప్ ఇవ్వాలన్నారు. పరిశోధక విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీలో రెగ్యులర్ అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని రవి నాయక్ డిమాండ్ చేశారు.

## షెకావత్‌జీ.. కాళేశ్వరంపై మాటలు సరే చర్యలు ఏమిటో తెలపండి

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వంలో ఇటీవల జరిగిన పరిస్థితులకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుపాలంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి గజేంద్రసిగ్ షెకావత్‌ను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి గురించి ఎన్నో సార్లు పార్టీ తరుపున చెప్పి చూశామని రేవంత్‌రెడ్డి అన్నారు. చర్యలు చేపట్టాలని, డిమాండ్ చేసినా పట్టిచుకోలేదన్నారు. కేంద్ర మంత్రి షెకావత్ జీ కాళేశ్వరం అవినీతి పై ఎన్నో సార్లు అవినీతిపై కాంగ్రెస్ పార్టీ తరుపున చెప్పి చూశామన్నారు. కానీ ప్రభుత్వం పట్టించుకలేదు, చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పుడేమో మీరు అవినీతి జరిగింది అంటున్నాన్నారు. మాటలు సరే ముందు చర్యల సంగతి ఏమిటో చెప్పాలంటూ కేంద్రమంత్రిని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు.

# కుటుంబ పాలనకు ఇక చరమగీతం

### రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపిదే అధికారం
### టిఆర్ఎస్ ప్రభుత్వంపై విసిగిన రాష్ట్ర ప్రజలు
### బహిరంగసభలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

**కోరుట్ల, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అహంకార సర్కార్ టీఆర్ఎస్ రాజ్యమేలుతుందని, అట్టి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో కూళదోస్తామని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బీజేపీ (గల్లీ మనదే-ఢిల్లీ మనదే) భారీ బహిరంగ సభ గురువారం జరిగింది. ఈ సభలో బీజేపీ జాతీయ నాయకులు సురభి భూంరావు తనయుడు సురభి నవీన్‌కుమార్ తరుణ్ చుగ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా, ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మాట్లాడుతున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్

తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతుందని కొడుకు, కూతురు, అల్లుళ్లకు పదవులు తెలంగాణలో ఆరాచక పాలన సాగిస్తున్నారన్నారు. నిరుద్యోగ విద్యార్థులు, యువతకు ఎలాంటి ఉపాధి లేకుండా చేసి వారి జీవితాలను ఆగం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, తెలంగాణలో బీజేపీని కోరుకుం టున్నారన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ముందుకు పోతుందన్నారు.

తరుణ్ చుగ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధింస్తుందని, కేసీఆర్ సర్కార్‌కు బాయ్ బాయ్ చెబుతామన్నారు. ఉద్యమంతో సాధించిన తెలంగాణను కేసీఆర్ భ్రష్టు పట్టించాడని, బంగారు

#### తెలంగాణ కాషాయ జెండా ఎగరడం ఖాయం : ఎంపి ధర్మపురి అరవింద్

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. కోరుట్లలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన టీఆర్ఎస్ పార్టీపై విరుచుకపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీయారా కేటీయారా అని ప్రజలు పరేషాన్ అవుతుంటే కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావా సంజయ్‌కుమారని అయోమయంలో ఉన్నారన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అంతమొందించడమే బీజేపీ ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గాంట్లు 7న్నర కోట్లను సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్‌కే తగలేశారన్నారు. రూ. 5వేల కోట్లతో ఎన్ఆర్ఐ సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులకు అండగా నిలుస్తామన్నారు. కోరుట్ల ప్రాంత పద్మశాలీలు ముంబాయి ప్రాంతంలో పనులు చేస్తుంటారని వారి కోసం జగిత్యాల నుండి ముంబాయికి రైలును పునః ప్రారంభించాలని తరుణ్‌చుగ్‌ను కోరారు.

## భార్యాభర్తల్లో ఒక్కరికే పీఎం కిసాన్ ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకం కింద పెట్టుబడి సాయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. పీఎం కిసాన్ పెట్టుబడి ఆర్థిక సాయానికి సంబంధించి భార్యాభర్తల్లో ఒక్కరికే ఈ పథకాన్ని వర్తింప చేయుంది. నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఇరువురూ ఈ పథకం ప్రయోజనాన్ని పొంద లేదు. భార్యాభర్తలిరువురికీ సాగు భూమి ఉన్నా వీరిలో ఏ ఒక్కరికే పీఎం కిసాన్ పథకాన్ని వర్తింప చేయనుంది. అంతేకాకుండా భార్యాభర్తలిరువురూ ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే ఇద్దరికీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సాగు పెట్టుబడి సాయంనకు అనర్హత కలిగి ఉంటారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా నియమ నిబంధనల ప్రకారం ఒక రైతు తన వ్యవసాయ భూమిని పంటలను పండించేందుకు వినియోగించకుండా ఇతర పనులకు ఉపయోగించినట్లయితే అతను ఈ పథకానికి అనర్హుడు అవుతారు. ఎవరైనా వ్యవసాయ భూమి యజమాని ప్రభుత్వ ఉద్యోగి, రిటైర్డ్, సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ పథకానికి అనర్హులుగా కేంద్రం స్పష్టం చేసింది. అంతేకాకుండా డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు లేదా వారి కుటుంబ సభ్యులు కూడా అనర్హుల జాబితాలోకి వస్తారు. ఆదాయం పన్ను చెల్లించేవారు కూడా ఈ పథకం కింద లబ్ధిపొందడానికి అనర్హులు అవుతారు.

## దోస్త్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)లో ఫేజ్-1లో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(శుక్రవారం) కూడా అవకాశం కల్పించారు. వాస్తవంగా ఫేజ్-1లో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయడానికి గురువారం వరకు అవకాశం కల్పించారు. విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి శుక్రవారం కూడా అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

### గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** బిల్కిస్ బానో అత్యాచార కేసు దోషుల విడుదల చేసిన వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. దోషులను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేపిస్టులకు స్వాగతం చెప్పడం సమాజానికి చెంపపెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ట్విట్టర్‌లో వరుస ట్వీట్లు చేశారు. ఇలాంటి పరంపర సాగడం మొదలు కాక ముందే ఈ ప్రమాదపు సంప్రదాయాన్ని ఆపాల్సిన అవసరం ఉందని తెలిపారు. రేపిస్టులు, హత్య చేసిన వాళ్లు జైలు నుంచి విడుదల అయిన తర్వాత ఒక సిద్దాంతాన్ని పాటించే వాళ్లు కొంత మంది స్వాగతం చెప్పడం సమాజానికి చెంపెట్టు అని అన్నారు. రెమిషన్ విధానం కింద ఆగస్టు 15న 2002 నాటి బిల్కిస్ బానో అత్యాచార కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మంది దోషులను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిన విషయం విధితమే. జైలు నుంచి బయటకు వచ్చిన ఖైదీలకు ఒక సంస్థకు చెందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు మిఠాయిలు తినిపిస్తూ పూలదండలతో స్వాగతం చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అత్యాచారం, హత్య వంటి తీవ్రమైన నేరాలు చేసిన వారిని పవిత్రమైన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల చేయడం ఆ రోజుకు ఉండే పవిత్రతకు కళంకం అని పేర్కొన్నారు. రేపిస్టులు, జీవిత ఖైదు అనుభవిస్తున్న వారిని క్షమించరాదని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ వీరి విడుదల జరిగిందని ప్రస్తావించారు. నెలల గర్భిణీని రేప్ చేయడం, ఆమె మూడేళ్ల చిన్నారిని హత్య చేసిన రేపిస్టులను విడుదల చేసి గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వం సునితత్వం లేని తనాన్ని ప్రదర్శించిందని విమర్శించారు. ఇది చట్ట విరుద్ధమే కాకుండా మానవత్వానికి కూడా వ్యతిరేకమైనదని స్పష్టం చేశారు. ఒక మహిళగా బిల్కిస్‌భాను అనుభవించిన బాధను వేదను తాను అర్థం చేసుకోగలరని చెప్పారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పౌరులకు చట్టంపై విశ్వాసం సన్నగిల్లకుండా ఉండటానికి ఈ తప్పుడు నిర్ణయాన్ని గుజరాత్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇలాంటి ఘటనలు మన దేశంలోనే చెల్లుతాయి : మంత్రి కెటిఆర్ నిర్వేదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** బిల్కిస్ బానో అత్యాచార దోషుల విషయంలో మంత్రి కెటిఆర్ నిప్పులు చెరుగుతున్నారు. 11 మంది నిందితులకు గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయటాన్ని తీవ్రంగా తప్పుబట్టిన మంత్రి కెటిఆర్ ఇప్పుడు మరోసారి స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే 11 మంది దోషులను విడుదల చేయడాన్ని మంత్రి కెటిఆర్ ఖండించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్రమోదీ సర్కార్ జోక్యం చేసుకుని ఆ రేపిస్టులను విడుదల చేయకుండా...కఠిన శిక్ష పడేలా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి కూడా చేశారు. ఈ ఘటనపై మంత్రి కెటిఆర్‌తో పాటు పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. అయితే జైలు నుంచి విడుదలైన దోషులకు, స్థానికంగా కొంత మంది పూలమాలలు వేసి సత్కరించారు. దోషులను విడుదల చేయడంపైనే తీవ్ర వ్యతిరేకత వస్తుంటే... పైగా వారికి కొందరు పూల మాలలు వేసి ఆహ్వానించటాన్ని చూసి మంత్రి తీవ్ర అసహనాన్ని తనదైన శైలిలో వెల్లడించారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన కెటిఆర్... రేపిస్టులకు పూల మాలలు వేసి యుద్ధ వీరుల్లా సత్కరించటం మన దేశంలోనే చెల్లుతుందని నిర్వేదం వ్యక్తం చేశారు. కొందరి తీరుకిది నిదర్శనమంటూ రాసుకొచ్చారు. నిందితులకు పూలమాలలు వేయటంపై భారత్ గొంతెత్తి ప్రశ్నించాలని ఆయన సూచించారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంపై తిరగబడాలి



- నిజాం తరహా పాలన చేస్తున్న సిఎం కెసిఆర్
- బిజెపి పార్లమెంటరీ బోర్డు, పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యుడు, ఎంపి డా.కె.లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నిజాం, మొగలాయిల తరహా పాలన చేస్తున్నారని బిజెపి పార్లమెంటరీ బోర్డు, పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యుడు, ఎంపి డా. కె. లక్ష్మణ్ అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వపడేవిధంగా బడుగు, బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన ఆశాజ్యోతి సర్వాయిపాపన్న అన్నారు. గోల్కొండ కోటగా సామ్రాజ్యాన్ని స్థాపించి బడుగుల రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహనీయులు సర్వాయి పాపన్న అన్నారు. తెలంగాణ గడ్డపై స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఎందరో మహనీయులు త్యాగాల ఫలితమేనంటూ గుర్తుచేశారు. సిఎం కెసిఆర్ రాష్ట్రంలో నిజాం తరహా పాలనను కొన సాగిస్తున్నారన్నారు. తెలంగాణ యువత తిరగబడాల్సిన అవసరం వచ్చిందన్నారు. బిజెపికి అండగా యువత పోరాటం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనకు యువత చరమగీతం పాడాలన్నారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న జీవిత చరిత్ర పుస్తకాన్ని మాజీ ఎంపి విజయశాంతితో కలిసి లక్ష్మణ్ ఆవిష్కరించారు. అంతకంటే ముందు పార్లమెంటరీ బోర్డు, కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడిగా ఎన్నికైన లక్ష్మణ్‌ను సన్మానించారు. మహమ్మదీయుల ఆగడాలు, ఆకృత్యాలపై పోరాడిన వీరుడు అన్నారు. 13 మాసాలు ఇక్కడి ప్రాంత ప్రజలు కుల వృత్తుల అస్త్రాలనే ఆయుదాలుగా మల్చుకుని నిజాం, రజాకార్ల మీద పోరాటం చేశారన్నారు. తెలంగాణ గడ్డమీద స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే పాపన్నగౌడ్ చేసిన త్యాగం అన్నారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురమ్మ వంటి వారి పోరాట ఫలితమే అన్నారు. సర్దార్ పాపన్నగౌడ్ టిఆర్ఎస్ ప్రభుత్వం తిరగబడాలన్నారు. ప్రధాని మోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకల్లో ప్రజలు పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ఉద్య మకారుల పోరాటాల గురించి ప్రధాని మోడి ఎర్రకోట వేదికగా వివరించారిన, మోడి పిలుపునందుకు కెసిఆర్ నియంత పాలనపై యుద్ధం చేయాలని తెలంగాణ ప్రజలను కోరారు. ఉద్యమకారులు, యువత కలిసి రాష్ట్రంలో మరో పోరాటానికి సిద్ధం కావలన్నారు. మునుగోడు ఉప ఎన్నికతో తెలంగాణ మరో పోరాటానికి నాంది పలకాలన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా సభతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయన్నారు. పార్లమెంటరీ బోర్డులతో చోటు దక్కడం, సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 200, పేజీలు : 10+4 వెల : 6.50

## 10 మంది పిల్లల్ని కంటే రష్యాలో నజరానా

5లో

## రాయ్‌గఢ్ తీరానికి ఆయుధాలతో పడవ

# ఐటీలో శిఖరాగ్రానికి..

● మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు ● విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ వర్సిటీ ● మూడేళ్లలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ ● విశాఖలోనే ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ పార్క్ ● కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ పార్కుపై దృష్టి: సిఎం జగన్



**విజయవాడ, ఆగస్టు 18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు ఐటీ కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. విశాఖపట్టణం, తిరుపతి, బెంగుళూరుకు సమీపంలో ఉండే ప్రాంతంలోను ఈ సిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మూడు చోట్ల రెండు వేల ఎకరాల విస్తీరణలో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నారు. మరో మూడేళ్లల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ పరంగా అభివృద్ధి చేసే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. అధికారులకు జారీచేసిన ఆదేశాల్లో ఆయన విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్, ఐటీ, ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు, స్టేట్ డేటా సెంటర్, ఐటీ టవర్సు ఇవన్నికుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కులోనే ఉంటాయన్నారు.

విశాఖలో ఏర్పాటుచేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్, ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ క్లౌడ్ కంప్యూటింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు. దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. సిఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు. నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు. ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు. అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు.

కోవిడ్‌లాంటి మహ్మమారి బాగా విస్తృతిలోకి వచ్చిందనుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు. దీనిని కుడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి, సదరు అంశాలను ఏవిధంగా పాలసీలో ప్రవేశపెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారు. రాష్ట్రం పారిశ్రామీకంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నామన్నారు. నూతన పరిశ్రమలో 75శాతం అవకాశాలు స్థానికలకు కల్పిస్తున్నారు. కేంద్రం పారిశ్రామికరణ దిశలో మనం చేస్తున్న కృషిని అభినందించిన విషయాన్ని గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం 18నెలల వ్యవధిలో మనం అనేక రంగాల్లో జాతీయ స్థాయిలో కీలక గుర్తింపును పొందామన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలోను మంచి ఫలితాలను సాధించే దిశలో మనం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. కొపర్తి ఎలక్ట్రానిక్ పార్కును వేగవంతంగా అభి

≫7



## నేడు తిరుపతిలో సిజెఐ రమణ

**తిరుమల, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ ఒకరోజు తిరుపతి పర్యటనకు గురువారం రాత్రి ఇక్కడకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సిజెఐ హోదాలో రావడంతో ఆయనకు జిల్లా యంత్రాంగం పటిష్ట భద్రత కల్పించింది. ఈనెలలో ప్రధాన న్యాయమూర్తిగా పదవీవిరమణ చేయనున్న జస్టీస్ ఎన్‌వి రమణ తిరుపతి పర్యటనలో శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకునే అవకాశం వుందని తెలుస్తోంది.



లభ్యమైన గంజాయి బ్యాగులు

## 200 కిలోల గంజాయి స్వాధీనం


### అదుపులో స్మగ్లర్, ఇద్దరు పరార్

**పాడేరు, ఆగస్టు 18,ప్రభాతవార్త:** గురువారం తెల్లవారుజామున అల్లూరిజిల్లా ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి ఖరీదైన కారులో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు పాడేరు ఎస్ఈబి అధికారులు, టాస్క్‌ఫోర్సు అధికారులు సమన్వయంతో హుకుంపేట మండలంలో బృందాలుగా విడిపోయి వాహనాలు తనిఖీలు నిర్వహించామని టాస్క్‌ఫోర్సు ఎస్ఐ వీర్రాజు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా ముంచంగిపుట్టు మండలం కామయ్యపేట మార్గంలో

≫7

## మళ్లీ పిటిషన్ వేసిన ఎబివి

**విజయవాడ, ఆగస్టు18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో ఐపిఎస్ అధికారి ఎబివెంకటేశ్వరరావు కోర్టు దిక్కారణ పిటిషన్ దాఖలు చేసారు. హైకోర్టు తనకు అనుకూల రీతిలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఎబివెంకటేశ్వరరావు తన పిటిషన్‌లో హైకోర్టుకు వివరించారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రెండు పర్యాయాలు లేఖలు రాసినా తగిన రీతిలో స్పందన లేదని ఆరోపించారు. సస్పెన్షన్ కాలంలో తనకు పూర్తి జీతం, అలవెన్సులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికి ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోలేదని తన ఫిర్యాదులో హైకోర్టుకు ఎబి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్22 నుంచి మాత్రమే తనకు పూర్తి జీతం ఇచ్చారన్నారు. అయితే మిగిలిన నెలల జీతాలు, ఇతర బకాయిలు ఇవ్వలేదని ఆరోపంచారు. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 59.83 కోట్లు |
| మరణాలు-64.64 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 12,608 |
| మరణాలు - 72 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 435 |
| మృతులు -0 |



## మహిళా పోలీసులకు ఏప విధులు?

### సర్కార్‌ను ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా పోలీసుల విధి నిర్వహణపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. గ్రామ సచివాలయ సిబ్బందికి పోలీసు విధులు ఎలా కేటాయిస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. దీంతో వారికి పోలీసు విధులు ఇవ్వబోమని అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ న్యాయస్థానానికి తెలిపారు. మహిళా పోలీసుల విషయంలో కొత్త చట్టాన్ని తీసుకొస్తామని, దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌కూడా సిద్ధంగా ఉందని హైకోర్టుకు తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చట్టాన్ని ప్రవేశపెడతామన్నారు. స్త్రీ సంక్షేమ శాఖ పోలీసు శాఖ సంయుక్తంగా మహిళా పోలీసులను పర్యవేక్షిస్తుందని తెలిపారు. మహిళా పోలీసులకు నైట్ డ్యూటీలు వేస్తున్నారని పిటిషనర్ల తరపు న్యాయవాది నర్రా శ్రీనివాస్ ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం నైట్, పోలీసు డ్యూటీలు ఎలా వేస్తారని ప్రశ్నించింది. ఇకపై నైట్ డ్యూటీలు వేయబోమని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. విచారణను మరుసటి నెలకు వాయిదావేసినట్లు న్యాయవాదుల సమాచారం.

## పులివెందుల అభివృద్ధికి నడుం బిగించండి

### 'పడా'పై పూర్తి దృష్టి పెట్టాలి

### మెడికల్ కాలేజి, ఇంతర నిర్మాణాలు వేగంగా జరగాలి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల అభివృద్ధికి నిర్దేశించిన కార్యక్రమాలన్ని తక్షణం పూర్తిచేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై సీఎం జగన్ సమీక్షను నిర్వహించారు. జీఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్‌పై 41వ కిలో మీటరు వద్ద మొగవేరు అక్వాడెట్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులకు సూచించారు. పైడిపాలెం, కుమరంపల్లి గ్రామాలకు చెందిన 535 కుటుంబాలకు ముంపు బాదితుల పరిహారం మంజూరు చేయాలన్నారు. పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలన్నారు. పులివెందుల సిటీ సెంటర్‌పనులపై దృష్టిపెట్టాలన్నారు. పులివెందుల జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై అధికారులను సిఎం జగన్ ఆరా తీసారు. పనులు వేగవంతంగా జరగాలన్నారు. వాటర్‌గ్రిడ్ పనుల పురోగతిని అధికారులు సమావేశంలో వివరించారు. పులివెందుల మెడికల్ కళాశాల నిర్మాణ పనులుకు సంబంధించి జగన్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. యూజిడీ, వాటర్ సప్లై, బస్ స్టేషన్ నిర్మాణం తదితర పునుల్లో పురోగతిని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.

వేంపల్లి యూజీడీ, డిగ్రీ కాలేజీ, గండి ఆలయం అభివృద్ధి పనులు, వైఎస్సార్ మెమెరియల్ గార్డెన్ పనుల పురోగతి వివరించిన సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఖరీఫ్, రబీ రెండు సీజనుల్లో అరటి సాగుకు, ఈ - క్రాప్ బుకిరి చేయాలన్నారు. మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప, బద్వేలు, జమ్మలమడు నియోజకవర్గాల్లో పెండింగ్ సమస్యలపై సమావేశం చర్చ జరిగింది. పులివెందుల అభివృద్ధి పనుల్లో రాజీ ఉండకూడదన్నారు. పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(పడా)పై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. పెడా పరిధిలో నిర్దేశిత పనులు వేగవంతంగా జరగాలన్నారు.

## మిర్చియార్డు అభివృద్ధి

### రైతులకు మరింత సౌకర్యం కలిగించేందుకు చర్యలు: మంత్రి ఆదిమూలపు సురేష్



**యర్రగొండపాలెం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మార్కెట్ యార్డును అభివృద్ధి దిశలో పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పల్నాడు జిల్లాలోని దుర్గి, మాచర్ల యార్డుల స్థాయికి తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తానని, అతి పెద్ద మిర్చియార్డుగా అభివృద్ధి పరచి ఈ ప్రాంతం రైతులకు మంచి సౌలభ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం పట్టణంలొ 1.30కోట్లతో నిర్మించిన పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి సురేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెలుతుందన్నారు. పట్టణంలో బస్‌షెల్టర్, పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్, ఏర్పాటు చేసుకున్నామని అయన అన్నారు. చాల కాలంగా అభివృద్ధికి నోచుకోని మార్కెట్‌యార్డ్‌ను వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కెట్‌యార్డును అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుందన్నారు. పుల్లలచెరువు రోడ్డులో రైతు బజార్‌ను, టిటిడి కల్యాణ మండపం నిర్మాణపనులు జరుగుతుందన్నారు. యర్రగొండపాలెం డివిజనల్ కేంద్రస్థాయికి తీసుకొని వెళ్తున్నామని మునిసిపాలిటీగా తీర్చిదిద్ది పట్టనాన్ని మరింత అభివృద్ధి చెందే విదంగా చర్యలు తీసుకుంటమని ఆయన అన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గ కే ంద్రంలో సెంట్రల్ లైటింగ్ లాంటివి అభివృద్ధి పరచి మెడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతానని ఆయన హమిఇచ్చారు. పుల్లలచెరువు మండల ప్రజలు, రైతులు గత దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న వెలిగొండ తీగలేరు కాలువకు ప్రభుత్వం రూ 83.78కోట్లు నిధులు కెటాయించిందని దీనివలన 11.500 ఎకరాలలకు సాగునీటితోపాటు మండలప్రజలదాహం తీరుతుందని తీగలేరు-5కు నిధులు కెటాయించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదభివందనాలు తెలుపుకుంటున్నానని ఆయన అన్నారు. గత ప్రభుత్వ కాలంలో టీ-5కుకేవలం రూ.4.50 కోట్లు కెటాయించారని, ఈ నిధులతో ఏమేరకు పనులు జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. వెలిగొండ కాలువతో తీగలేరు అనుసందానంచేయడం వలన నియోజకవర్గంలోని అన్ని మండలాలకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగుల సంఘం భవనాన్ని మంత్రి సురేష్ ప్రారంభించారు. మంత్రి క్యాంప్ కార్యాలంవద్ద పుల్లలచెరువు మండల పార్టి నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రంలో మంత్రి సురేష్‌తో పాటు నాయకులు పాలాభిషేకం చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్‌యాడ్ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ముడమంచు బాలగురవయ్య, జిల్లా కోఆప్షన్ మెంబర్ సాభిర్‌బాషా, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, రెంటపల్లె సుబ్బారెడ్డి, మార్తల సుబ్బారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఈ రాజశేఖరరెడ్డి ఐవి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## అనుచరుల కోసం ఆలయంలో మంత్రి రోజా తిష్ట!

### తిరుమలేశుని ఆలయంలో మంత్రి పెత్తనం

**తిరుమల, ఆగస్టు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం వేళ మరింత దగ్గరగా వీక్షించే అవకాశం ఉన్న విఐపి బ్రేక్ దర్శనాలకోసం చిత్తూరుజిల్లా నగరి ఎమ్మెల్యే, మంత్రి ఆర్‌కె రోజా టిటిడిపై ఒత్తిడి తీసుకువచ్చి తనఅనుచరులకు ఏకంగా గంటపాటు బ్రేక్ దర్శనం చేయించారు. ఈ సంఘటనతో తిరుమల ఆలయంలో సామాన్యభక్తులు, టిటిడి ఉద్యోగులు మండిపడుతున్నారు. సహజంగానే కొండపై సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా ఉంటే సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తారు. ప్రోటోకాల్ పరిధిలో ఉన్న విఐపిలు స్వయంగా వస్తే వారితో బాటు ఆరుమంది వరకు కుటుంబసభ్యులను బ్రేక్ దర్శనంలో అనుమతినిస్తారు. అలాంటిది ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొన

≫7

## దళిత నేతల ఆమరణ దీక్ష భగ్నం



దళితనేతల దీక్షను భగ్నంచేసి జిజిహెచ్‌కి తరలిస్తున్న పోలీసులు

**మంగళగిరి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** అర్ధరాత్రి సుమారు 12గంటలకు మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో దళితనేతలు 48గంటలుగా దీక్షచేస్తున్న తరుణంలో సుమారు వందమంది పోలీసులు చకచకా వాహనాలు దిగి దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టారు. శిబిరంపై మెరుపుదాడి చేశారు. ఆదమరిచి నిద్రపోతున్న 11మంది నేతలను బలవంతంగా ఈడ్చుకొని పోలీసు వాహనంలో పడవేశారు. నీరంగా ఉన్న నేతలు ప్రతిఘటించినప్పటికీ పోలీసుల బలం ముందు లాభం లేకపోయింది. బలవంతంగా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించే ప్రయత్నం చేశారు. ఇది క్రైమ్ స్టోరీలా ఉన్నా మంగళగిరిలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న సంఘటన ఇది వివరాలిలా ఉన్నాయి. విదేశీ విద్యకు ప్రపంచ

### గుంటూరు జిజిహెచ్‌కు తరలింపు

మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు తొలగించి ముఖ్యమంత్రి పేరుపెట్టడాన్ని నిరసిస్తూ మంగళగిరి నియోజకవర్గంలోని టిడిపి ఎస్సీ సెల్ 11మంది నేతలు మంగళవారం నుండి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమరణ దీక్ష చేపట్టారు. దళిత నేతల ఆమరణ దీక్షకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి రాష్ట్రనేతలు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య, మాజీమంత్రి జవహర్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఇంకా పలువురు నేతలు కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. దళిత నేతల ఆమరణ దీక్ష రాష్ట్రవ్యాప్తంగా సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఆమరణ దీక్ష విరమించమని దళిత నేతలక పోలీసు అధికారులు నచ్చచెప్పారు. అయినప్పటికీ విదేశీవిద్యకు అంబేద్కర్ పేరు పెట్టేంత వరకు దీక్ష కొనసాగిస్తామని దళితనేతలు స్పష్టంచేశారు. దీనితో ప్రభుత్వం అధికారులు ఖంగుతిన్నారు. ఈ ఉద్యమం రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారకముందే ఉక్కుపాదంతో అణచివేసేందుకు రంగం సిద్ధంచేశారు.

**అర్ధరాత్రి పోలీస్ మెరుపుదాడి**

దీనితో ప్రభుత్వం జిల్లా పోలీసు యంత్రాంగం తగిన ప్రణాళిక రూపొందించింది, బుధవారం అర్ధరాత్రి గుంటూరునుండి సుమారు వందమంది పోలీసులు వివిధ వాహనాలతో అంబేద్కర్ విగ్రహం సెంటర్‌కు చేరుకున్నారు. చకచకా వాహనాలు దిగి దీక్షా శిబిరాన్ని పోలీసులు చుట్టుముట్టి ఒక్కసారిగా మెరుపుదాడి చేశారు. నిద్రపోతున్న దీక్ష చేస్తున్న 11మంది దళిత నేతలు పోలీసు బూట్ల చప్పుడుకు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు కేవలం ఐదు నిమి

≫7

## ఉపాధ్యాయులు, మంత్రి మధ్య చర్చలు విఫలం

7లో

## రేపు పవన్ కడపజిల్లా పర్యటన

**కడప కార్పొరేషన్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రైతు కంట కన్నీరు దేశానికి అరిష్టం.. రైతులను ఆదుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. కౌలు రైతుల కుటుంబాలకు రూ.లక్షల నిధులు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 20న జనసేన అధినేత కౌలు రైతులకు చెక్‌లు అందించడానికి కడప జిల్లా పర్యటనకు వస్తున్నారని తెలిపారు. గురువారం కడప నగరంలోని శ్రీనివాస రెసిడెన్సీలో ఆ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అప్పుల బాధలు తాళలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా జగన్ సర్కార్ కనికరం చూపించలేదన్నారు.

అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా కర్షకులకు చేయూతనందించి ఒడ్డున చేర్చాల్సిన ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను ఆదుకోవడానికి జనసేన ముందుంటుందని తెలిపారు. సొంత నిధులను కౌలు రైతుల కుటుంబాలకు అధినేత పవన్ కల్యాణ్ ఇస్తున్నారని చెప్పారు. జనసేన అధ్యక్షుడు చేస్తున్న కార్యక్రమం దేశంలో ఎవరూ చేయడం

≫7


వార్త

చరిత్ర చదవడం కాదు,
చరిత్ర సృష్టించాలి.
-నెహ్రూ

# రాజకీయ అవినీతి భరతం పట్టాలి!

ధర్మాధర్మాలు తెలియవనికావు. మొదటిది ఒంటబట్టడంలేదు. రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్టుగా ఉంది అవినీతి విషయంలో కొందరు పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం నేరం, ధర్మం కాదని అందరికి తెలిసిందే.కానీ అవినీతికి పాల్పడే వారే ఈ రంగం, ఆరంగం అని కాదు అన్ని రంగాల్లో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏ మాత్రం తగ్గడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగా నిధులు వెచ్చించే కొద్దీ అంతకు రెట్టింపు స్థాయిలో అవినీతి పెరిగిపోతూనే ఉంది. అవినీతికి,అభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంది. అభివృద్ధి ముందుకు తీసుకువెళ్తుంటే అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ అవినీతి ఏదో ఒక రూపంలో ఉంటుంది. అవినీతిని పారద్రోలేందుకు నడుం కట్టినట్లు అటు దేశ నేతలు, ఇటు రాష్ట్రాల పాలకులు పదేపదే చెప్తూనే ఉంటారు. మొన్న స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఎర్రకోటబురుజు నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ అవినీతి భారతదేశాన్ని చీడపురుగులా గుల్ల చేస్తున్నదని, దానికి వ్యతిరేకంగా పూర్తి శక్తిసామర్థ్యాలతో పోరాడాల్సిన తరుణం వచ్చిందని పిలుపునిచ్చారు.ఇందుకోసం దేశప్రజలంతా తనను ఆశీర్వదించాలని, అందరు సహకరిస్తే తిరుగులేని పోరాటం చేస్తానని దేశప్రజలకు హామీఇచ్చారు. ప్రజాస్వామ్యానికి తల్లిలాంటి భారత్‌లో ఒకవైపు తలదాచుకోవడానికి చోటులేక ప్రజలు విలవిల్లాడుతుంటే మరొకవైపు దోచుకున్న సొత్తు ఎక్కడ దాచుకోవాలో తెలియక తికమక పడేవారు ఉండడం ఏమాత్రం మంచిది కాదని స్పష్టం చేశారు. అవినీతి పోరాటంలో నిర్ణయాక సమయంలో అడుగుపెడుతున్నట్లు ఇక పెద్దపెద్ద తిమింగలాలు తప్పించుకోలేవని హెచ్చరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047నాటికి వందేళ్లు పూర్తి అయ్యే నాటికి అయినా సమరయోధుల కలలను సాహకారం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. అవినీతి అధికారులను వదిలిపెట్టమని, అవినీతికి పాల్పడేవారు ఎంతటివారైనా కఠిన శిక్షలనుంచి తప్పించుకోలేరని, అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే తమ ధ్యేయమని, ఎన్నిరకాల అభినయాలతో చెప్పొచ్చో అన్నిరకాలుగా పాలకులు విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వీరెంతగా అరచి కేకలుపెడుతున్నా ఎంతమందిని పట్టుకొని శిక్షలు వేయిస్తున్నా రెట్టింపు స్థాయిలో అవినీతి రాక్షసి అంతకంతకు పెరిగిపోతున్నది. ఇందుగలడు అందులేడని సందేహం వలదు చక్రి, సర్వోపగతుండు ఎందెందు వెతికిచూసినా అందందేగలడన్నట్లు సర్వాంతరయామిగా విస్తరించింది. గతంలో లేదని కాదు. ఇప్పుడు శృతిమించి పోతున్నది. ఒకపక్క ఒక్కొక్కరి దగ్గర ఆదాయానికి మించిన కోట్లాది రూపాయల ఆస్తులు కనుగొంటున్నారు. దేశంలో రోజూ ఈ అవినీతి అధికారులు పట్టుబడుతూనే ఉన్నారు.కేసులు నమోదుచేసి అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారు.ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో ప్రసారం అవుతున్నాయి. ఇంతపెద్దఎత్తున దాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్నా పాలక పెద్దలు కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నా ఈ అవినీతిపరుల్లో జంకుబొంకు లేకుండాపోతున్నది. సిబిఐ దాడులన్నా, ఎసిబిదాడులన్నా, ఇడి,ఐటి దాడులన్నా పెద్దగా పట్టించుకోవడంలేదు.గతంలో సిబిఐ,ఎసిబి దాడులు అంటే అంతో ఇంతో భయభక్తులు ఉండేవి.అరెస్టు అయితే సమాజంలో విలువ ఉండదనే జంకు,బింకు,బిడియం ఉండేది.ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసు పలికే రాజకీయ నాయకులు ఎక్కువైపోయారు. వీరికి కొందరు రక్షణగా నిలబడుతున్నారు. పట్టుబడ్డ కేసులు ఏమవుతున్నాయి?న్యాయస్థానాల్లో ఎందుకు రుజువుకాక, శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా బయటపడుతున్నారు? అసలు ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది? తదితర విషయాలు పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన సంగతులు బయటకువస్తాయి.వీటన్నింటిని మించి రాజకీయ అవినీతి కూడా శృతిమించుతున్నదేమోననిపిస్తున్నది.మొన్న పశ్చిమ బెంగాల్‌లో ఒక మంత్రి ఆప్తమిత్రురాలు ఇంటివద్ద దాచిన దాదాపు ఇరవైకోట్లరూపాయల నగదు పట్టుబడింది.దీంతో ఆ మంత్రిని పదవి నుంచి తొలగించారు. ఆ రాష్ట్రంలో ఉపాధ్యాయుల నియామకాల కుంభకోణంలో కోట్లాది రూపాయలు ఆ మంత్రివర్యులు ఆర్జించినట్లు ఆరోపణలు వచ్చాయి.ఆయన ఒక్కరే చేయగలుగుతారా? అధికారులు, మరికొందరు పెద్దలు సహకరించి ఉండరా అనే అనుమానాలురాక తప్పవు. ఇక టెండర్లు, వస్తువుల కొనుగోళ్లలో ఒక్క శాతాన్ని లంచాలుగా అడుగుతున్నారని వచ్చిన ఆరోపణలపై పంజాబ్ ముఖ్యమంత్రి ఆ మంత్రిపైవేటువేశారు. ఆ మధ్య తనచావుకు మంత్రే కారణమని ఆయన పేరు రాసి కర్ణాటకలో ఒక యువ కాంట్రాక్టు ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆమంత్రి రాజీనామా చేయకతప్పలేదు. రాష్ట్రంలో గతంలో పదిశాతం కమిషన్ సర్కారని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన బిజెపి నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత నలభైశాతానికి కమిషన్‌లు పెంచారని అక్కడి స్థానికకాంట్రాక్టర్లు బహిరంగంగా విమర్శలు కురిపిస్తున్నారు. అంతకుముందు ముంబయిలోని బార్‌లలో తనకు నెలకు వందకోట్ల రూపాయల చొప్పున వసూలు చేసి ఇవ్వాలని ఒక నేత ఆదేశించినట్లు పోలీసు మాజీ కమిషనర్ వెల్లడించారు. ఇక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిలో ఓంప్రకాశ్‌చౌతాలా, మధుకోడ, జయలలిత వంటివారెందరో ఉన్నారు. ఏది ఏమైనా రాజకీయ అవినీతిపై ఉక్కుపాదం మోపిన నాడే కిందిస్థాయిలో కూడా భయభక్తులు ఏర్పడి కొంతమేరకు అయినా అడ్డుకట్ట వేయగలుగుతాం.

> ఏ దేశం అభివృద్ధి చెందిందన్నా అద్దాల మేడలు, రంగు గోడలు అని కాదు అర్థం. పౌరుల నైతికాభివృద్ధి.



మహాత్మాగాంధీ

> అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### నగదు రహితం సాధ్యమా?

అత్యధిక భారత బ్యాంకులు, నెట్ బ్యాంకింగ్‌లో ప్రాణమైన 'వన్‌టైం పాస్‌వర్డ్' సెల్‌ఫోన్‌కే పంపుతున్నారు. దీని వలన సుమారు15శాతం కంటే ఎక్కువగా నెట్‌బ్యాంకింగ్ వెనుకపడుతోంది. అందుకు ముఖ్యకారణాలు ఒక్కోసారి సెల్‌ఫోన్ దగ్గర ఉండదు.ఉన్నా కొన్నిఊళ్లలో,పట్టణాలలో నెట్‌వర్క్ పని చేయదు.అనుకోని పరిస్థితులలో సెల్‌పాడైపోయినా, దొంగలించబడినా నెట్ బ్యాంకింగ్ పని ఆగినట్లే. ఇక తప్పనిసరిగా నగదు లేక చెక్కులతో లావాదేవీలు చేయక తప్పదు. అందుకే నెట్ బ్యాంకింగ్‌లో వన్‌టైంపాస్‌వర్డ్ సెల్‌కి ఇంకా ఇమెయిల్‌కి పంపే సదుపాయం అన్ని బ్యాంకులు సత్వరం కల్పించాలి. ఈ సదుపాయం కొన్ని బ్యాంకులలో మాత్రమే పాటిస్తున్నారు. అన్ని బ్యాంకులు అమలు చేయాలి. చిన్న పనిమీద విదేశాలకు వెళ్లేవారు నెట్‌బ్యాంకింగ్‌కి స్వస్తి చెప్పాల్సిందే. బ్యాంకులో ఎంత నగదు ఉన్నా చిన్న మొత్తానికి ఇతరులపై ఆధారపడాల్సిందే.

-సి.వి.రామకృష్ణ, హైదరాబాద్

### మంటకలుస్తున్న మానవత్వం

కాకి దాహంతో అరిస్తేనే దానిపట్ల ద్రోహం చేస్తున్నామని, జీవధర్మం పాటించడం లేదని భావిస్తాం. నొచ్చుకుంటాం. ఒక పిచ్చుక దప్పిక తీర్చడానికి కొంచెం నీటివసతిని కల్పిస్తాం. అలాంటిది ఒక చిన్నారిని చిదిమేసిన ఆ హీనుడి మనస్తత్వమెలాంటిది?అ అంటే అమ్మఅనిపుస్తకాల్లో ఉన్నా అ అంటే అంటరానితనం అని చాలా మస్తిష్కాల్లో నేటికి కొలువుండడానికి, అలా ఉండడాన్ని సిగ్గుపడకపోవడానికి జాతియావత్తూ తలదించుకోవాలి కదా! ఇలాంటి హీన నేరాలకు వెంటనే శిక్షపడే పరిస్థితులులేవు. నేరస్తుడికికుల ప్రాతిపదికన ఎంతో కొంత మద్దతు కూడా దొరికే పరిస్థితి. రానున్న ఇరవై ఐదుసంవత్సరాలూ దేశపురోగతికి అమృత కాలమని ప్రధానిచెప్తున్నారు. కుల విద్వేషపు విషాన్ని విరుగుడు చేయకపోతే ఆ అమృతం అందడం కల్ల.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### విలీనం మానుకోవాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడాన్ని మానుకోవాలి. దీనికి బదులుగా ప్రాథమిక పాఠశాలలను విస్తరించి ఉన్నత పాఠశాలలుగా మారిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. ఇలా చేయడం వల్ల ప్రతి ఊర్లో పదవ తరగతి వరకూ విద్యార్థులు ఒకే చోట చదువుకునేందుకు అవకాశం ఉంటుంది.

-డి చాంద్‌బాషా, కర్నూలు

### ఉచిత ప్రైవేట్ విద్యపై సందిగ్ధం

నిరుపేద విద్యార్థులకు ప్రైవేట్‌విద్యను చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను రిజర్వేషన్ ప్రాతిపదికన పేద విద్యార్థులకు కేటాయించాలి. వీరికి సంబంధించిన ఫీజులను ప్రభుత్వమే ప్రైవేట్ పాఠశాలలకు చెల్లిస్తుంది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు ఈ నెల 16 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.విద్యార్థులందరూ ఇప్పటికే వివిధపాఠశాలల్లో ప్రవేశాలు తీసుకొని ఫీజులు చెల్లించేశారు. ఈవిద్యాసంవత్సరం ప్రారంభమై ఇప్పటికే 43 రోజులు పూర్తయ్యాయి. ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశాలు ముగిసేసరికి మరో 25 రోజులు పట్టే అవకాశం ఉంది. దీంతో ఎంత శాతం మంది తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతారన్న విషయంపై సందిగ్ధత నెలకొంది. ఈ జీవోపై విస్తృత ప్రచారం కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్డుపక్కన బావులతో ప్రమాదాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రహదారుల వెంబడి ఉన్నటువంటి బావులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరిగి బావిలో పడిమృత్యువాతపడుతున్నసంఘటనలు కోకొల్లలు. రహదారుల వెంట ఉన్నటువంటి బావులలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా మూలమలుపు వద్ద చెట్లు పెరిగి బావులు కనిపించకుండాపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపక్కన గల బావుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

### పాదయాత్రల సెంటిమెంట్

సినిమాలలో ఒక జంట హిట్ అయితే ఇక వరుసగా ఆ జంటతోనే సినిమాలు నిర్మించడం అనేది ఒకప్పటి రోజుల్లో ఉండేది. ఇప్పుడు రాజకీయాల్లోను అలాంటిదే నడుస్తోంది. అది పాదయాత్రలు చేయడం.మొదట వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ వెంటనే చంద్రబాబు, తరువాత జగన్ పాదయాత్రలు చేశారు. వీరు కూడా ఎన్నికలలో విజయంసాధించి ముఖ్యమంత్రులయ్యారు. వీరిలోనే ఇప్పుడు తెలంగాణలో కొందరు పాదయాత్రలు చేస్తూ రాష్ట్రమంతా తిరుగుతున్నారు. పదవులు, అధికారం కోసమే ఈ పాదయాత్రలు.

-ఎం.శ్రీనివాస్,హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అన్నదాతల ఆదాయం రెట్టింపు అయ్యేదెప్పుడు?

*కరోనాతో కుదేలైన ఆర్థికవ్యవస్థ అన్ని రంగాలపైన తీవ్రమైన ప్రభావం చూపుతుంది. కరోనాతో ప్రపంచమే స్తంభించిన ఒక్క వ్యవసాయ రంగం మాత్రమే పని చేసి దేశానికి అన్నం పెట్టింది. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం మూలంగా వ్యవసాయదారులను కోల్పోవడమే కాకుండా సుమారు 135 కోట్ల మంది జనాభాకు ఆహారం కావాలి కాబట్టి భారత రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం అన్ని ప్రభుత్వాలకు ఉంది. డాక్టర్ సా ్వమినాథన్ కమిషన్ సూచనలు అమలు చేస్తేనే భారత రైతాంగం ఆత్మహత్యలు ఆగుతాయి. ప్రత్యేకంగా పార్లమెంట్‌లో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి. అసెంబ్లీలో పార్లమెంటులో ప్రత్యేకంగా వ్యవసాయరంగంపైన ప్రత్యేక సమావేశాలు జరగాలి.దేశం 25 సంవత్సరాలలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే నాటికైనా దేశంలోరైతుల ఆత్మహత్యలు ఆగి, ఆకలిచావులు, పేదరికం, అసమానతలు, లింగవివక్షత, కుల, మత, వివక్షతలు తొలగిపోయి స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు అందాలి.*



పులిరాజు

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్నాం. స్వతంత్ర భారతదేశంలో కొన్ని మైలురాళ్లను దాటుతూ, మరెన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న వాటిలో కొన్ని దేశభద్రతా పొరుగు దేశాలైన పాకిస్థాన్, చైనా లాంటి దేశాలతో సరిహద్దు వివాదాలతో నిత్యం ఘర్షణ పడుతూనే ఉంది మనదేశం. పాకిస్థాన్ జమ్మూకాశ్మీర్‌ను నాదంటే నాదని సరిహద్దు వివాదాలతో రెండు దేశాలు సైన్యంతోపాటు, ఆర్థికంగా నష్టపోతూ స్థానిక ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. రెండు దేశాలకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా కూడా సరిహద్దు సమస్యలను పరిష్కరించుకోకపోవడం చాలా దురదృష్టకరం.ఆ సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం రెండు దేశాల ప్రజలకు లేదు. రెండు దేశాల రాజకీయ నాయకులు ఓట్ల రాజకీయ కోసం ఆ సమస్యను అలానే కాపాడుతున్నారు. దీనితోపాటు భారతదేశంలో అంతర్గతంగా రైతుల ఆత్మహత్యలు, ఆకలిచావులు, పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం, మతం, కులం, లింగ వివక్షత, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లాంటి సమస్యలు ఎదుర్కొంటుంది. ఏదేశమైనా వ్యవసాయంతోనే సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. ప్రపంచంలోనే భారత వ్యవసాయరంగానికి ఒక విశిష్టత ఉంది. మనదేశంలో ప్రపంచంలో పండే పంటలన్నీ ఒక్క భారతదేశంలోనే పండుతాయి. ఎలాంటి ఉపద్రవం నుండైనా దేశాన్ని గట్టెక్కించేది ఒక్క రైతు మాత్రమే. దేశవ్యాప్తంగా 35 కోట్ల ఎకరాల భూములను సాగు చేస్తూ 15 కోట్ల కుటుంబాలు ఇప్పటికీ సుమారు 63 శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. 1950 సంవత్సరాలలో భారతదేశ జిడిపిలో 59 శాతం ఉన్న వ్యవసాయరంగం వాటా 2019లో 14శాతానికి పడిపోయింది. దేశంలో అన్నినదుల నుండి నీటి లభ్యత దాదాపుగా 70వేల టిఎంసిలు మనం కేవలం 29 టిఎంసిలు మాత్రమే వినియోగించుకుంటున్నాం. మిగతా నీరు సముద్రం పాలవుతుంది. సముద్రం పాలవుతున్న నీటిని ఉపయోగించుకోకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా సాగునీటికి సమస్యగా మారింది. 1950లో 71 శాతం వ్యవసాయంపైన ఆధారపడితే 2019లో 63 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. కేవలం ఎనిమిదిశాతం మాత్రమే తగ్గింది. మొట్టమొదటి, నాలుగవ పంచవర్షప్రణాళికలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత నిస్తూ ప్రణాళికను ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రణాళికలను తీసివేశారు. నూటికి 63 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న భారతదేశ వ్యవసాయంగాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ నిధుల కేటాయింపు తగ్గిస్తూ క్రమంగా సంక్షోభంలోకి



నెట్టివేశాయి. సంక్షోభంలోకి నెట్టివేయబడ్డ రైతలను గట్టెక్కించాలనే ఆలోచన ప్రభుత్వాలకు లేక కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ వారి లాభాలకోసం మాత్రమే పనిచేస్తున్న ప్రభుత్వాల మూలంగా దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనేఉంది. దేశవ్యాప్తంగా 1995 నుండి 2020 వరకు ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం, 3,64,779 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్‌సిఆర్‌బిలో రికార్డు కానీ రైతుల ఆత్మహత్యలు ఇంకెని ఉన్నాయో. వ్యవసాయ ప్రాధాన్యతగల దేశంలో వ్యవసాయ పాలసీ ఇప్పటివరకు లేదు. వ్యవసాయరంగంపైన రాష్ట్రాల అసెంబ్లీలో, దేశ పార్లమెంట్‌లో అతి తక్కువ సమయాన్ని కేటాయిస్తూ చర్చలు జరగడం చాలా దురదృష్టకరం. దేశంలో సుమారు 600 రకాల పంటలు పండితే కేవలం 22 రకాల పంటలకు మాత్రమే మద్దతు ధర ప్రకటించే పరిస్థితి 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఉంది. దేశంలో ఉత్పత్తి అయిన ప్రతి వస్తువుకు ధర నిర్ణయించుకునే హక్కు ఆ వస్తు తయారు చేసిన ఆ సంస్థకు లేదా ఆ వ్యక్తికి ఉంది. ఒక వ్యవసాయదారునికి ధరను నిర్ణయించే హక్కు లేదు. 2020 సెప్టెంబర్‌లో వ్యవసాయరంగానికి గొడ్డలిపెట్టు లాంటి మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చిన కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతులు దాదాపు ఒక సంవత్సరం పాటు దేశ రాజధాని ఢిల్లీని దిగ్బంధించి సుమారు 730 మంది రైతుల త్యాగాలతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ మూడు నల్లచట్టాలను 19 సెప్టెంబర్ 2021 రోజున స్వయం ప్రధాని మేము ఈ చట్టాలను రద్దు చేస్తున్నాం, కొత్త వ్యవసాయ చట్టాలను రైతులను ఒప్పించడంలో మేము విఫలమయ్యాం నేడు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పుతున్నామని చట్టాలను రద్దు చేశారు. 2016 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధాని 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని వాగ్దానం చేశారు. 2014లో ఒక కాంప్లెక్స్ బస్తా ధర రూ.840 అదే 2022లో బస్తా ధర రూ.1700. 2014లో వరి క్వింటాలు మద్దతు ధర రూ.1310 రూపాయలు 2022లో వరి మద్దతు ధర రూ. 1940. డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. భారతదేశం లో వ్యవసాయదారుల ఆదాయం సాధారణకూలి ఆదాయం కంటే తక్కువగా ఉంది. ఈ పరిస్థితి చూస్తుంటే రైతుల ఆదాయాలు ఎట్ల రెట్టింపు అవుతాయి. కరోనాతో కుదేలైన ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాలపైన తీవ్రమైన ప్రభావం చూపుతుంది. కరోనాతో ప్రపంచమే స్తంభించిన ఒక్క వ్యవసాయ రంగం మాత్రమే పనిచేసి దేశానికి అన్నం పెట్టింది. వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం మూలంగా వ్యవసాయదారులను కోల్పోవడమే కాకుండా సుమారు 135 కోట్ల మంది జనాభాకు ఆహారం కావాలి కాబట్టి భారత రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం అన్ని ప్రభుత్వాలకు ఉంది. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సూచనలు అమలు చేస్తేనే భారత రైతాంగం ఆత్మహత్యలు ఆగుతాయి. ప్రత్యేకంగా పార్లమెంట్‌లో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి. అసెంబ్లీలో పార్లమెంటులో ప్రత్యేకంగా వ్యవసాయరంగంపైన ప్రత్యేక సమావేశాలు జరగాలి. దేశం 25 సంవత్సరాలలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకునే నాటికైనా దేశంలో రైతుల ఆత్మహత్యలు ఆగి, ఆకలిచావులు, పేదరికం, అసమానతలు, లింగవివక్షత, కుల, మత, వివక్షతలు తొలగిపోయి స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు అందాలి. ●

# దేశాభివృద్ధికి రాయితీలా, ఉచితాలా?



డాక్టర్.ఎనుగొండ నాగరాజునాయుడు

డెబ్బైఐదు సంవత్సరాల స్వాతంత్ర్య అమృత మహోత్సవాల తరుణంలో పేదలకు ఉచితంగా కొన్ని సదుపాయాలు ఇవ్వడంపై సుప్రీంకోర్టులో చర్చ జరగడం దేశానికి నిజంగా స్వాతంత్ర్యం వచ్చిందా అనే భావన కలగకమానదు. మరొకవైపు దేశ ప్రకృతి సంపదను అప్పన్నంగా అప్పగించడంతోపాటు సాలుసరి ఒకలక్ష కోట్ల రూపాయల మేర కార్పొరేట్లకు పన్ను మినహాయింపులు రాయితీలు ఇస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఆ మేరకు తగ్గిపోయింది. కార్పొరేట్లకు పన్ను రాయితీలు మినహాయింపులు ఇలాఅన్ని కలుపుకుంటూపోతే ఐదులక్షల కోట్ల రూపాయలు సాలుసరి ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నది. పన్ను రేట్లు తగ్గింపుతో లాభాలు పెరుగుతూ కార్పొరేట్లు బిలియనీర్లు అవుతున్నారు. ఇలాంటి రాయితీలు మాత్రం రేవరీ కల్చర్ కాదంట. పేదలకు ఇచ్చే ఉచితాలు మాత్రమే రేవరీకల్చర్ అనే అభిప్రాయాన్ని పాలకులు తెలియచేయడం విచిత్రం. మరి కార్పొరేట్లకు ఇచ్చే రాయితీలు ఎందుకో? దేశ ఆర్థికాభివృద్ధికా? ఆర్థిక అభివృద్ధి జరిగితే పేదరికం పోయి నిరుద్యోగిత నిర్మూలించాలి కదా? అలా జరగలేదు. పేదలకు ఇచ్చే ఉచితాలు సంపదను సృష్టించడం లేదనీ, కార్పొరేటర్లకు ఇచ్చే రాయితీలు మాత్రమే దేశ సంపదను ఆదాయాలను పెంచేస్తాయనే వాదిస్తున్నారు. అయితే రైతు భరోసా లాంటి పథకం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగవా? విద్యవైద్యంపై ఖర్చు మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడేవా? ఇలాంటి సంక్షేమ పథకాల వలన ప్రజల ఆదాయాలు పెరగడమే కాకుండా ఉత్పత్తి కార్యక్రమాలు పుంజుకుంటాయి. రాష్ట్ర ఆదాయాలు కూడా పెరుగుతాయి. మనదేశం ఎక్కువగా పేదలు ఉన్నదేశం.అయితే ధనికులు కూడా ఎక్కువగా ఆదాయ వనరులను తమ జాబితాల్లో ఉంచుకొన్న ప్రపంచ కుబేరులు ఉన్న దేశం మనది. ఆదాయవనరుల కొద్దిమంది చేతుల్లో ఉన్న దేశం భారతదేశం.అందువల్లనే పేదలు ఎక్కువగా ఉన్నారు. స్థూల జాతీయ ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ అది అందరికీ అందక సామాజిక న్యాయంతో వృద్ధి జరగకుండా ఆర్థిక వృద్ధి మాత్రం జరుగుతున్నది. పెరుగుతున్న జిడిపిలో తమవాటా ఎంత అనేది సగటు మనిషి సందేహం. 1980-1990 మధ్యకాలంలో పెరుగుతున్న జిడిపి రేట్‌లో ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండులక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలో పెరిగాయని ఆనాడు భారత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తెలియచేసింది.సంఘటిత రంగంలో అనగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు లెక్కలు అంచనా వేసింది. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా ఇరవై ఎనిమిది



లక్షల ఉద్యోగాలు వచ్చేవి. తరువాత 1990-2000 మధ్య కాలంలో ఉద్యోగాల పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది.2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకు 52వేలకొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాలు పెరుగుదల రేటు తగ్గిపోతున్నది.కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ప్రజాశ్రేయస్సు సూచిక కాదు. ఆ తర్వాత ఎందుకో ఆర్‌బిఐ ఉద్యోగ పెరుగుదల రేటు అంచనా వేయడం మానేసింది. ఈ నేపథ్యంలో మనం కార్పొరేట్లకు ఇచ్చే రాయితీలు మినహాయింపులు పన్ను మినహాయింపులు ఎవరికోసం? 2010-2020 మధ్య ఉద్యోగాలు ఇంకా తగ్గిపోయాయి. అంటే 1980లలో ఉద్యోగాల కల్పనరేటులో ఒకటి బై నాలుగోవంతు మాత్రమే పొందగలిగాం. మూలధన సాంద్రత పత్తిపద్ధతుల ద్వారా ఉత్పత్తులు గణనీయంగా పెరిగి తద్వారా జిడిపి గణనీయంగా పెరుగుతోంది. ఉపాధి అవకాశాలు మాత్రం పెరగడం లేదనేది అక్షరసత్యం. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో అదానీ గ్రూప్ డెబ్బైవేల కోట్ల రూపాయలతో పెట్టుబడి పెట్టగా 30వేల ఉద్యోగాలు మాత్రమే కల్పించగలిగారట. నేడు ఆర్థికవ్యవస్థ గిగ్ ఎకనామీగా మారిపోయింది. అనగా అసంఘటిత రంగం ఎలాంటి శ్రామికచట్టాలు లేకుండా ఏ పూట కాపూట వాళ్లుగా శ్రామికులు మిగిలిపోయారు. వారికి ఉద్యోగ భద్రత లేదు. వరల్డ్ ఫాక్ట్‌బుక్ 2020 లెక్కల ప్రకారం మనదేశ జనాభాలో పధ్నాలుగు సంవత్సరాలలోపు వారు 24 శాతంగానూ,15 సంవత్సరాల నుండి 64సంవత్సరాల వయసు ఉన్న వారు 67శాతంగానూ, 65 సంవత్సరాలు పైబడిన వారి శాతం ఏడు మాత్రమే ఉంది.ఇంత ఎక్కువ శ్రామికశక్తిగల దేశంమనదే. ప్రభుత్వాలు యువశక్తిని గాలికొదిలేసింది. మనదేశ జనాభా ఉత్పత్తి కారకంగానూ వినియోగకారకంగానో ఉపయోగపడలేదు. జనాభా నిధిని దుర్వినియోగం చేస్తున్నాం. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన చేయలేనందువలన రిజర్వేషన్లు కూడా గాలిలో కలిసిపోయాయి.అసంఘటిత రంగంలో 94శాతం శ్రామికులు జీవనోపాధి పొందుతున్నారు.వీళ్లందరూ తాత్కాలిక శ్రామికులు మాత్రమే. వీరికి ఉద్యోగ భద్రత కానీ కనీస వేతన సదుపాయాలు కానీ లేనందువలన గాలిలో దీపంలాగా శ్రామికులు బతికేస్తున్నారు. కరోనా లాంటి విపత్తుకాలంలో పేదలకు ఉచితాలు లేకున్నచో దేశంలో అపారప్రాణనష్టం కలిగేదనేది సార్వత్రిక సత్యం. వస్తుసేవల వినియోగం ఆశించిన మేరకు చేయలేని జనాభా శాతం మనదేశంలో చాలాఎక్కువ.వస్తుసేవలకు డిమాండ్ లేనప్పుడు ఉత్పత్తి జరగదు. ఇది మరలా నిరుద్యోగానికి దారితీస్తుంది.మార్కెట్‌స్థాయి ఎక్కువగా ఉండాలంటే ప్రజలకు ఆదాయాలు ఉండాలి.94శాతం కార్మికులు అసంఘటితరంగంలో అతితక్కువ వేతనాలతో ఉన్నందున ముఖ్యంగా యువత ఉద్యోగాలు లేక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను కార్పొరేట్లకు అప్పగించడం వలన జనాభా నిధిగాఉన్న మనశ్రామికవయసు వారు కాంట్రాక్టు కూలీలుగా పర్మినెంట్ ఉద్యోగాలు లేక జీవనం సాగిస్తున్నారు. ఇది ఒకతరహా కులవర్ణవ్యవస్థగా రూపాంతరం చెందుతోంది. ఐక్యరాజ్యసమితిలోనూ అంతర్జాతీయ శ్రామిక సంస్థల్లోనూ మనం సభ్యదేశంగా ఉన్నాం. ఈ తరహా ఉద్యోగ వ్యవస్థతో ఎలాంటి కార్మిక చట్టాలులేని ఉపాధి కల్పనతో అంతర్జాతీయ సంస్థలతో పలచన అవుతామని పాలకులకు సందేహం కలగడంలేదు. ●

# పౌర సమాజం మేల్కొని మానవత్వంవైపు సాగాలి

ఐ.ప్రసాదరావు


ఏ దేశచరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం..నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అన్న శ్రీశ్రీ మాటలు పరిశీలిస్తే ఒకరిని ఒకరు దోపిడీ చేయడం. శారీరక, మానసిక గాయాలతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ, లింగ, భాషా మత, ప్రాంతీయపరమైనటువంటి దోపిడీలతో బాధితులను చేయడం. నేటికీ మనదేశంలో కులాలు, మతాల పేరిట జరుగుతున్న దాడుల్లో అణగారిన వర్గాలవారు బాధితులుగా, జాతివివక్షత పేరున నల్లజాతీయులు ప్రపంచవ్యాప్తంగా బాధితులుగా మారుట మన కళ్లముందు జరుగుతున్న వాస్తవం. ఆ రకంగా ప్రపంచ నలుమూలల బలవంతుడు బలహీనుడని, పెద్దదేశం చిన్న దేశాన్ని గాయపరుస్తూ సుమారు 18వ శతాబ్దంవరకూ ప్రపంచ జనాభాలో 3వ వంతు ప్రజలు ఆనాటి పాలక ప్రభువులకు, ప్రభుత్వాలకు కాలుకింద చెప్పులా జీవించేపరిస్థితి అని మానవ చరిత్ర ఘోషిస్తుంది. దీనికి కారణం మానవ స్వార్థం, పదవీకాంక్ష, రాజ్యవిస్తరణ. ఈ లక్ష్యసాధనలో సామాన్య ప్రజలు దాదాపు 12శాతం దుర్భర పరిస్థితులు అనుభవించి, ఆరోగ్యం కోల్పోయి,కడు పేదరికంలోకి నెట్టివేయబడ్డారు. 90శాతం ప్రపంచ జనాభా వ్యవసాయ పనులకే పరిమితం అయ్యారు.80శాతం జనాభా కటిక దారిద్ర్యం చవిచూసింది. 19వ శతాబ్దం మొదటి కాలం నాటికి బానిసత్వం రద్దు కాబడి, కొంత మంది హృదయాలలో మానవత్వం మూర్తీభవించి ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందివ్వాలి అనే భావన పురుడు పోసుకొని, పరిమళించడాన్నే దైవం మానవా రూపేణా అంటూ మనవతా వాదులు అని పిలుస్తూకొలుస్తున్నాం. ఇరాక్‌లో సహాయ చర్యలు చేపట్టడానికి వచ్చిన బ్రెజిల్ మానవతావాది, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్ 'సెర్గియో వియోరా డి మెల్లోతో' 22 మంది సభ్యులు బస చేసిన కెనాల్ హోటల్ దాడిలో 2003 ఆగస్టు 19న మరణించిన రోజునే 'ప్రపంచ మానవతా దినోత్సవం'గా ఐక్యరాజ్యసమితి 2009లో చేసిన తీర్మానానికి అనుగుణంగా 2010, ఆగస్టు 19 నుండి ఈ దినోత్సవం జరుపుతూ ఆపదలో, అవసరతలో ఉన్నవారిని ఆదుకుంటున్న వ్యక్తులను, సంస్థలను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1876లో గ్రేట్ నార్తర్న్ చైనా ఫెమిన్‌లో సుమారు పదిలక్షల మంది మరణించిన సందర్భంలో పెద్దఎత్తున మానవతా దృక్పథంతో బాధితులకు సహాయ




కార్యక్రమాలు అందించారు. ఇటీవల కాలంలో 1,2, ప్రపంచ యుద్ధాలలో ప్రపంచవ్యాప్తంగా 1.3 శాతం ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భంగా కొందరిలో మానవత్వం పరిమళించి, నేటికీ పలు దేశాల్లో పరిమళిస్తూ అనేక మందికి బాసటగా మానవతావాదులు నిలుచుట మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఈ విశ్వంలో మానవ జమన్మ కంటే అద్భుతమైనది మరొకటి లేదు అని 'గ్రీకు మేధావి 'సోఫోక్లిన్' తెలుపుట యధార్థమైనదేకదా! అనగా మనిషి మనిషిగా ప్రవర్తించి సాటి మానవునికి సహకరించడం. ఇటువంటి వ్యక్తులే పాలకులు అయితే ఆయా దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముఖ్యంగా మానవ అభివృద్ధి సూచికలో ముందు వరుసలో ఉంటుంది. శాంతి సౌరభాలు వెదజల్లుతూ ప్రపంచం పరవసిస్తుంది. సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య భావాలు పలువురిలో పెరగాలి. ప్రస్తుతం ప్రపంచంలో 54 దేశాల్లో ముఖ్యంగా 9దేశాల్లో సిరియా,కాంగో, అఫ్ఘనిస్థాన్, దక్షిణ సూడాన్ మొదలగు దేశాల వారికి మానవత్వంతో సేవలు అందివ్వాలి. మహిళలు,చిన్నపిల్లలు తీవ్రంగా శారీరకంగా మానసికంగా హింసపొందుతున్నారు. అక్రమ రవాణాకు గురై లైంగిక దోపిడీకి, అవయవాల దోపిడీకి గురవుతున్నారు. బానిసత్వంలో మగ్గుతున్నారు. మానవ హక్కులు ఎండమావి వలే ఉన్నాయి. ఉగ్రదాడులు, యుద్ధ వాతావరణంలో పలుదేశాల్లో ప్రజలు భీతావాహ, భయానిక పరిస్థితుల్లో మనుగడ సాగిస్తున్నారు. కనీసం తాగేందుకు నీరు, ఆహారం లేమితో చివరికి మహిళలు తమ ఒక పూట భోజనం కొరకు శీలాన్ని అర్పించే దుస్థితి సిరియా శరణార్థుల శిబిరాల్లో శోకసంద్రంగా శోకిస్తున్న ప్రస్తుత తరుణంలో స్వచ్ఛంద సంస్థలు, మీడియా, ప్రభుత్వాలు ప్రజలు నిలువెత్తు మానవత్వం ధరించి బాధితులకు అండగా, పునరావాసానికి పురుడుపోయాలి. మానవత్వానికి కొత్త అధ్యాయం అద్దాలి.ప్రస్తుతం ప్రపంచంలో ప్రతి 45 మందిలో ఒకరు అభద్రతతో ఉంటూ, ఇతరుల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. నేడు కొవిడ్ వలన, ప్రకృతి ప్రకోపం వల్ల రెండు కోట్ల మంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఉపాధి కోల్పోయి,ఆస్తులు తరిగిపోయి, ధరలు పెరిగి, హక్కులు క్షీణించి, జీవనోపాధి లేక తల్లడిల్లుతున్న ప్రజలు అధికమయ్యారు. అనారోగ్యాలు, పోషకాహారం లోపం వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు, కార్పొరేట్స్ ఇతరుల పట్ల పేదవారి కష్టాల పట్ల చలించి, మానవతను చాటాలి. మానవుని దురాశ వల్లే నేటి అన్ని సమస్యలకూ కారణం అని గ్రహించాలి. ●

### గుజరాత్ ఎన్నికలకు 10 మంది

# అభ్యర్థులతో ఆప్ రెండో జాబితా



**గాంధీనగర్, ఆగస్టు 18:** గుజరాత్‌లో ఈ సంవత్సరాంతంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తొమ్మిది మంది అభ్యర్థులతో రెండో జాబితాను గురువారం విడుదల చేసింది. బిజెపి పాలనలో ఉన్న గుజరాత్ రాష్ట్రంలో 182 అసెంబ్లీ సీట్లు ఉన్నవి. అయితే అసెంబ్లీకి రాబోయే ఎన్నికలకు ఆప్ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పోటీలో నిలిపేందుకు 10 అభ్యర్థులను ప్రకటించారు. ఈ సంవత్సరం చివరిలో రాబోయే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ఏ పార్టీ ఇప్పటి వరకు అభ్యర్థులను నిర్ణయించలేదు. సురేంద్రనగర్ జిల్లాలకు చెందిన రైతుల అధ్యక్షుడు రాజు కర్పాడాను చోటిలా అసెంబ్లీ సీటుకు పోటీ చేయించనున్నారు. ఆప్ పార్టీకి సన్నిహితుడైన రాజు కర్పాడా అక్కడి రైతుల వ్యవహారంపై మంచి అవగాహన కలిగి ఉన్నవాడు. రాజు కర్పాడా రైతుల కోసం చేసిన పోరాటంలో ఆయనపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని ఆప్ ప్రకటించింది. మరో అభ్యర్థి పీయూష్ పార్మర్ జునాగఢ్ జిల్లాకు చెందిన మంగ్రోల్ సీటుకు పోటీ చేసేందుకు టికెట్ సంపాదించాడు. రాజ్‌కోట్ గోండ్లా సీటుకు నిమిషా కుంత్‌ను ఎన్నుకున్నారు. సూరత్‌కు చెందిన కోలి వర్గానికి అధ్యక్షుడుగా ఉన్న ప్రకాష్ కాంట్రాక్టర్‌ను చోర్‌యాసి జిల్లా సీటుకు పోటీ చేసేందుకు నిర్ణయించారు. మరో ప్రముఖ వర్గం అధ్యక్షుడు విక్రం సోరాని మోర్బి నుండి వంకనార్ సీటుకు పోటీ చేయనున్నాడు. ఆప్ పార్టీకి చెందిన దళితుడు రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌ఆఫ్ పోలీస్ జెజె మేవాడ అహ్మదాబాద్ అసర్వా సీటు దక్కించుకున్నాడు. ఉత్తర జామ్‌నగర్ అభ్యర్థిగా మాజీ డిప్యూటీ మేయర్, జామ్‌నగర్ వ్యాపారవేత్త కర్సన్‌భాయ్ కర్మార్ పోటీ చేయనున్నారు. దేబ్‌గఢ్ బారియా దహోద్ నుండి పోటీ చేసేందుకు భరత్ వాఖ్లాను ఆప్ పార్టీ ఎన్నికచేసింది. ఇతను దేవ్‌గఢ్ బారియా తాలూకా పంచాయత్ సభ్యుడిగా పోటీ చేసి గెలిచాడు. రాజ్‌కోట్ ధోరాజి సీటుకు స్థానిక సామాజిక హక్కుల కార్యకర్త విపుల్ సాఃయాకు టికెట్ కేటాయించినట్లు ఆప్ పార్టీ ప్రకటించింది. ఆప్ పార్టీ జాతీయ కార్యదర్శి, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గుజరాత్‌లో ఈ ఒక్క నెలలో నాలుగు సార్లు పర్యటించారు.

ఈ వారం ఆయన పర్యటనలో గుజరాత్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలిస్తే అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

అంతేగాక విద్యుత్, ఉద్యోగాలు, నిరుద్యోగభృతి, గిరిజన మహిళలు, ఇతరులకు పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించారు.

## రాయ్‌గడ్ కోస్తా తీరానికి



# ఆయుధాలతో ఆస్ట్రేలియా పడవ

### కోస్తా జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ జారీ

**ముంబై, ఆగస్టు 18:** మహారాష్ట్రలోని రాయ్‌గడ్ కోస్తా తీరంలో ఒక ఆస్ట్రేలియా మహిళకు చెందిన పడవను నావికాదళ గస్తీ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఈ పడవలో ఎకె47 మూడు తుపాకులున్నాయి. పలు కాట్రిడ్జ్‌లు కూడా లభించాయి. కోస్తాతీరం వెంబడి శ్రీవర్ధన్‌ప్రాంతంలో ఈ పడవను గుర్తించి తీరానికి తెచ్చారు. రాయ్‌గడ్ జిల్లా కలెక్టర్ మహేంద్ర కల్యాణ్‌కర్ మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు స్థానికులు ఆయుధాలతో ఉన్న ఈ పడవను గుర్తించారని, ఒక ప్రైవేటు సెక్యూరిటీ కంపెనీ లేబుల్‌తో ఆయుధాలున్నట్లు తెలిపారు. రాయగడ్ ఎన్‌సిపి ఎంపి సునీల్ తత్కారే కేంద్ర రాష్ట్రదర్యాప్తుసంస్థలను నియమించి వెంటనే దర్యాప్తుకు ఆదేశించాలని, అంతేకాకుండా 2008 ముంబయి ఉగ్రదాడులు, 1993లో జరిగిన ముంబయి పేలుళ్ల సంఘటనలు పునరావృతం కాకుడా చూడాలని డిమాండ్‌చేసారు. శ్రీవర్ధన్‌ఎమ్మెల్యే అదితి తత్కారే కూడా ప్రత్యేక దర్యాప్తు కమిటీని నియమించి రాష్ట్రప్రభుత్వం సత్వర విచారణ జరిపించాలని కోరారు. ఈ పడవను బ్రిటన్‌లో రిజిస్టరు చేసారు. క్రూ సిబ్బంది వద్దనుంచి పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. వీరంతా కూడా ఇండోనేసియా జాతీయులుగా గుర్తించారు. నెప్ట్యూన్ మారిటైమ్ సెక్యూ రిటీపేరుతో స్టికర్‌ను కూడా పడవపై కనుగొన్నారు. ఈసంస్థ అన్ని ఆయిల్ షిప్పింగ్ కంపెనీలకు సెక్యూరిటీని అందిస్తుంది. ఓమన్‌లో నిలిచిన ఓడలకు ప్రత్యేక భద్రతను కల్పిస్తుంది. అయితే ఈ పడవ శ్రీవర్ధన్ కోస్తాప్రాంతానికి ఎలా చేరిందన్నదే అంతుబట్టకుండా ఉంది. కోస్ట్‌గార్డ్ సిబ్బంది ఒకరు మాట్లాడుతూ ఎలాంటి భద్రత ముప్పులేదని యుకె రిజిస్టరు మెరైన్ పడవ ఓమన్‌నుంచి యూరోప్‌కువెళుతోందని, మస్కట్‌ప్రాంతంలోని జలాలనుంచి ఈ పడవనుంచి వచ్చిన ప్రమాదసంకేతాలను బట్టి రక్షించారని, గత జూన్ 26వ తేదీనే ఈ సంఘటన జరిగిందని అధికారి తెలిపారు. ఈ పడవలో ఎకె సిరీస్‌లోని చిన్నపాటి ఆయుధాలు మాత్రమే ఉన్నాయని కోస్ట్‌గార్డ్ అధికారి తెలిపారు. ఈ ఆయుధాల విక్రేతను కూడా సంప్రదించామని, పడవలోని ఆయుధాలపై సీరియల్ నంబర్లు కూడా ఉన్నాయని, వీటినివిక్రేత స్టాక్‌నుంచి మిస్ అయినట్లు కూడా చెప్పాడన్నారు. అయితే ఈ పడవలో చిన్నపాటి ఆయుధాలను తీసుకెళ్లేందుకు అనుమతులున్నాయన్నారు. అయితే ఈ పడవను నిలిపివేస్తే సిబ్బంది తమతో ఆయుధాలు తీసుకువెళ్లేందుకు అనుమతుల్లేవని చెప్పారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఈ పడవ ఆస్ట్రేలియా మహిళకు చెందినదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర పోలీస్ సిబ్బంది కూడా అక్కడ నియమించామని, గోవిందాస్ జన్మాష్టమి సజావుగా సాగేందుకు వీలుగా రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర బలగాలను కూడా పెంచినట్లుచెప్పారు. ఈ పడవకు కెప్టెన్‌కూడా ఆస్ట్రేలియా మహిళ భర్త జేమ్స్ అని యూరోప్‌ఖు వెళుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ సంఘటనతో ముంబయిలో భద్రతను పెంచారు. కోస్తాజిల్లాలకు హెచ్చరికలు జారీచేసారు. సిందుదుర్గ్, రత్నగిరి జిల్లాలకు ప్రత్యేక హెచ్చరికలు జారీచేసారు. ముంబయి పూణె నగరాలకు తీవ్రస్థాయి హెచ్చరికలు జారీ అయ్యాయి.

## మంకీపాక్స్ టీకాలు 100% పనిచేయవు

**జెనీవా, ఆగస్టు 18:** కరోనా మహమ్మారితో వణికిపోయిన ప్రపంచాన్ని ఇప్పుడు మంకీపాక్స్ ఇబ్బందిపెడుతోంది. ఇప్పటికే 92 దేశాలకు విస్తరించిన ఈ వైరస్, 35వేల మందికి సోకింది. వీరిలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. గత వారంలోనే దాదాపు 7,500 కేసులు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. అంతకు ముందు వారంతో పోలిస్తే 20శాతం మేర కేసులు పెరిగాయని ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ వ్యాధి వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని గత నెల ప్రజారోగ్య అత్యయిక స్థితిని ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో టీకా గురించి చర్చ నడుస్తోంది. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ స్పందించింది. మంకీపాక్స్ టీకాలు 100 శాతం ప్రభావం చూపుతాయని ఆశించలేమని వెల్లడించింది. అందుకే జాగ్రత్తలు పాటించే విషయంలో అలసత్వం ప్రదర్శించ వద్దని సూచించింది.' మేమూ బ్రేక్‌థ్రూ కేసులను పరిశీలించడం మొదలుపెట్టినప్పుడు మాకు కీలక సమాచారం లభించిందన్నది వాస్తవం. ఎందుకంటే నివారణకు లేదా వైరస్ సోకిన తర్వాత గానీ టీకాలు నూరుశాతం ప్రభావ వంతం కాదని తెలుస్తోంది' అని ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది.

## క్రిమియా పేలుళ్ల వెనుక కీవ్ హస్తం



**మాస్కో, ఆగస్టు 18:** క్రిమియా రష్యన్లకు పవిత్ర స్థలం. ఇటీవల క్రిమియాలోని రష్యా సైనిక స్థావరంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి ఎనిమిది పేలుళ్లు జరిపారు. ఈ సమయంలో క్రెమ్లిన్ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఈ దాడుల వెనుక కీవ్ హస్తం ఉన్నట్లు తేలితే వెంటనే అది జడ్జిమెంట్ డే ను ఎదుర్కొంటుందని హెచ్చరించారు. అయితే క్రిమియాలో జరుగుతున్న పేలుళ్లు మాత్రం ఆగడం లేదు. రష్యా మందుగుండు డిపోలో భారీ పేలుళ్లు జరిగాయి. తాజాగా క్రిమియాలో ఉక్రెయిన్ రహస్య దళం వెన్నుపోటు దాడులకు తెరదీసిన విషయానికి సంబంధించిన పత్రాలు ఓ అమెరికా పత్రిక చేతికి దక్కాయి. రష్యా వద్ద ఉన్న సంప్రదాయ ఆయుధాల ధాటికి ఉక్రెయిన్ దళాలు ఏ మాత్రం నిలవలేక పోతున్నాయన్నది వాస్తవం. వాటి వద్ద మందుగుండు, ఆయుధాలు కూడా చాలా పరిమితంగా ఉన్నాయి. పశ్చిమదేశాలు హామీ ఇచ్చిన ఆయుధాలు అందేందుకు సమయం పడుతుంది. ఈ లోపు రష్యా సామర్థ్యాలను దెబ్బతీయాలని ఉక్రెయిన్ వ్యూహరచన చేసింది. రష్యా యుద్ధ నిల్వలు, ఆయుధ డిపోలు, కీలక సరఫరా లైన్లు, హెడ్‌క్వార్టర్లు, కమాండర్ క్వార్టర్లను దెబ్బతీసేందుకు యత్నాలు మొదలుపెట్టింది. ఈ పరిస్థితిని ముందే ఊహించి ఉక్రెయిన్ ప్రత్యేక దళాల కమాండ్ పర్యవేక్షణలో జనవరిలోనే ఓ ప్రతిఘటన దళంను ఏర్పాటు చేసింది. ఇందుకు అవసరమైన చట్టాన్ని గతేడాది చివరిల్లోనే ఉక్రెయిన్ ఆమోదించింది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లో ఉన్న దళ సభ్యులను కొన్ని వారాల క్రితమే యాక్టివేట్ చేసిందని ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 12,608, మృతులు 72

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,98,864

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 12,608కేసులు నమోదయ్యాయి. 72 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,98,864కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,70,315మంది కోలుకోగా 1,01,343మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,206కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.58 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,76,165కి చేరగా, 79,16,615 మంది వరకు కోలుకున్నారు. 1,48,180మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,39,909కి చేరింది. అందులో 66,61,267మంది కోలుకున్నారు. 70,679మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,34,496కి చేరింది. అందులో 39,85,535మంది కోలుకున్నారు. 40,197మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,60,810కి చేరింది. అందులో 35,16,146 మంది కోలుకున్నారు.



## నితీశ్ ఆ పనిచేస్తే బీహార్‌లో ప్రచారాన్ని ఆపేస్తా: పికె

**సమస్తీపూర్, ఆగస్టు 18:** స్వాతంత్ర్య దినోత్సవం వేళ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇచ్చిన వాగ్దానాలపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్పందించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మహాగఠ్ బంధన్ ప్రభుత్వం వచ్చే రెండేళ్లలో 5 నుంచి 10లక్షల ఉద్యోగాలు కల్పిస్తే బీహార్‌లో తాను ప్రచారాన్ని ఆపేస్తానంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.' జన్ సురాజ్ అభియాన్'ను ఉపసంహరించుకొని నితీశ్‌కు మద్దతు ప్రకటిస్తానని తెలిపారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో నితీశ్ కుమార్ మాట్లాడుతూ, వచ్చే రెండేళ్లలో, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. తేజస్వీ యాదవ్ లాంటి యువతరం నేతల సహకారంతో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నితీశ్ వ్యాఖ్యలపై ప్రశాంత్ కిషోర్ తాజాగా స్పందించారు. వచ్చే రెండేళ్లలో నితీశ్ ప్రభుత్వం 5 నుంచి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే గనుక నేను ' జన్ సురాజ్ అభియాన్' ప్రచారాన్ని ఉపసంహరించుకుంటాను. నితీశ్ ప్రభుత్వంకు మద్దతు ప్రకటిస్తాను అని పికె చెప్పుకొచ్చారు. బీహార్ రాజకీయాల్లోకి తాను వచ్చిన కేవలం మూడు నెలలే అవుతుందోని, కానీ, ఈ స్వల్పకాలంలోనే రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో మార్పులు జరిగాయని ప్రశాంత్ కిశోర్ అన్నారు. రానున్న రోజుల్లోనూ మరిన్ని సంచలనాలు జరగొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సిఎం నితీశ్‌పై పికె వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ముఖ్యమంత్రి పదవి కోసం ఇతర పార్టీలన్నీ ప్రయాసలు పడుతుంటే, నితీశ్ కుమార్ మాత్రం ఫెవికాల్ వేసుకొని మరీ సిఎం కుర్చీకి అతుక్కుని కూర్చున్నారు అని విమర్శించారు. ప్రశాంత్ కిషోర్ గతంలో జెడియులో చేరి ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించిన విషయం విదితమే. ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల పార్టీ ఆయనపై వేటు వేసింది.

## 45 రోజుల్లో 137 మంది రైతుల ఆత్మహత్య

### మహారాష్ట్ర విపక్షనేత అజిత్‌పవార్

**ముంబయి,ఆగస్టు 18:** మహారాష్ట్ర విపక్షనేత ఎన్‌సిపి ఎమ్మెల్యే అజిత్‌పవార్ రాష్ట్రంలో గడచిన 45 రోజుల్లో 137 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరాట్వాడా, రత్నగిరి, రాయ్‌గడ్, గడ్చిరోలి, చిప్లున్, కొంకణ్ ప్రాంతం మొత్తం వరదలతో అతలాకుతలం అవుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌లు తక్షణమే సర్వేచేసి వరదలకు తీవ్రంగా తెబ్బతిన్న ప్రాంతాల్లోని కుటుంబాలకు పరిహారం కూడా పెంచాలని కోరారు. ఎన్‌సిపి సీనియర్ నాయకుడయిన అజిత్‌పవార్ మాట్లాడుతూ రాష్ట్రానికి పుడమివేడి ఎలా ఉంటుందో తెలుస్తోందని, నదులన్నీ వరదలతో పొంగిపొర్లు తున్నాయని, ఫలితంగా మన రైతులు చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే 13,600 రూపాయలుహెక్టారుకు సాయం చేస్తామని ప్రకటించారని, ఈ మొత్తం చాలా తక్కువగా ఉందని అన్నారు. చనిపోయిన రైతు తన కుటుంబాన్ని పిల్లలను కూడా ఏకాకినిచేసి వెళ్లి పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతు కుటుంబాల దీనస్థితినిచూసి అయినా పరిహారం పెంచాలన్నారు. రైతు భూములు నష్టపోతే పంచనామాలు చేయడంలేదన్నారు.

# డిజిబౌటిలో చైనా భారీ మిలిటరీ స్థావరం

### మరోవైపు శ్రీలంకలోని హాంబన్‌తొట్టె పాకిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవుల్లోను చొరబాటు

**డిజిబౌటి, ఆగస్టు 18:** హిందూ మహాసముద్రంలో చైనా తన మిలిటరీ స్థావరాలను పెంచుకుంటూ పోతోంది. తాజాగా ఆఫ్రికా ఖండానికి కీలకంగా ఉన్న డిజిబౌటిలో 570 మిలియన్ డాలర్ల ఖర్చుతో భారీ మిలిటరీస్థావరాన్ని నిర్మించింది. 2016నుంచేఇక్కడ మిలిటరీ స్థావరం నిర్మాణాలుచేపట్టి పూర్తిచేసింది. బాబ్‌ఎల్ మాండెబ్ జలసంధివద్ద ఈ స్థావరాన్ని నిర్మించింది. అందులో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఈ జలసంధి గల్ఫ్ ఆఫ్ ఏడెన్, రెడ్‌సీ, స్యూయెజ్ కాలువకు వెళ్లే మార్గాలకు కీలకంగా ఉంటుంది. ఈ మూడింటిని వేరుచేసే కీలక ప్రాంతంలోచైనా స్థావరం నిర్మించడంద్వారా ఇపుడు అంతర్జాతీయ వాణిజ్యంపై కూడా పెత్తనం చెలాయించేందుకు పావులు కదుపుతోంది. సూయెజ్‌కాలువ అంటేనే అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. చైనాకు చెందినయుఝావో క్లాస్ లాండింగ్ ఓడను అక్కడ మొహరించింది. ఈ ఓడ320 మీటర్ల పొడవు బెర్తింగ్‌ప్రాంతంలో నిలిచింది. హెలికాప్టర్‌లను కూడా పంపించేందుకు వీలుగా ఈ ఓడను నిర్మించింది. బ్రేక్‌వాటర్‌కు రెండువైపులా ఓడలను నిలిపేవిధంగా మిలిటరీస్థావరాన్ని నావికాదళ స్థావరాన్ని నిర్మించింది. జెట్టీ వెడల్పు చిన్నదిగానే ఉన్నా చైనా హెలికాప్టర్ క్యారియర్లకు అనువైనదిగా ఉంటుందని సైనిక నిపుణులు చెపుతున్నారు. 25వేలటన్నుల బరువైన ఛాంగ్‌భాయ్‌షాన్ అనే పేరున్న ఈ నౌకద్వారా 800 మంది సైనికులు, ఇతర మిలిటరీ వాహనాలు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లను కూడా రవాణాచేసేందుకు వీలుంటుంది. అలాగే ఇలాంటి నౌకల్లో అనేక ట్యాంకులు, ట్రక్కులు, హోవర్‌క్రాఫ్ట్‌లను కూడా తీసుకెళ్లే వీలుంటుందని మిలిటరీ నిపుణులు చెపుతున్నారు. హిందూమహాసముద్రజలాల్లో మిలిటరీ స్థావరాలను ఏర్పాటుచేయడంద్వారా చైనా ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగాలు, అంతరిక్ష సమాచారం మొత్తం సంగ్రహించేందుకు వీలుంటుంది.

ఇప్పటికే శ్రీలంకలోని హాంబన్‌తొట్టె ఓడరేవులో చైనా ఒక భారీనౌకను నిలిపిన సంగతి తెలిసిందే. అలాగే పాకిస్తాన్‌లోని గ్వదర్ ఓడరేవులో కూడా తన నౌకను నిలిపి విదేశాల మొత్తం సమాచారాన్ని సంగ్రహించేవిధంగా స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నది. శ్రీలంకలో మొహరించిన నౌక సాయంతో విదేశీ ఉపగ్రహాలు, గగనతలంలో విహరిస్తున్న ఉపగ్రహాలు, క్షిపణి వ్యవస్థలు మొత్తం పసిగడుతుంది. దీనివల్ల చైనా మిలిటరీ కార్యకలాపాలు విదేశాలపై మరింత వేగంచేసేందుకు దోహదంచేస్తుందని సీనియర్ శాస్త్రవేత్తలుచెపుతున్నారు. ఎక్కడో విదేశాల్లోని మొత్తం సమాచారం సుదూరంగా ఉన్న చైనా మెయిన్‌ల్యాండ్‌కుసైతం చేరవేస్తుంది. ఇపుడు డిజిబౌటిలో ఏర్పాటుచేసిన స్థావరం వల్ల కూడా కీలకమైన



జలసంధుల్లో అంతర్జాతీయ జలరవాణా మొత్తం వ్యవస్థను తన గుప్పెట్లోకి తీసుకునే ప్రమాదం లేకపోలేదని తెలుస్తోంది. భారత్ చైనా సరిహద్దు వివాదాలు ముదురుతున్న నేపథ్యంలో శ్రీలంకలో మొహరించిన నౌకద్వారా భారత్‌కు సంబంధించిన మొత్తం అంతరిక్ష సమాచారం సేకరించే ప్రమాదం ఉందనిఅంచనా. భారత మిలిటరీరక్షణరంగ వ్యవస్థ సమాచారం, నిఘా వ్యవస్థలు, ఉగ్రవాదుల చొరబాట్లు, భారత్‌చేపట్టే ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు మొత్తం సేకరించగలదని అంచనా. బెల్ట్‌రోడ్‌కార్యాచరణ కింద సుదీర్ఘకాలంగా చేపట్టిన పెట్టుబడుల కార్యాచరణగా తెలుస్తోంది. శ్రీలంక డిజిబౌటి స్థావరాలనిర్మాణం దీనికిందకే వస్తాయి. డిజిబౌటికి చైనా భారీ ఎత్తున రుణపరపతిని కల్పించింది. డిజిబౌటి జిడిపిలో 70శాతం బీజింగ్‌రుణభారమే ఉంటుందని అంచనా.

ఇక శ్రీలంక హాంబన్‌తొట్టే ఓడరేవును 99 ఏళ్లకు చైనాకు లీజుకిచ్చింది. శ్రీలంక చైనా ఇచ్చిన 100 మిలియన్ డాలర్ల సాలీనా రుణచెల్లింపులు చేయలేకపోవడంతో ఓడరేవును లీజుకిచ్చింది.

## ఒక్కరోజులోనే 5.17 లక్షల కొత్తకేసులు

### ప్రపంచంలో 59.83 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 64.64 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన ఒక్కరోజులోనే 5.17 లక్షల కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,758 మందికి కరోనాసోకుతుంటే వారిలో 829.3గ్గురు చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి మొత్తం 59.83 కోట్లమందికి కరోనాకేసులు వెలుగులోకిరాగా 64.64 లక్షలమంది చనిపోయినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి. మరో 44,323 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.23 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.95 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.93 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.93 లక్షలమంది చనిపోయారు మరో 9438 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.28 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 15.15 లక్షలమంది చనిపోయారు. మరో 9802 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.85 కోట్లమందికి కరోనాసోకి 14.58 లక్షలమంది చనిపోయారు. మరో 13,361 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.74 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.31 కోట్లమందికి కరోనాసోకి 13.22 లక్షలమంది చనిపోయారు. మరో 10,579 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.09 కోట్లకుపైగా రికార్డుకాగా మరో 8.85 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,180 మందిచనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,01,144 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.19 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 18,482 మంది చనిపోయారు. రికవరీలు 1.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,19,662 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

### భారత్‌లో ట్రంప్ 36 గంటల పర్యటనకు రూ.38 లక్షల ఖర్చు

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కేంద్ర ప్రభుత్వం 2020లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ 36 గంటల పర్యటనకోసం 38 లక్షల రూపాయలు ఖర్చుచేసినట్లు ఆర్‌టిఐ దరఖాస్తుద్వారా వెల్లడి అయింది. ఆయనకు వసతి, భోజనం, ఇతర రవాణా సదుపాయాలుమొత్తంగా కల్పించేందుకు భారత విదేశాంగ శాఖ కేంద్ర సమాచార కమిషన్‌కు ఈ వివరాలిచ్చింది. డొనాల్డ్ ట్రంప్ ఆయన భార్య మెలానియా, కుమార్తె ఇవాంక, అల్లుడు జారెడ్‌కుష్ణర్ ఇతర ఉన్నత స్థాయి అధికారులు భారత్‌లోని అహ్మదాబాద్, ఆగ్రా, న్యూఢిల్లీ నగరాల్లో పర్యటించారు.

## 10 మంది పిల్లల్ని కంటే నజరానా..

మాస్కో, ఆగస్టు 18: గత కొంతకాలంగా రష్యాలో జనాభా తగ్గుతోంది. దీంతో ఆందోలన చెందిన అధ్యక్షుడు పుతిన్ దేశంలో జనాభాను పెంచుకోవడం కోసం సోవియట్ కాలంలో అమల్లో ఉన్న ఓ పురస్కారాన్ని మళ్లీ పునరుద్ధరించారు. కుటుంబాలను విస్తరించే దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకుగానూ, 10, అంతకంటే ఎక్కువ మంది పిల్లల్ని కనే మహిళలకు మిలియన్ రూబెల్స్ ప్రకటించారు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షలకుపైగా ఇస్తానని పుతిన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించనున్నట్లు తెలిపింది. అయితే దీనికో మెలిక కూడా పెట్టింది. 10వ బిడ్డ మొదటి పుట్టిన రోజు నాడు ఈ నగదు చెల్లిస్తామని, అప్పటికి మిగతా 9 మంది పిల్లలు జీవించి ఉండాలని షరతు పెట్టారు. ఈ అవార్డుకు సంబంధించి రష్యా మీడియాలో పలు కథనాలు వెలువడినట్లు తెలుస్తోది. నిజానికి ఈ అవార్డును 1944లో అప్పటి సోవియట్‌ప్రీమియర్ జోసెఫ్ స్టాలిన్ ప్రవేశపెట్టారు. యుఎస్ఎస్ఆర్ గౌరవ పురస్కారంగా పేర్కొంటూ దాదాపు 4 లక్షల మంది పౌరులకు ఈ అవార్డును అందచేశారు. ఇప్పుడు రష్యా జనాభా పెంచడం కోసం పుతిన్ ఈ అవార్డును మళ్లీ వెలుగులోకి తీసుకురావడం విశేషం. కుటుంబం ఎంత పెద్దగా ఉంటే దేశంపై అంత ఎక్కువ గౌరవం ఉంటుందని పుతిన్ అభిప్రాయపడుతున్నారు. గత కొంతకాలంగా రష్యాలో జనాభా తగ్గుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడించాయి. కొవిడ్ మహమ్మారితో పాటు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కూడా ఇందుకు కారణమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టిన నాటి నుంచి వేలాది మంది క్రెమ్లిన్ సైనికులు మరణించినట్లు అంతర్జాయ అధ్యయనాలు పేర్కొన్నాయి. ఏదేమైనప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం మిలియన్ రూబెల్స్ కోసం 10 మంది పిల్లల్ని కనిపెంచడం సాధ్యమా అంటున్నారు.

## డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులకు ఆయుధ సరఫరా

### జమ్ము అంతర్జాతీయ సరిహద్దులో పట్టుకున్న భద్రతా దళాలు

**శ్రీనగర్, ఆగస్టు 18:** జమ్ముకాశ్మీర్ సరిహద్దులో ఉగ్రవాదులకోసం పాకిస్థాన్‌నుంచి వచ్చిన ఒక డ్రోన్ వదిలిన ఆయుధ సామగ్రిని పోలీసులు భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. లష్కరే తాయిబా కమాండర్ ఎన్‌కౌంటర్ సమయంలో ఇచ్చిన సమాచారం మేకు ఈ ఆయుధ సామగ్రిని పట్టుకున్నట్లు భద్రతా



దళాలు పేర్కొన్నారు. జమ్ము అంతర్జాతీయ సరిహద్దుల్లో ఈ డ్రోన్‌లతో విడిచిన ఆయు ధాలు, డ్రోన్‌నుసైతం పట్టుకున్నట్లు తెలిపారు. మహ్మద్ ఆలీ హుస్సేన్ అలియాస్ ఖాసిమ్ అలియాస్ జెహంగీర్‌ను ఎన్‌కౌంటర్‌లో పోలీసుల తూటాలకు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులనుంచి తుపాకీని లాక్కుని పోలీస్‌టీమ్‌పై కాల్పులుజరపడంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపి ఆతడిని పట్టుకుని స్పాట్‌కు తరలించారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్ ఆ ఆయు ధాల ప్యాకెట్‌ను తెరిచిందని, ఎకె 47 తుపాకి, 40 రౌండ్ల గుళ్లు, పిస్తోలు, రెండు పిస్టల్ మ్యాగజైన్లు, పది రౌండ్ల బుల్లెట్లు, రెండు గ్రేనేడ్లు లభించాయన్నారు.

# సమస్య పరిష్కారమేనా?

## టిటిడి ఉద్యోగులకు త్వరలో ఇళ్లస్థలాలు కేటాయింపు!



**తిరుమల, ఆగస్టు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న శాశ్వత ఉద్యోగులకు సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సొంత ఇంటిస్థలం కేటాయింపు సమస్య పరిష్కారదిశగా తిరుపతి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకుగాను తిరుమల తిరుపతి దేవ స్థానం భూసేకరణకు అవసరమైన స్థలాన్ని తిరుపతి జిల్లా వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యం వద్ద 300.22ఎకరాలను పరిశీలించింది. ఈ స్థలం కోసం టిటిడి ప్రభుత్వానికి 61.63కోట్లు రూపాయలు కూడా చెల్లించేసింది. అయితే గత ఐదునెలలుగా ఆ స్థలాలకు సంబంధించి పూర్తి స్థాయిలోపట్టాలు టిటిడికి అందించలేకపోతున్నారు. ఈ విషయంగా గతంలో తలెత్తిన చిన్నసమస్యను పరిష్కారదిశగా జిల్లా యంత్రాంగం కృషి చేసినట్లు టిటిడి వర్గాల సమాచారం. ఇప్పటికే నిధులు చెల్లించినా ఇళ్ల స్థలాలు చేతికి ఇవ్వకపోవడంతో టిటిడి ఉద్యోగసంఘాల ఐక్యకార్యాచరణ నాయకులు పలు దఫాలుగా తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి,టిటిడి పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ కూడా జిల్లా యంత్రాంగంతో చర్చించి టిటిడి ఉద్యోగులకుకేటాయించిన అరణ్యం వద్ద స్థలాలను పట్టాలు జారీచేసేందుకు సాను కూలంగా స్పందించారు. టిటిడిలో తిరుమల, తిరుపతితోబాటు తిరుచానూరు, అప్పలాయగుంట, శ్రీనివాసమంగాపురం పరిసరాల్లోని అనుబంధ ఆలయాలో, టిటిడి పరిపాలన భవనంలో సుమారు 10వేలమంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో సుమారు 7.140మంది వరకు ఉద్యోగులు ఇళ్ళ స్థలాలకు దరఖాస్తుచేసుకున్నారు. ఒక్కో ఉద్యోగి ఇప్పటికే తమతమ స్థోమతనుబట్టి నగదు చెల్లించారు. ఇలా చెల్లించిన మొత్తాన్ని ఒకేసారి ఐదునెలల క్రిందట టిటిడి పాలకమండలి జిల్లా యంత్రాంగానికి అందజేసింది. అయితే స్థలాలు మంజూరుచేయడంలో ఆలస్యం చేసింది. టిటిడిలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి అందరికీ ఒకేచోట ఇంటి స్థలం కేటాయించేలా అరణ్యం ప్రాంతం అనుకూలంగా వుంది.

## రైలు మార్గంపై తనిఖీలు నిర్వహించిన జాతీయ ముఖ్య సిఆర్ఎస్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా పూర్తి చేసిన పలు భారీ ప్రాజెక్టులు, కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు చెందిన రైల్వే ముఖ్య భద్రతా కమిషనర్ శైలేష్‌కుమార్ పాఠక్ గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. నిర్ణీత కార్యక్రమం మేరకు, గుంతకల్లురైల్వే డివిజన్, గుంతకల్లు-ధర్మవరం సెక్షన్‌లోని తాడిచెర్ల-ప్రసన్నాయనపల్లి-జంగాపల్లిల మధ్య పూర్తైన డబ్లింగ్ విద్యుత్ ఎగువ రైలు మార్గాలను, ప్రత్యేక రైలులో, రైల్వేకి చెందిన టవర్‌కార్, మోటార్ ట్రాలీ వంటి ప్రత్యేక వాహనాలలో విస్తృతంగా పర్యటిస్తూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతోపాటు, లైట్ రన్, వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పిసిఇఇ సోమేష్‌కుమార్, రైల్వే నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి, అమిత్‌గోయెల్, సిఇడిఇ, సిహెచ్ఎస్ రెడ్డి, సిఇలు సాయిప్రసాద్, రామ కృష్ణ, రాజీవ్‌కుమార్, వరుణ్‌బాబు, డిప్యూటీ సిఆర్ఎస్ శ్రీనివాసరావు, రైట్స్ జిఎం రణధీర్‌రెడ్డి, డిఆర్ఎం కె.వెంకటరమణరెడ్డి, అదనపు డిఆర్ఎం మురళీకృష్ణ, డివిజన్‌కు చెందిన ఆయా కీలక విభాగాల ఉన్నతాధికారులు మల్లికార్జున, బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, తులసీరాం, శివప్రసాద్, బండ్ల నరేష్, శ్రీరామ్‌నాయక్, మురళీధర, రైల్వేకు చెందిన అనుబంధ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు పాల్గొన్నారు.

# దూరదర్శన్‌కు జనాదరణ తగ్గలేదు

## డిడి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ధర్మాన రంగనాథం

### 20 నుంచి స్వాతంత్ర్య ఉద్యమం నేపధ్యంగా సప్తగిరి చానల్‌లో స్వరాజ్ సీరియల్



మీడియా సమావేశంలో డిడి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ధర్మాన రంగనాథం

**విజయవాడ.ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** టీవీ చానల్స్ విపరీతంగా పోటీ పెరిగిన ఈ నాటి రోజుల్లోను దూరదర్శన్(డీడీ) అత్యంత జనాదరణ పొందుతుందని విజయవాడ డీడీ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ధర్మాన రంగనాథం తెలిపారు.సామాజిక అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోందన్నారు.ఆ క్రమంలోనే ఈ నెల 20వ తేది నుంచి సప్తగిరి ఛానల్‌లో జాతీయోద్యమ స్ఫూర్తిని కలిగించే స్వరాజ్ చారిత్రక సీరియల్‌ను 75 వారాల పాటు ప్రసారం చేస్తోందన్నారు. ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు తెలుగులో ఈ సీరియల్ ప్రసారమవుతుందన్నారు.తిరిగి ఆదివారం రాత్రి 8గంటలకు, బుధ,గురువారాలు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రసారమవుతుం దని తెలిపారు.గురువారం డీడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీడీ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ధర్మాన రంగనాథం మాట్లాడుతూ 15వ శతాబ్దం నుంచి భారతదేశ స్వాతంత్ర్య పోరాటం యొక్క అద్భుతమైన చరిత్రను, ప్రాధాన్యతా ఘట్టాలను ఈ సీరియల్ వివరించడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అంతగా వెలుగులోకిరాని, తెలియని వీరుల జీవితాలు,వారి త్యాగాలను తెలియ చేయటం జరుగుతుందన్నారు. డాక్యుమెంట్- డ్రామా ఫార్మాట్‌లో ప్రదర్శించబడుతున్న సీరియల్‌ను ప్రముఖ చరిత్రకారులు బృందం శోధించి స్వాతంత్ర్య సమరంలోని ముఖ్యమైన ఘట్టాలతో పాటుగా, ఆ సమయంలో అంతగా గుర్తింపులోకి రాని అజ్ఞాత పోరాట యోధుల గురించి సీరియల్‌లో వివరించడం జరుగుతుందన్నారు. ప్రముఖ చలన చిత్రనటుడు శ్రీ మనోజ్‌జోషి ఈ సీరియల్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారన్నారు. దీని ఆడియో వెర్షన్ ప్రతి శనివారం ఉదయం 11గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు.

15వ శతాబ్దంలో వాస్కోడ గామ భారతదేశంలో అడుగు పెట్టినప్పటి నుండి స్వరాజ్ కోసం జరిగిన దృశ్యరూపమే ఈ మెగా సీరియల్ అన్నారు.ఆనాటి జాతీయోద్యమ స్ఫూర్తిని, పోరాట పటిమ నేటి విద్యార్థులు, యువతలో జాతీయభావం పెంపొందించడం,జాతీయ స్ఫూర్తినివారిలో నింపడం ఈసీరియల్ ఉద్దేశమన్నారు.ఈ సీరియల్ ప్రస్తుతం హిందీ ప్రసారమవు తుందన్నారు.ఈ నెల 5న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సమాచారం, ప్రసార మంత్రి అనురాగ్ ఠాకూర్,కేంద్ర సమాచార,ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్,మురగన్ సమక్షంలో కేంద్రమంత్రి అమిత్‌షా లాంఛనంగా ప్రారంభించారు. ఇది 14 ఆగస్టు2022 నుండి హిందీలో డీడీ నేషనల్ ప్రసారం అవుతుందన్నారు. ఆ తరువాత దూరదర్శన్ ప్రాంతీయ నెట్‌వర్క్‌లో ప్రసారం చేయడానికి ప్రాంతీయ భాషలు తమిళం, తెలుగు,కన్నడ, మలయాళం,మరాఠీ, గుజరాతీ, బెంగాలీ,ఒడియా,అస్సామీస్ భాషల్లో ఈనెల 20నుండి ప్రసార మవుతుందన్నారు. భవిష్యత్తులో ఓటీటీ, సినిమా హాళ్ళలో ఈ సీరియల్ ప్రసార మయ్యే అవకాశం ఉందన్నారు.డీడీ కేంద్రం ప్రోగామ్ హెడ్ వసుమతి రాజన్, ప్రసార భారతీ న్యూస్ హెడ్ రత్నాకర్,ఆకాశవాణి,అధికారులు బి.వెంకటేశ్వరరావు, కొండలరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గవర్నర్ హరిచందన్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

## ఎఎన్‌యు స్నాతకోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు18, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయ 37, 38వ స్నాతకోత్సవ ఆహ్వానపత్రికను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అందజేశారు. ఆహ్వాన పత్రికను ముద్రించిన తరువాత వీసి నేరుగా గవర్నర్ కార్యాలయానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. అనంతరం గవర్నర్ స్నాతకోత్సవ వివరాలను ఏర్పాట్లను వీసిని అడిగి తెలుసుకున్నారు. స్నాతకోత్సవంలో సుప్రీం కోర్టు ఛీఫ్ జస్టిస్, వర్సిటీ పూర్వవిద్యార్థి నూతలపాటి వెంకట రమణకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. అనంతరం ఆయన స్నాతకోత్సవ సందేశం ముఖ్య అతిధి హోదాలో ఇవ్వనున్నారు. ప్రస్తుతం వర్సిటీలో జరుగుతున్న ఏర్పాట్లను గవర్నర్‌కు వీసి వివరించారు. కాగా ఈ స్నాతకోత్సవానికి రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ, పలువురు అధికారులు, జడ్జీలు హాజరుకానున్నారు. మొత్తం 39,224 మంది డిగ్రీ, పీజీ డిగ్రీ పట్టాలను, 775మందికి డాక్టరేట్ (పీహెచ్‌డి)లను, ప్రతిభ కనబర్చిన పరిశోధకులకు, విద్యార్థులకు 228బంగారుపతకాలు, 18 బహుమతులు అందజేస్తారు.

గురువారం వీసి ఆధ్వర్యంలో రెక్టార్ వర ప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణ, పాలక మండలి సభ్యులు, డీన్‌లు ఇతర అధికారులు స్నాతకోత్సవ వేధికగా ఉన్న డైక్మన్ ఆడిటోరియాన్ని సందర్శించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## 22న సెప్టెంబర్ నెల అంగప్రదక్షణ టోకెన్లు విడుదల

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి భక్తులు ప్రియంగా సమర్పించే మొక్కుబడుల్లో అంగప్రదక్షణ ప్రధానం, భక్తులు ఎంతో భక్తితో తెల్లవారుజామున 1.30 గంటలకు తడిబట్టలతో ఆలయంలోనికి చేరుకుని బంగారువాకిలి చుట్టూ ప్రదక్షణగా పొర్లుదండాలతో శ్రీవారిని దర్శించుకుంటారు. అంతటి ముఖ్యమైన అంగప్రదక్షణకు ఆఫ్‌లైన్‌లో జారీచేసే టోకెన్లను టిటిడి అధికారులు గతరెండునెలలుగా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజువారీగా 750 టోకెన్లు (శుక్రవారం మినహాయించి)మిగిలిన రోజుల్లో జారీచేస్తారు. ఈటోకెన్లు అందుకున్నభక్తులు ఆయా రోజుల్లో ముందుగానే తిరుమలకు చేరుకోవాల్సి ఉంది. సెప్టెంబర్‌నెల అంగప్రదక్షణ టోకెన్ల కోటాను ఈనెల 22న టిటిడి విడుదల చేస్తోంది. ఉదయం 9గంటలకు జారీచేసే టోకెన్లను భక్తులు టిటిడి వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలి. కాగా సెప్టెంబర్ 27వతేదీ నుంచి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మొదలు కానుండటంతో ఆరోజుల్లో అంగప్రదక్షణ టోకెన్లు నిలుపుదలచేశారు.

# ఎకిలిప్స్ ఫోరెన్సిక్ సంస్థ ఇచ్చింది ఒరిజినల్ సర్టిఫికేట్ కాదు

## సిఐడి అదనపు డిజిపి సునీల్‌కుమార్

**సచివాలయం, ఆగస్టు 18, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లాకు సంబంధించి ఒక పురుషుడు ఒక మహిళ మధ్య జరిగిన సంభాషణకు సంబంధించి మీడియాలో ప్రసారమైన వీడియోపై అమెరికాకు చెందిన ఎకిలిప్స్ ఫోరెన్సిక్ అనే సంస్థకు చెందిన జిమ్ స్టాఫర్డ్ ఇచ్చింది ఒరిజినల్ సర్టిఫికేట్ కాదని సిఐడి అదనపు డిజిపి పి.వి.సునీల్‌కుమార్ స ్పష్టం చేశారు.గురువారం అమరావతి సచివాలయంలోని ప్రచార విభాగంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు చెందని గోరంట్ల మాధవ్‌కు ఒక మహిళకు మధ్య జరిగిన సంభాషణగా అభియోగమని పేర్కొన్నారు.అయితే ఈ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ మూడోవ్యక్తి మొబైల్ ద్వారా రికార్డు చేసి దాన్ని రిలీజ్ చేశారని వివరించారు.అయితే ఆ వీడియోలో ఉన్నది తాను కాదని ఎంపి మాధవ్ ఇప్పటికే స్పష్టంచేశారని తెలిపారు.కానీ ఆ వీడియోను కొంతమంది అమెరికా లోని ఎపిలిక్స్ ఫోరెన్సిక్ అనే ప్రవేటు సంస్థకు పంపగా దాన్ని పరిశీలించి అది ఒరిజినల్ వీడియో అని ఆ సంస్థ ధృవీకరించి ఒక సర్టిఫికేట్ జారీ చేసినట్లు మీడియాలో వస్తున ్న వార్తలు వాస్తవం



కాదని ఆయన స్పష్టంచేశారు.ఈ అంశంపై తాను ఎపిలిక్స్ ఫోరెన్సిక్ సంస్థకు లేఖ రాయగా జిమ్ స్టాఫర్డ్ మెయిల్ ద్వారా సమాధానం ఇస్తూ అది తాను జారీచేసిన ఒరిజినల్ సర్టిఫికేట్ కాదని స్పష్టంచేస్తూ ఆయన జారీచేసిన ఒరిజినల్ సర్టిఫికేట్‌ను మెయిల్ ద్వారా పంపారని తెలిపారు. కాగా ఎపిలిక్స్ అనేది ఒక ప్రవేటు ల్యాబ్‌గా తెలుపుతూ దానికి ఏవిధమైన అధికారిక గుర్తింపులేదని అందువలన ఈ వీడియోను అడ్డంపెట్టుకొని ప్రభుత్వాన్ని,ప్రజలను గందరగోళంలోనికి తీసుకెళ్త తప్పుడు ప్రచారాలకు కారణమైన వారిపై ఐటి యాక్టు 67 ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.

## ఆర్మీ జవాన్ రాజశేఖర్ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్, ఎస్‌పి

**సంబేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త :** జమ్మూ-కాశ్మీర్‌లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ జవాన్లు ప్రయాణిస్తున్న బస్సు లోయలో పడిన సంఘటనలో అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం, దేవపట్లకు చెందిన ఆర్మీ జవాన్ డి. రాజశేఖర్ విధులు నిర్వహిస్తూ మృతి చెందిన విషయం తెలిసిందే. జవాన్ రాజశేఖర్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గురు వారం ఉదయం కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు తదితర ఉన్నతాధి కారులు జవాన్ రాజశేఖర్ పార్థీవ దేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. జవాన్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జవాన్ రాజశేఖర్ 12 సంవత్సరాలుగా ఐటిబిపిలో పని చేస్తూ పోలీసు జవాన్లు ప్రయాణిస్తున్న బస్సు లోయలో పడి మృతి చెందడంతో ఆయన పార్థీవదేహం స్వగ్రామానికి చేరుకుంది. అంత్యక్రియలు సైనిక లాంఛనాలతో జరిగాయి. జవాన్ రాజశేఖర్ పార్థీవ దేహంపై జాతీయ జెండాను కప్పి నివాళులర్పించారు.

## ఇంద్రకీలాద్రిపై కృష్ణాష్టమి వేడుకలు శ్రావణమాస వరలక్ష్మీ వ్రతాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 18, ప్రభాతవార్త** ఇంద్ర కీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా 4వ శుక్రవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు రూ.1,500/-లు రుసుముతో మొదటి బ్యాచ్, ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే ఆధార్ కార్డుతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొన్నవారు వ్రతములో పాల్గొనవలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. వైదిక కమిటీ సూచన మేరకు ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పూజ వేడుకలలో భాగంగా ఉదయం 8 గంటలకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత కృష్ణభగవానులకు షోడశోపచార పూజ, నివేదన, హారతి, నీరాజన మంత్రపుష్పములు ఇత్యాధి పూజా కార్యక్రమాలు, గోపూజ, సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు దేవస్థాన ఆస్థాన పండితులచే పురాణ ప్రవచనం 6.30 గంటలకు రాజగోపురం ఎదురుగా ఉట్టికొట్టు వేడుక నిర్వహించబడతాయన్నారు.

## సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయీ బ్రమ్మణ సంఘాల నాయకులు

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** కులవృత్తుల వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం ఎంత మాత్రం ప్రోత్సహించదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వృత్తి_ని బట్టి వ్యక్తులను కించపర్చడం అమానవీయమన్నారు.నాయీ బ్రహ్మణల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.నాయీ బ్రహ్మణ కార్పోరేషన్, సేవా సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసారు. ఆయనను దుశాలువా,పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. జ్ఞాపికను అందజేసారు. నాయీ బ్రహ్మణులను, వారి సామాజికవర్గాన్ని కించపరిచే పదాలపై ఏపీ ప్రభుత్వం నిషేదం విధిస్తూ జీవో జారీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.తమ ఆత్మగౌరవాన్ని కాపాడారని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వం, ప్రత్యేకించి అప్పటి



ముఖ్యమంత్రి తమనెంతో అవమాన పరిచారన్నారు.ఈ నేపథ్యంలో సీఎం జగన్ తమ సంక్షేమానికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు.ఎవ్వరైనా వారు చేసే వృత్తి పేరిట అవమాన పరిచే రీతిలో మాట్లాడటం సరికాదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వృత్తిదారులను గౌరవించడం మన సంస్కారం, సంప్రదాయమన్నారు. ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు ఎన్నికల సమయంలోను,పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు.అంతేకాకుండా బీసీ కులాలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వారికి అందిస్తున్నట్లు తెలిపారు.నాయీ బ్రహ్మణ కార్పోరేషన్ చైర్మన్ యానదయ్య,సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు,నాయీ బ్రహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జి,రామదాసు,కె.శ్రీదేవి,నందిని ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## నిర్ణీత గడువులోనే అంబేద్కర్ విగ్రహావిష్కరణ

### మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

**సచివాలయం, ఆగస్టు 18, ప్రభాతవార్త :** 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన పనులు ఎక్కడా ఆలస్యం లేకుండా చురుగ్గా కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోపుగానే విగ్రహావిష్కరణ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు.వర్షాలుకొంత మేరకు ఇబ్బంది కలిగిస్తున్నా పనులు ఎక్కడా ఆగకుండా జరిగేలా ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం "డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్వరాజ్ మైదాన్" పనుల పురోగతిని మంత్రి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగానే నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మ కంగా భావిస్తున్న ఈ పనుల్లో ఎక్కడా ఆలస్యం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాబోయే అంబేద్కర్ జయంతి నాటికి విగ్రహాన్ని ఆవిష్కరించే విధంగా పనులు వేగ వంతంగా జరిగేలా చూస్తున్నా మన్నారు.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నపిడబ్ల్యూడి గ్రౌండ్స్‌లో విగ్రహ నిర్మాణానికి, దానితోపాటు నిర్మించనున్న కన్వెన్షన్ సెంటర్ ఇతర నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. విగ్రహం ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న భవ నాలను కూల్చివేసే పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. తొలగించిన భవనాల స్థానంలో అంబేద్కర్ స్వరాజ్ మైదాన్‌కు సంబంధించిన నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యా యన్నారు.కాంక్రీట్ పనులు ఇప్పటికే పూర్తి కాగా శ్లాబ్‌కు సంబంధించిన పనుల ప్రారంభం అవుతున్నాయన్నారు.ఈ 125అడుగుల విగ్రహానికి సంబంధించి అసలు సైజులో బంక మట్టి, మైనంతో తయారుచేసిన నమూనా విగ్ర హాన్ని పరిశీలించడానికి అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ కమిటీకి మంత్రులు,అధికారుల ఢిల్లీకి వెళతారన్నారు.

# వాటికన్‌సిటీగా మారుతున్న శ్రీకాళహస్తి

## ఎమ్మెల్యే, స్పీకర్ తమ్మినేని



**శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వాటికన్ సిటిగా తీర్చిదిద్దుతున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.గురువారం ఆయన కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శ నానికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన్ను కలసిన విలేకరులతో మాట్లాడుతూ తాను ఎప్పుడు కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చినపుడు శాంతి సౌఖ్యాలను అనుగ్రహించే శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోవటం ఆనవాయితి అని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఆలయాల అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు.ఈ నేపధ్యంలో రాష్ట్రంలోని అన్ని చిన్న ఆలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు. అలాగే రోజు రోజుకు ఆలయాలకు పెరుగుతున్న భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని పాతికేళ్ళకు సరిపడ్డ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తమ్మినేని సీతారాం వివరించారు.ఈ నేపధ్యంలోనే ఇప్పటికే చిత్తూరుజిల్లాలోని కాణిపాకంలో మాస్టర్ ప్లాన్ అమలు చేసారని అంతేకాక ఆలయ జీర్ణోద్ధారణ గావించారని వివరించారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీ శ్వరాలయం అభివృద్ధికి శాసనసభ్యుడు యువకుడు బియ్యపు మధుసూధనరెడ్డి క్లారిటీగా ఉన్నారన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో ప్రణాళికలు అమలు చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా రన్నారు. అంతేకాక గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధించుకుంటున్నారని వివరించారు. మధుసూధనరెడ్డి హయాంలో స్థానిక ఆచార వ్యవహారాలకు ప్రాదాన్యత ఇస్తూ రూ.18కోట్లతో కైలాసగిరి చుట్టూ సిమెంటు రోడ్డును వేయిస్తున్నారని వివరించారు. దీని వల్ల ప్రతి పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణకు అవకాశం ఉంటుందన్నారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంకు రోజుకు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుందని గణాంక వివరాలను బట్టి తెలుస్తుందని దీనిని బేరిజు వేసుకొని రాబోవు పాతికేళ్లకు భక్తులకు సదుపాయాలు కల్పించుటకు ఆలయ రూపురేఖలను మార్చుటకు మాస్టర్‌ప్లాన్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కల్గిన ఏజెన్సి ద్వారా రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. అంతేకాక ఇక్కడ 2019కి ముందు స్వర్ణముఖి మురికి ముఖిగా ఉండేదని అయితే దానిని అందమైన ఆహ్లాదకర వాతావరణం కల్పించుటకు ఆధునీకరణ కార్యక్రమాలను రూ.7కోట్లతో మొదటి దశ పనులు జరుగుతున్నాయని తమ్మినేని వివరించారు. ఇక ఆలయం నుంచి బైపాస్‌రోడ్డు వరకు రోడ్డును రూ.33కోట్లతో చేపట్టుటకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉందని వివరించారు. ఇలా యువ నాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రభుత్వం నుంచి అందివచ్చే ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని స్పీకర్ వివరించారు. వైస్సార్సీ ప్రభుత్వంలో భాగస్వామి అయిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి శాసనసభలో ఎంతో హుందా తనంగా ప్రగతి గురించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజాభిప్రాయం గురించి చక్కగా వివరిస్తూ కీలకంగా వ్యవహరిస్తున్నారని వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు,బోర్డు సభ్యులు పసల సుమతి, రమాప్రభ,జయశ్యామ్,సాధన మునస్వామి,ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సబ్బారావు పాల్గొన్నారు.

## ముగ్గురు అనుమానాస్పద స్థితిలో మృతి

### చనిపోయినవారు మహారాష్ట్ర వాసులు :డిఎస్పీ శ్రీనివాసులు

**అనంతపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాలోని అనంతపురం రూరల్ మండలం ఆలమూరులో గురువారం రాత్రి దారుణం జరిగింది. ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఒకరు సంఘటన స్థలంలోనూ, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. కారణాలు ఏమిటన్నది తెలియరావడం లేదు. ద్రాక్షతోటలో పనిచేసేందుకు వచ్చి వీరు చనిపోవడం చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్రలోని సొలాజి అనే గ్రామానికి చెందిన భరత్‌నామ్‌దేవ్ చౌహాన్ అనే వ్యక్తి ద్రాక్షతోటలోనే చనిపోయారు. దీపక్ జైసింగ్ తిరితోడే, సదా అనే వ్యక్తులు అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. అనంతపురం డిఎస్పీ ఆర్లశ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

అనంతపురం రూరల్ మండలం ఆలమూరులో రాజు అనే వ్యక్తికి ద్రాక్షతోట ఉంది. ఆ ద్రాక్ష తోటలో పనిచేసేందుకు మహారాష్ట్ర నుంచి నెల రోజుల క్రితం ఐదు మంది వచ్చినట్లు తెలిసింది. రెండు రోజుల క్రితం ఒక వ్యక్తి మద్యం బాటిల్‌తో మహారాష్ట్ర నుంచి వచ్చారు. ముగ్గురు కలిసి బుధవారం రాత్రి మద్యం సేవించారు.

## రైల్వే విద్యుత్ విభాగం అధికారుల బదలీలు

### - గుంతకల్లు సీనియర్ డిఇఇగా గంగరాజు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న ఐఆర్ఎస్ ఇఇ క్యాడర్ ఉన్నతాధికారులకు స్థానచలనం కల్పిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జోనల్ ప్రధాన కేంద్రంలో డిప్యూటీ సిఇఇ (ప్లానింగ్)గా పనిచేస్తున్న ఎన్.నాగరాజును గుంతకల్లు డివిజన్ సీనియర్ డిఇఇ (నిర్వహణ)గా నియమించారు. గుంతకల్లు సీనియర్ డిఇఇగా పనిచేస్తున్న నరేష్ బండ్లను విజయవాడ డివిజన్ జనరల్ సర్వీసెస్ క్యాడర్ డిప్యూటీ సిఇఇగా పోస్టింగ్ కల్పించారు. అలాగే సికింద్రాబాద్‌లో డిప్యూటీ సీఇఇ (వర్క్స)గా పనిచేస్తున్న నవీన్‌కుమార్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లోనే సీనియర్ డిఇఇ (టిఆర్ఎస్ఓ)గా, అక్కడ పనిచేస్తున్న మధుసూధన్ సాగర్‌ను సికింద్రాబాద్ డివిజన్ జనరల్ సర్వీసెస్ క్యాడర్ డిప్యూటీ సిఇఇగా సర్దుబాటు చేశారు.



## కర్ణాటక సిఎం, మాజీ సిఎంను కలిసిన టిటిడి చైర్మన్

**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీబసవరాజు బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప శ్రీవారి దర్శనార్థం గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. జీఎంఆర్ అతిథిగృహంలో బస చేసిన వీరిని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కర్ణాటక ముఖ్య మంత్రి, మాజీ ముఖ్యమంత్రిని శాలువతో సత్కరించి స్వామివారి ప్రతిమలను బహూక రించారు.

## ఉపాధ్యాయులు, మంత్రి మధ్య

# చర్చలు విఫలం

### ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను ప్రభుత్వ ఉద్యోగులందరికి వర్తింపు చేస్తాం: మంత్రి బొత్స

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తప్పనిసరి చేసిన ఫేస్ రికగ్నిషన్ యాప్‌ను తీసివేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో జరిపిన చర్చలు విఫలమైనాయి. ఈ యాప్ తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంత్రికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా విద్యామంత్రి బొత్స మాట్లాడుతూ ఫేస్ రికగ్నిషన్ యాప్‌పై కమ్యూనికేషన్ గ్యాప్ ఉందన్నారు. మొదటి 15 రోజులు శిక్షణ తరగతులు నిర్వహించి పూర్తి స్థాయిలో యాప్ అమలులోకి తీసుకుని వస్తామన్నారు.

ఈ నెలాఖరులోపు ఉపాధ్యాయులు శిక్షణ పూర్తి చేయాలన్నారు.అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.యాప్‌లో ఇప్పటికే లక్ష మంది ఉపాధ్యాయులు రిజిష్టర్ చేసుకున్నారన్నారు. మిగతా 50శాతం మంది త్వరలోనే రిజిస్టర్ చేసుకుంటారని భావిస్తున్నామన్నారు. హాజరు, ఆలస్యం విషయంలో పాత నిబంధనలే ఉంటాయని స్పష్టం చేసారు. అయితే ఉపాధ్యాయులు సొంత ఫోనుల్లో ఫేస్ రికగ్నిషన్ యాప్‌కు ఒప్పుకునేది లేదని స్పష్టం చేసారు. సొంత ఫోన్లలో యాప్‌డౌన్ లోడ్ చేస్తే వ్యక్తిగత సమాచారానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేసారు.ప్రభుత్వమే మొబైల్ డేటాతో కూడిన ఫోన్లు ఇస్తే తమకు అభ్యంతరం లేదని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో స్పష్టత ఉందని మంత్రి బొత్సా తెల్చిచెప్పారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులన్నారు.ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తోందని స్పష్టం చేసారు.తొలి దశలో ఉపాధ్యాయులకు అమలు చేస్తున్నామన్నారు.

# ఐటిలో శిఖరాగ్రానికి..

≫ వృద్ధి చేసే దిశలో కార్యాచరణ ఉండాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఐటీ రంగంలోను,ఎలక్ట్రానిక్స్ రంగంలోను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాల్సివుందన్నారు. మన రాష్ట్రం నుంచి ఐటీ నిపుణులను,ఎలక్ట్రానిక్‌లో నిష్ణాతులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్పొరేట్ రంగాలు గుర్తించే రీతిలో తీర్చిదిద్దాల్సి వుందన్నారు. దీంతోపాటుగా రాష్ట్రీయ మార్కెటింగ్ పెరగాలన్నారు. తద్వారా రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందడం జరుగుతుందన్నారు.మన యువతకు అనుహ్యంగా ఉపాధిరంగంలో గుర్తింపు లభిస్తోందన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతి చెందాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ,ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ యువత ఐటీరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యాచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు,ఆర్బీకేలు అన్ని కూడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు.దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు.గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబట్టి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్క్ ఉపయోగపడాలన్నారు.హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ వరకు సబ్‌స్టేషన్ నుంచి పంచాయితీల వరకు అండర్ గ్రౌండ్ కేబుల్ తీసుకుని వెళ్లే విధంగా ఆలోచన చేసి ముందుకు సాగాలన్నారు.గ్రామ పంచాయితీవరకు ఆన్‌లిమిటెడ్ నెట్‌వర్కును తీసుకుని వెళ్లాలన్నారు. వినియోగదారుడు ఏ సామర్థ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాలన్నారు. పంచాయితీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై నిర్దిష్టమైన కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. గ్రామాల్లో నెట్‌వర్కు పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు. దీని వల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మానవ జీవన విధానాల్లో ఇప్పుడు అత్యంత ఆవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధిత వ్యవస్థ ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంతాలు ఆధునిక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయ రంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు. మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు.దీని వలన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి అత్యంత అవగాహన రైతుల్లో కలుగుతుందన్నారు. దీనివలన మార్కెట్ డిమాండ్‌పై రైతులకు మంచి అవగాహన వస్తోందన్నారు. తదనుగుణంగా రైతు ఏపంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి,సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు.అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు.

## గంజాయి స్వాధీనం

≫ వస్తున్న గంజాయి స్మగ్లర్ల తడిగిరి గ్రామ సమీపంలో ఎస్ఈబి-టాస్క్‌ఫోర్సు అధికారులను చూసి కారును రోడ్డుపైనే ఆపి కారులోనుంచి ఇద్దరు అక్కడ నుంచి పరారు అయ్యారు. కారులో ఒక స్మగ్లరు ఉండగా అతనిని ఎస్ఈబి, టాస్క్‌ఫోర్సు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న కారు రన్నింగ్‌లో ఉండటంతో రోడ్డు ప్రక్కన దూసుకుపోవడంతో గంజాయి కారు బోల్తాపడిపోయింది. తడిగిరి గ్రామస్తుల సహకారంతో కారును బయటకు తీయగా ఐదు కేజీలు బరువుగల 40 గంజాయి ప్యాకెట్ల కాగా మొత్తం గంజాయి 200 కేజీలుగా ఎస్ఈబి అధికారులు గుర్తించారు.అంతేకాకుండా గంజాయితో పట్టుబడిన స్మగ్లర్ వద్ద ఎకె 47 తుపాకీని స్వాధీనం చేసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి వీర్రాజు తెలిపారు.కారుతో పట్టుబడిన గంజాయి కేసును సమగ్రంగా విచారించడానికి హుకుంపేట పోలీసులకు అప్పగించామని పాడేరు ఎస్ఈబి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ విషయమై హుకుంపేట పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్ పాపినాయుడును వివరణ కోరగా కేసు దర్యాప్తు చేస్తున్నామని సమగ్ర విచారణ అనంతరం వివరాలు తెలియజేస్తామని ఎస్ఐ పాపినాయుడు తెలిపారు. ఇదిలా ఉండగా కారుకు ఎపి 27 ఎపి 0068 నెండర్ ఉండగా కారులోపల హెచ్ఆర్19 హెచ్ 9696 నెంబరు గల మరో మరో నెంబర్ ప్లేటు ఉండటం గమనార్హం.



చీఫ్ జస్టిస్ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సిపి క్రాంతి రాణా టాటా

## సిజె పర్యటనకు భద్రతా ఏర్పాట్లు

**విజయవాడ క్రైం,ఆగస్టు 18,ప్రభాతవార్త:** న్యాయస్థాన భవన సముదాయాన్ని ఈ నెల 20న ప్రారంభించడానికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిల రాక సందర్భంగా న్యాయస్థాన భవనం వద్ద ఎటువంటి చిన్న లోపాలుకూడ లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా పేర్కొన్నారు. ఆయన గురువారం న్యాయస్థానాల నూతన భవన సముదాయాన్ని సంబంధిత శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తి అరుణ సారిక,ఇన్‌ఛార్జి మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి శ్రీనివాస ఆంజనేయ మూర్తి,డిసిపి విశాల్ గున్ని,సిఎస్‌డబ్ల్యు ఏటిబిఎస్ ఉదయరాణి, ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ మోహనకుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్,సిఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ట్రాఫిక్ ఏడిసిపి టి.సర్కార్, ఏసిపిలు, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్,ఆర్ అండ్ బి,ఫైర్ డిపార్ట్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ,డిఎంఒ కమ్యూనికేషన్,ఐ అండ్ పిఆర్ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇక బర్డ్ ఆస్పత్రి ఒపికి మొబైల్ యాప్

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుంచి పలు రకాల వైద్యంకోసం తిరుపతి బర్డ్ఆస్పత్రికి విచ్చేసే రోగుల సౌలభ్యంకోసం ఓపిని ముందుగానే బుక్‌చేసుకునేందుకు మొబైల్ యాప్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు బర్డ్ గౌరవ డైరెక్టర్, టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. త్వరితగతిన ఈ యాప్ వినియోగంలోకి తేవాలని ఆస్పత్రి వర్గాలను ఆదేశించారు. గురువారం సాయంత్రం బర్డ్ ఆస్పత్రి నిర్వహణపై సమీక్షించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు బర్డ్‌లో అందిస్తున్నట్లు చెప్పారు. అయితే ఓపి ముందస్తుగా బుక్‌చేసుకోవడానికి మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ పద్ధతిలో బర్డ్ఆస్పత్రిలోని ల్యాబ్‌లను అభివృద్ధిచేయాలని, ల్యాబ్‌లకు అవసరమైన అత్యాధునిక యంత్ర పరికరాలను టెండర్ల ద్వారా కొనుగోలుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పూర్తిగా ఆటోమేటెడ్ బయోకెమిస్ట్రీ పరికరాన్ని ప్రారంభించారు. సాయి పవిత్ర మెడికల్ ఏజెన్సీస్ అధినేత కటారు సుబ్రమణ్యం బహూకరించిన ఐదులక్షల విలువైన ఈ పరికరం రోగులకుఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినట్లు గవర్నర్ కార్యాలయం గురు ప్రకటన విడుదల చేసింది. జన్మాష్టమి నేపథ్యంలో శ్రీకృష్ణుని శాశ్వతమైన సందేశాన్ని భగవద్గీత గుర్తు చేస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. సామరస్యపూర్వక సమాజ నిర్మాణానికి అవసరమైన పునాదిని స్పష్టపరుస్తుందన్నారు. కోవిడ్ జాగ్రత్తలు తీసుకుంటూ పండుగను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**సిఎం జగన్ కృష్ణాష్టమి శుభాకాంక్షలు**

కృష్ణతత్వం సమస్త ప్రగతి ఆలోచనా విధానాలకు నిదర్శనమని సిఎం జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.కృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతులు తెలిపారు.ప్రజలంతా సమిష్టత్వంతోను, ధర్మానికి అనుగుణంగా ఉండాలన్నారు.ప్రజలందరు సమానంగా ఉండాలని ఆయన ఉపదేశం చేసారన్నారు.జీవన పరమార్థం వివరించారన్నారు.

## పర్యటన

≫ లేదని కొనియాడారు. సీఎం సొంత జిల్లాలోనూ, నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.వేల కోట్లు కేటాయించామని చెప్పుకుంటున్న వైఎస్సార్సీ నేతల మాటలు బూటకమని కొట్టిపారేశారు. రైతులను కులాల వారీగా ప్రభుత్వం విడగొట్టిందన్నారు. సిఎం సొంత జిల్లాలో వరదల్లో జనసైనికులు ముందుకు వెళ్లి ప్రజలకు సేవలు చేశారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికీ పరిస్థితి భయానకంగా ఉంది.

## మంత్రి రోజా తిప్ట!

≫ సాగుతుండటంతో ఈనెల 21వరకు సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దుచేసింది. అయితే రెండురోజుల క్రిందట ఏకంగా చిత్తూరుజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి ఉషశ్రీచరణ్ తన నియోజకవర్గానికి చెందిన 50మంది అనుచరులతో తిరుమలకు రావడం, టిటిడి అధికారులపై ఒత్తిడి చేసి విఐపి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు మంజూరు చేయించుకుని దర్శనాలు చేయించిన విషయం విదితమే. ఈ వివాదం సద్దుమణగకముందే మళ్ళీ తిరుమలకొండపై గురువారం ఉదయం నగరి ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఏకంగా తన నియోజకవర్గానికి చెందిన ప్రజలు, అనుచరులను స్వయంగా వెంటబెట్టుకుని 30మందికి విఐపి ప్రోటోకాల్ బ్రేక్‌దర్శనాలు కల్పించాలని కోరారు. అయితే టిటిడి అధికారులు అందుకు ససేమిరా అంటూ కేవలం ఆమెతోబాటు మరో 10మందికి ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేశారు. మిగిలిన 20మందికి సాధారణ బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేయడంతో తన సిఫార్సును పక్కన బెట్టిన టిటిడి అధికారులపై మంత్రి అసహనం చెందారు. ఏకంగా తనమాటకు విలువ ఇవ్వలేదని మండిపడ్డారు. దీంతో ఆమె గురువారం ఉదయం తొలుత ప్రోటోకాల్ బ్రేక్ దర్శనంలో తనతోబాటు మరో 10మందిని వెంటబెట్టుకుని ఆలయంలోనికి చేరుకున్నారు. అయితే దర్శనానంతరం ఆమె ఆలయం వెలుపలకు రాకుండా ఆలయంలోనే ఉండిపోయారు. ఆ తరువాత సాధారణ బ్రేక్‌లో వచ్చిన తన అనుచరులు 20మందికి స్వయంగా ఆమె దగ్గరుండిదర్శనం చేయించి పంపారు. ఈ వ్యవహారంతో మంత్రి రోజా మరింత వివాదాస్పదంగామారింది. అంతేగాక గంటలుగంటలు క్యూలో నిలబడి వచ్చిన సామాన్యభక్తులకు గంటపాటు దర్శనానికి ఇబ్బందిపడ్డారు. అయితే టిటిడి అధికారుల తీరు చెప్పుకుంటే బాధ అంటూ అసహనం చెందారు. తన నియోజకవర్గం ప్రజలకు దర్శనం అయ్యేవరకు ఆలయంలోనే ఉన్నానని మంత్రి రోజా చెప్పారు. టిటిడి నిర్ణయాన్ని గౌరవించాలి గనుక తన నియోజకవర్గం ప్రజలకు తాను దగ్గరుండి దర్శనం చేయించానని వెల్లడించడం కొసమెరుపు. గురువారం ఉదయం మంత్రి రోజా దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. టిటిడి అధికారులు తీరుపై అసహనం చెందారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రతిపక్ష హోదా కూడా రాదని, కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేష్ ఘోరంగా ఓడిపోతారని జోస్యం చెప్పారు. వైసిపిదే మళ్ళీ అదికారమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంతో మళ్ళీ ప్రజలు జగన్‌ను గెలిపించి ముఖ్యమంత్రి చేస్తారని రోజా ధీమా వ్యక్తం చేశారు. లోకేష్ ఎర్రిపప్పుఅని, తింగరోడు అని రోజా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఆమరణ దీక్ష భగ్నం

≫ షాల వ్యవధిలోనే ఆమరణ దీక్షను భగ్నం చేశారు.ఒక్కొక్క దళిత నేతలు సుమారు ఐదారు మంది పోలీసులకు పైగా కాళ్ల చేతులు పట్టుకొని ఈడ్చుకుంటూ తీసుకొని వెళ్లి పోలీసు వాహనంలో పడేశారు. 48గంటలుగా ఆమరణ దీక్ష చేస్తున్న దళిత నేతలు పోలీసులతో ప్రతిఘటించినప్పటికీ పోలీసులు బలం ముందు వారి శక్తి చాలలేదు.

**గుంటూరు జిజిహెచ్‌కు తరలింపు**

అనంతరం ఆమరణ దీక్ష చేస్తున్న గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు మైనర్‌బాబు, మంగళగిరి నియోజకవవర్గ టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షుడు కనికళ్ల చిరంజీవి నేతలు ఎర్రగుంట్ల భాగ్యరావు, పడవల మహేష్‌తోపాటు 11మంది దళిత నేతలను పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారికి బలవంతగా చికిత్స చేయించేందుకు ప్రయత్నం చేయగా నేతలునిరాకరించినట్లు సమాచారం, అనంతరం మధ్యాహ్నం వారందర్ని సొంత పూచి కత్తుపై పంపించారు.కాగా ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద ఉన్న 9మంది టిడిపి కార్యకర్తలను పోలీసులు అదుపులోనికి తీసుకొని పెదకాకాని పోలీస్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.కాగా దీక్షా శిబిరంపై దాడులను నార్త్‌జోన్ డిఎస్పీ రాంబాబు పర్యవేక్షించగా సిఐలు శేషగిరి రావు, బ్రహ్మయ్య, భూషణం ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, మహేంద్ర, నారాయణ ఆధ్వర్యంలో సూమరు వందమందికి పైగా పోలీసులు దాడులు చేశారు.

**ఇది రాక్షస పాలన...నేతల ధ్వజం**

కాగా పోలీసులు మెరుపుదాడి చేసి ఆమరణ దీక్ష భగ్నం చేయడం దుర్మార్గమని దళిత నేతలు ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును విదేశీ విద్యకు తొలగించి ముఖ్యమంత్రి జగన్‌పేరు పెట్టడాన్ని వారు తప్పుపట్టారు.శాంతియుతంగా దీక్ష చేస్తుంటే ప్రభుత్వం పోలీసులు దీక్షా శిబిరంపై దాడిచేసి ధ్వంసం చేయడం అనైతికమన్నారు.అయితే తాము పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపమని పోలీసులతో భయపెట్టి ఉద్యమాన్ని ఆపాలని అనుకుంటే పొరపాటు అని విదేశీ విద్యకు తిరిగి అంబేద్కర్ పేరు పెట్టేంతవరకు పోరాటం కొనసాగిస్తామని దళిత నేతలు స్పష్టంచేశారు.ఏదేమైనా శాంతియుతంగా ఆమరణ దీక్ష చేస్తున్న నేతల అరెస్ట్, దీక్ష భగ్నంపై వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**19-8-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ

అష్టమి రా.12-34; కృత్తిక తె.4-21

వర్జ్యం మ.3-37 ల 5-18

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం సూచన.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** విదేశీ వస్తువులపై ఆసక్తి ఏర్పడుతుంది. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

**తుల:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా ఉండండి. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**ధనుస్సు:** చిన్ననాటి మిత్రులకు సహాయ సహకారాలు అందిస్తారు. చర్చలు వాయిదా.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**కుంభం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

**మీనం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:18/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 487562
2nd Prize Rs.7000/- 69876
3rd Prize Rs.3500/-
00508 15136 45426 45601 51114
60981 74275 74565 94367 99968
4th Prize Rs.200/-
1086 4011 4162 4539 5613 5804 8869
8941 9502 9823
5th Prize Rs.100/-
2635 5216 5228 5821 5947 5968 7413
8384 8702 9689
6th Prize Rs.50/-
0069 1470 3152 4768 5793 7254 8920
0164 1567 3156 4771 5801 7563 9029
0180 1690 3230 4829 6320 7632 9048
0629 1702 3353 4890 6355 7779 9225
0664 2061 3368 5059 6389 7780 9336
0672 2150 3637 5067 6411 7781 9480
0731 2228 3681 5153 6812 7924 9567
0738 2279 3751 5237 6834 8086 9746
0744 2559 3853 5309 6914 8183 9806
0767 2628 3867 5392 6946 8329 9884
0921 2663 3869 5403 6967 8402
1028 2694 4070 5533 7081 8451
1066 2823 4282 5730 7153 8519
1210 2990 4420 5776 7172 8539
1467 3097 4646 5788 7238 8713

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 527380
2nd Prize Rs.7000/- 89119
3rd Prize Rs.3500/-
05995 08989 17026 50052 71721
75136 77258 94820 96422 96730
4th Prize Rs.200/-
0361 1085 1657 3622 3695 4672 4888
5071 5685 9247
5th Prize Rs.100/-
2008 2423 2768 4719 5165 5203 6885
7331 7897 8417
6th Prize Rs.50/-
0101 1916 3715 5602 6812 7527 8972
0131 1918 3921 5706 6821 7927 8997
0182 1936 4101 5811 6825 8028 9106
0406 1981 4177 5820 6826 8159 9293
0425 2046 4183 5874 7016 8190 9520
0932 2148 4279 6102 7062 8324 9635
0966 2463 4326 6124 7075 8441 9698
1022 2478 4543 6153 7077 8523 9704
1125 2580 4824 6370 7109 8592 9771
1250 2637 4931 6379 7176 8666 9834
1441 2817 4958 6516 7211 8752
1678 3123 5051 6654 7345 8852
1737 3174 5351 6679 7401 8856
1754 3443 5556 6699 7405 8865
1889 3687 5563 6757 7479 8899

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:18/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 975743
2nd Prize Rs.7000/- 21317
3rd Prize Rs.3500/-
13716 28044 32548 33739 35127
44992 52648 56717 59960 92205
4th Prize Rs.200/-
0151 0524 2339 2524 3677 5228 5313
6118 6934 7067
5th Prize Rs.100/-
0684 0808 4261 4390 5618 7698 8217
8891 9241 9729
6th Prize Rs.50/-
0023 1434 3241 4023 5686 7315 8815
0149 1584 3259 4093 5749 7392 9038
0339 1848 3304 4148 5883 7437 9074
0372 1983 3419 4320 5924 7629 9186
0414 2038 3480 4385 5943 7801 9207
0494 2252 3584 4533 5995 7935 9270
0598 2541 3617 4787 6348 8019 9344
0656 2557 3710 5089 6447 8257 9348
0846 2649 3715 5302 6657 8289 9508
0935 2915 3771 5318 6757 8292 9524
1116 2960 3775 5320 6844 8419
1178 3016 3834 5364 6968 8452
1335 3022 3890 5397 7129 8671
1356 3079 3976 5429 7176 8714
1411 3117 3986 5512 7292 8758

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 128497
2nd Prize Rs.7000/- 62992
3rd Prize Rs.3500/-
02275 11735 21676 55165 57687
59083 63559 72797 83855 89974
4th Prize Rs.200/-
0156 1519 2190 2247 3342 6470 8582
9016 9181 9761
5th Prize Rs.100/-
0154 1810 1929 2631 4283 5005 5906
6010 9334 9792
6th Prize Rs.50/-
0013 1615 3127 4555 6423 7416 8824
0018 1655 3213 4615 6655 7608 8957
0211 1713 3461 4651 6886 7633 8973
0244 1763 3775 4668 6910 7688 8986
0246 1918 3976 4779 6943 7778 9206
0263 2010 4021 4930 6955 7826 9634
0334 2115 4023 5131 7021 7882 9669
0410 2194 4131 5272 7090 8038 9706
0741 2230 4153 5511 7097 8282 9790
0943 2306 4185 5608 7131 8312 9958
1001 2685 4210 5819 7133 8352
1046 2802 4227 5880 7151 8499
1125 3025 4291 5887 7234 8580
1211 3029 4335 5948 7250 8700
1430 3049 4459 6371 7297 8722

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:18/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 385239
2nd Prize Rs.7000/- 57468
3rd Prize Rs.3500/-
07832 25072 25851 28536 37020
37028 61172 73615 74389 82829
4th Prize Rs.200/-
1672 2297 2846 3478 3889 4612 5801
6302 7147 9378
5th Prize Rs.100/-
1583 1700 2813 3327 3622 6730 7377
7489 7491 7615
6th Prize Rs.50/-
0118 2146 3309 4866 6124 7933 9142
0141 2201 3385 4929 6266 8182 9206
0203 2238 3420 4945 6347 8299 9292
0334 2258 3494 4946 6661 8374 9295
0468 2264 3732 5084 6693 8379 9577
0488 2311 3800 5103 6695 8488 9666
0583 2423 3842 5273 6903 8506 9706
0786 2452 4056 5376 6930 8520 9819
1462 2543 4134 5564 7017 8620 9829
1481 2809 4210 5597 7139 8710 9876
1661 3069 4291 5661 7180 8741
1947 3096 4326 5673 7348 8878
2010 3169 4420 5721 7436 8906
2067 3220 4449 5965 7546 9124
2069 3302 4482 6062 7660 9139

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 534126
2nd Prize Rs.7000/- 09932
3rd Prize Rs.3500/-
11617 16776 18738 28682 36047
45262 47032 56518 56607 72179
4th Prize Rs.200/-
0570 2280 4022 4291 4503 5186 5840
6092 6592 9208
5th Prize Rs.100/-
1351 1663 2053 2975 3167 3841 5009
5441 5574 9757
6th Prize Rs.50/-
0276 1682 3516 4792 5894 7349 8853
0285 1880 3595 4826 5895 7367 8880
0292 2063 3722 4955 5920 7385 8917
0295 2189 3801 5087 6017 7524 8966
0321 2196 3930 5117 6329 7766 9365
0526 2270 4054 5171 6483 7776 9418
0540 2310 4081 5393 6517 8025 9552
0554 2405 4082 5401 6528 8068 9691
0698 2703 4169 5465 6657 8096 9693
0706 2765 4188 5469 6738 8114 9997
0812 2820 4336 5501 6808 8245
0965 2933 4371 5708 6822 8295
1250 3401 4406 5827 6957 8357
1323 3415 4460 5850 7247 8379
1642 3481 4576 5880 7345 8728

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:18/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 488129
2nd Prize Rs.7000/- 76917
3rd Prize Rs.3500/-
21303 25216 50929 51056 61817
63334 72518 79556 80746 89727
4th Prize Rs.200/-
0698 0898 1244 3212 4189 4282 4352
4367 8374 9516
5th Prize Rs.100/-
1276 1792 3732 3740 3811 4677 5178
7603 8800 9838
6th Prize Rs.50/-
0097 1934 2798 4384 5565 7137 8909
0155 1971 2806 4423 5651 7228 9013
0462 2043 2993 4463 6065 7245 9048
0905 2083 3039 4637 6073 7516 9057
0906 2085 3307 4672 6120 7759 9140
0941 2117 3385 4819 6164 7925 9422
1161 2210 3399 4963 6223 7960 9447
1196 2213 3445 5094 6383 7986 9448
1524 2258 3557 5158 6472 8063 9615
1526 2452 3668 5171 6625 8072 9947
1553 2498 3750 5295 6719 8125
1651 2519 3822 5393 6773 8158
1663 2687 4166 5413 6776 8169
1668 2689 4274 5485 6862 8376
1856 2796 4305 5537 6872 8792

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 726886
2nd Prize Rs.7000/- 46234
3rd Prize Rs.3500/-
03815 03911 17663 52664 57372
59673 66675 68925 91694 97221
4th Prize Rs.200/-
1341 2000 2239 3211 3683 3685 4353
4872 6687 9756
5th Prize Rs.100/-
0053 0311 1327 1890 1968 2718 7483
7495 9003 9181
6th Prize Rs.50/-
0021 1342 3228 5184 6719 8319 9105
0137 1368 3337 5260 6767 8427 9373
0158 1719 3427 5437 7204 8431 9487
0351 1728 3552 5689 7227 8477 9534
0366 1987 3833 5748 7299 8594 9576
0498 2069 3835 5753 7749 8693 9631
0621 2219 3872 5835 7895 8741 9633
0811 2372 4222 5943 8013 8751 9855
0871 2478 4255 6167 8025 8769 9884
0874 2710 4347 6435 8032 8852 9941
1012 2739 4601 6479 8077 8871
1019 2784 4634 6513 8128 8875
1045 2814 4800 6601 8184 8891
1308 2838 4823 6660 8236 8959
1330 2939 5156 6670 8271 9030

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:18/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 252242
2nd Prize Rs.7000/- 74632
3rd Prize Rs.3500/-
03317 06939 12247 31750 33474
55178 73087 80171 83580 89664
4th Prize Rs.200/-
0723 1735 2384 3407 5553 6055 6745
7814 8029 9939
5th Prize Rs.100/-
0733 1073 1135 2739 2742 4427 4638
5485 6618 8156
6th Prize Rs.50/-
0040 1131 2978 4552 6104 7684 9049
0195 1236 3037 4607 6267 7711 9053
0209 1316 3050 4627 6533 7883 9110
0328 1374 3070 4694 6560 7980 9159
0398 1398 3093 4893 6659 8054 9259
0456 1474 3137 5066 6803 8079 9393
0554 1477 3184 5185 6881 8254 9636
0590 1639 3406 5377 7048 8268 9672
0592 1721 3512 5393 7062 8319 9785
0632 1793 3654 5433 7216 8627 9869
0851 1860 3681 5827 7295 8746
0868 2244 4085 5838 7327 8765
0918 2486 4098 5862 7483 8973
0938 2545 4261 5910 7490 9004
1051 2909 4408 6032 7654 9017

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 174728
2nd Prize Rs.7000/- 43991
3rd Prize Rs.3500/-
13395 17715 27593 27708 31309
33908 44641 56749 73750 82133
4th Prize Rs.200/-
0320 0952 1438 2108 2628 3310 4344
4554 4757 5203
5th Prize Rs.100/-
0951 2467 2580 4135 4748 5791 6077
6349 9072 9951
6th Prize Rs.50/-
0126 1398 3013 5006 6744 7773 8905
0190 1504 3026 5250 6787 7847 8957
0237 1649 3180 5284 6818 7974 9141
0297 1684 3278 5288 6853 7997 9264
0300 1960 3441 5665 6915 8029 9316
0374 2171 3534 5828 6919 8299 9452
0427 2190 3573 5992 6969 8497 9510
0469 2270 3794 6081 7091 8597 9538
0569 2295 3883 6200 7141 8605 9589
0634 2374 3984 6202 7246 8609 9980
0661 2433 4298 6213 7297 8625
0744 2586 4427 6343 7467 8699
0864 2601 4812 6348 7487 8727
0903 2706 4884 6443 7645 8820
1093 2833 4910 6528 7673 8885

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:18/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 863680
2nd Prize Rs.7000/- 52819
3rd Prize Rs.3500/-
17614 28716 39923 41403 41809
52530 63328 74746 85302 96204
4th Prize Rs.200/-
1204 1228 1863 3739 4563 5309 5991
6272 6450 8461
5th Prize Rs.100/-
1104 1273 2171 2429 2881 4630 4938
6710 6887 7920
6th Prize Rs.50/-
0111 1658 3575 4836 6418 7592 9328
0150 1680 3577 4976 6636 7744 9335
0174 1824 3630 5149 6804 7866 9340
0286 1829 3754 5152 6820 7915 9420
0314 1847 3774 5188 6825 7916 9529
0345 2091 3813 5239 6856 8147 9659
0347 2301 4229 5317 6971 8269 9706
0390 2544 4301 5546 6974 8282 9747
0640 2580 4303 5606 7003 8347 9799
0653 2928 4321 5614 7094 8399 9914
0975 3118 4441 5616 7155 8452
1134 3123 4504 5680 7160 8465
1326 3139 4534 5786 7488 9032
1465 3232 4678 5816 7497 9166
1622 3557 4815 5847 7553 9316

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 351545
2nd Prize Rs.7000/- 95426
3rd Prize Rs.3500/-
16664 27311 38417 38941 49601
51739 62859 73190 84811 95974
4th Prize Rs.200/-
0283 0825 2141 4831 5960 6638 7544
7709 7821 8676
5th Prize Rs.100/-
0371 0395 1722 2620 3433 5349 5957
7567 7988 8791
6th Prize Rs.50/-
0111 1391 2726 4810 6212 7666 8759
0175 1446 2957 5181 6230 7705 8789
0335 1546 3083 5195 6233 7833 9251
0421 1682 3185 5223 6281 7865 9345
0498 1749 3208 5249 6380 7963 9359
0620 1821 3241 5411 6431 7995 9477
0754 1930 3546 5425 6489 8174 9557
0826 1961 3943 5460 6498 8232 9565
0875 2058 4393 5598 6574 8307 9697
0951 2174 4413 5689 6784 8373 9893
0988 2540 4498 5931 7035 8393
1061 2544 4499 6011 7228 8451
1292 2606 4555 6065 7366 8483
1337 2617 4696 6129 7449 8585
1380 2684 4782 6134 7589 8592

## సమ్మర్ కానుకగా సూపర్‌స్టార్ మూవీ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో టాలీవుడ్ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న భారీ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.. ఈచిత్రంలో మహేష్‌బాబు సరసన పూజాహెగ్డే నటిస్తోంది.. మహేష్‌బాబు, త్రివిక్రమ్‌ల హ్యాట్రిక్ మూవీగా రూపొందనుంది.. ఈచిత్రానికి సంబంధించి పూర్వ నిర్మాణ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం



కానుంది.. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సంబంధించిన ఒక వార్త అభిమానుల్లో ఆనందోత్సాహం కల్గించింది.. చిత్రం విడుదల తేదీ వచ్చే ఏడాది ఏప్రిల్ 28 అని తెలిపారు. వేసవి కానుకగా ఈచిత్రం అభిమానుల చెంతకు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. దీనికి సంబంధించిన ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. మహేష్‌బాబుకు ఇది 28వ చిత్రం కావటం , చిత్రం విడుదల తేదీని కూడ 28తేదీ కావటం ఈ వార్త విశేష ప్రాధాన్యత సంతరించుకుంది.. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా, కళాదర్శకుడిగా ఎఎస్ ప్రకాష్, ఛాయాగ్రహకుడిగా పిఎస్ వినోద్, తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన ఆసక్తికరమైన అంశాలు, మరిన్ని వివరాలు త్వరలో ప్రకటిస్తామని చిత్ర నిర్మాత ఎస్.రాధాకృష్ణ తెలిపారు.

## మాస్‌మహారాజా 'ధమాకా' ఫస్ట్ సింగిల్

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ధమాకా.. టైటిల్ ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. దర్శకుడు త్రినాధరావు నక్కినతో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం ఇండ్రస్ట్రీలో చాలా క్యూరియాసిటీని రేకెత్తించింది.. ఆ తర్వాత విడుదలైన రవితేజ, శ్రీలీల ఇద్దరిఫస్ట్‌లుక్ ఆసక్తిని మరింత పెంచింది.. కాగా గురువారం ఈచిత్రంలోని



మొదటి సింగిల్ జింతాక్.. లిరికల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది.. మంచి చార్ట్‌బస్టర్‌గా సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఒక సామూహిక జానపద, నృత్యరీతితో ముందుకు వచ్చారు.. బీట్స్ అన్నీ సరికొత్తగా పెప్పీగా ఉన్నాయి.. బాణీలు కంపోజ్ చేయటంతోపాటు బీమ్స్ సిసిరోలియో పాటకు గాత్రాన్ని కూడ అందించారు.. ఈ రకమైన పాటలకు ప్రైమ్ చాయిస్ అయిన మంగ్లీ కూడ గొంతుకలిపారు.. గాయకులు ఇద్దరూ తమ చురుకైన గానంతో పాటకు ఎనర్జీ చేకూర్చారు.. రవితేజ, శ్రీలీల మాస్ డ్యాన్స్‌లు ఈ పాటకు పెద్ద ఆకర్షణగా నిలిచాయి.. మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే పర్ఫెక్ట్ ఫోక్ సాంగ్ అనటంతో సందేహం లేదు.. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేకన అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' బెస్ట్ మూవీ

నైట్రో స్టార్ సుధీర్‌బాబు, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ప్రేమకథగా వస్తున్న చిత్రం 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి'.. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈచిత్రంలో సుధీర్‌బాబుకు జోడీగా డాజ్లింగ్ బ్యూటీ కృతిశెట్టి కన్పించనుంది.. నిర్మాతలు బి.మహేంద్రబాబు, కిరణ్ బళ్లపల్లి బెంచ్‌మార్క్ స్టూడియోస్ పతాకంపై మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గాజులపల్లె సుధీర్‌బాబు సమర్పిస్తున్నారు ఈచిత్రం నుంచి మీరే హీరో లాగ... పాటను మీడియా సమావేశంలో విడుదల చేశారు.. దర్శకుడు హనురాఘవపూడి సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. సుధీర్‌బాబు మాట్లాడుతూ, మీడియా సమక్షంలో పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ పాటను ప్రెస్,మీడియాకు డెడికేట్ చేస్తున్నామన్నారు. ఇంద్రగంటి గారు కథకు న్యాయం చేసే దర్శకుడని, ఆయనతో వర్క్‌చేయటం ఆనందంగా ఉందన్నారు. కృతి ఇందులో అద్భుతమై పాత్ర చేసిందన్నారు.



ఈ సినిమాతో ఆమె బాలీవుడ్‌లో స్థిరపడిపోతుందన్నారు. విందాగారితో పనిచేయటం ఇది నాలుగో సినిమా అన్నారు. వివేక్‌సాగర్ మంచి సంగీతం అందించారని అన్నారు.. నిర్మాతలు మహేంద్ర బాబు, సుధీర్ బాబు, కిరణ్‌కి ఇది పర్ఫెక్ట్ లాంచ్ అన్నారు. సినిమా చాలా రిచ్‌గా వచ్చిందని, మహేష్‌బాబు సిఇమా ఎంత రిచ్‌గా ఉంటుందో ఈ సినిమాలో కూడ అంతే రిచ్‌నెస్ ఉంటుందన్నారు. సిరివెన్నెల సీతారామశాస్త్రిగారి పాటలంటే ఇష్టమని, ఆయన్ని మనం మిస్ కాకూడదు అలా మిస్ కాకుండా చూసుకునే బాధ్యత రామజోగయ్యశాస్త్రిగారిపై ఉందన్నారు. హనురాఘవపూడిగారు ఇష్టమైన దర్శకుడు అన్నారు. సెప్టెంబర్ 15న చిత్రం విడుదల అవుతుందన్నారు.. ఇంద్రగంటిగారి బెస్ట్‌మూవీ అన్నారు. ప్రేమకథతోపాటు అద్భుతమైన ఫ్యామిలీ డ్రామా ఉంటుందన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇంద్రగంటి మోహన్‌కృష్ణ, దర్శకుడు హను రాఘవపూడి, కృతిశెట్టి, సమర్పకుడు గాజులపల్లె సుధీర్‌బాబు, రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు వివేక్ సాగర్, డిఒపి పీజి విందా, ఆర్ట్ డైరెక్టర్ సాహి సురేష్ మాట్లాడారు.

## 'కింగ్' నాగ్ 'ది ఘోస్ట్' ప్రోమో

'కింగ్' అక్కినేని నాగార్జున నటించిన తాజా చిత్రం 'ది ఘోస్ట్'.. ఈచిత్రంలో నాగార్జున పట్టుకున్న కత్తి గురించి ఇండ్రఈస్టలో చర్చలు జరుగుతున్నాయి.. చాలా పదునైన ఆ ఆయుధం యాక్షన్ సన్నివేశాల్లో నాగ్ ఉపయోగించిన తీరు ఆకట్టుకుంది.. ఇపుడు ఆ తమహాగానే గురించి ది ఘోస్ట్ మేకర్స్ అసలు అది ఎలా తయారు చేయబడిందో వెల్లడించటానికి తాజాగా ప్రోమోతో ముందుకు



వచ్చారు.. ప్రోమో ఎలా ఉందంటే.... దర్శకుడు ప్రవీణ్‌సత్తారు తొలిసారిగా ఇలాంటి కథతో నాగార్జుని ఇంటర్ పోల్ ఆఫీసర్‌గా చూపించబోతున్నారు. ప్రోమో.. వాస్తవానికి నాగార్జున కోసం వచ్చే అండర్ వరల్డ్ గురించి ఎవరోహెచ్చరించటంతో ప్రారంభం అవుతుంది.. రానీ అంటూ నాగార్జున నడుచుకుంటూ వచ్చి 'రెడ్ నోటీసు' అనే ఫైట్‌ను చూస్తారు.. అందులో అండర్ వరల్డ్‌కు సంబంధించిన అన్ని రహస్యాలు స్పష్టంగా ఉన్నాయి.. అపుడు నాగార్జున ఒక భారీ పెట్టెను తెరిచారు.. అక్కడ ఆయన తమహాగానే అనే ఈ ముడి ఉక్కును కనుగొంటారు. ఎర్రగా కాల్చి దానితో పదునైన కత్తిని తయారుచేస్తారు. కత్తిరాజు చేతిలో గర్వంగా ఉంది.. అని ప్రోమోలోని కోట్ చూపుతుంది.. నాగ్ ఆ కత్తితో కొట్టగానే ఓ వస్తువు రెండు ముక్కలుగా కట్ అవుతుంది. అది కత్తి పదును అది చూపుతుంది.. ప్రోమో అంతా నాగార్జున అదే జోరు కొనసాగించటంతో తమహాగానే కత్తి ప్రాముఖ్యత ప్రోమో ద్వారా వెల్లడైంది.. ప్రోమోలో ఉపయోగించిన భరత్ సౌరభ్ బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంది.. వచ్చేవారం విడుదల కానున్న ట్రైలర్‌లో మరిన్ని యాక్షన్‌లను చూస్తారని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ అని తెలిపారు.. సోనాల్ చౌహాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో గుల్ పనాగ్ , అనిఖా సురేంద్రన్ కూడ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. నారాయణ్‌దాస్ నారంగ్, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు, శరత్ మరార్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటంటైన్‌మెంట్ బ్యానర్లపై భారీ ఎత్తున చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మార్క్ కెరాబిన్ సంగీతం అందిస్తున్నారు.. దసరా కానుకంగా అక్టోబర్ 5న థియేటర్లలో ఈచిత్రం ప్రేక్షకులకు చేరువ కానుంది..



## 17 మిలియన్ ఫ్యామిలీ

'రౌడీహీరో' విజయ్ దేవరకొండ.. అర్జున్‌రెడ్డి చిత్రం తర్వాత యూత్‌లో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నారాయన. ఇపుడు ఆయన సోషల్‌మీడియాలో మరింత స్థాయిలో తన ఫాలోయింగ్‌ను సొంతంచేసుకున్నారు.. అయితే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకపుడు మన తెలుగు హీరోలు నుంచి తానే హయ్యస్ట్ ఫాలోవర్స్ కలిగిన హీరోగా ఉండగా, ఇపుడు అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తనకు ఓవర్ టేక్ చేశారు.. అయినా కూడ ఫాలోవర్స్ హవా అంతకంతకూ పెరుగుతోంది.. తాజాగా విజయ్ ఇన్‌స్టాగ్రామ్‌లో మైల్‌స్టోన్ 17 మిలియన్ ఫాలోవర్స్‌కు చేరుకున్నారు..దీంతో అయితే మన టాలీవుడ్‌లో 17 మిలియన్‌కు పైగా ఫాలోవర్లు కలిగిన మరో స్టార్ హీరోగా నిలిచాడు.. ఇక ప్రస్తుతం ఆయన నటించిన లైగర్.. ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.. ఈచిత్రం 25న రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఫ్యాన్స్‌కు అందాల విందు

మిల్కీ బ్యూటీ తమన్నా..ప్రస్తుతం తన కెరేర్‌ను విజయవంతంగా కొనసాగిస్తోంది. ఒకవైపు సినిమాలు చేస్తూ మరోవైపు హాట్ ఫొటోషూట్స్ చేస్తోంది.. తాజాగా నిర్మానుష్యంగా ఉన్న స్టేడియంలో కూర్చొని అందాల విందును అభిమానులకు వడ్డించింది.. ఎవరూ లేని స్టేడియంలో



ఏం చేస్తుందా అంటూమరోవైపు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.. ఏదైనా ఫొటో షూట్ కోసం అమ్మడు వెళ్లి ఉంటుందని, ఏదెలా ఉన్నా క్లీవేజ్ షోతో అదరగొట్టిందనే కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే మిల్కీబ్యూటీ ఒకవైపు సినిమాలు, మరోవైపు వెబ్‌సిరీస్‌లు చేస్తూ బిజీగా కన్పిస్తోంది.

## ఫిల్మ్ ఛాంబర్ చర్చలు



ఇపుడు తెలుగు ఇండస్ట్రీలో షూటింగ్‌లు నిలిచిపోవటం, పరిశ్రమకు చెందిన పలు సమస్యల పరిష్కార కోసం ఫిల్మ్ ఛాంబర్ చర్చలు జరుపుతోంది.. తాజాగా ఫిల్మ్‌ఛాంబర్ మీడియా సమా వేశంలో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కీలక వ్యాఖ్యలు చేశారు.. ఆగస్టు 1 నుంచి షూటింగ్‌లు ఆపేసి కమిటీలు వేసుకున్నామని, నిర్మాతలుగా మేంకొన్ని నిర్ణయాలు తీసుకున్నామని, 8 వారాల తర్వాత ఓటిటిలోకి సినిమా ఇవ్వాలని, టికెట్ రేట్లు గురించినిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.. థియేటర్లు, మల్టీప్లెక్సులతో టికెట్ ధరల విషయం, సినిమాలో ఎందుకు వృధా ఖర్చు అవుతుందని, మాట్లాడుకున్న విషయాన్ని వెల్లడించారు.. 3,4 రోజుల్లో ఫైనల్ మీటింగులు ఉన్నాయని అవి అయ్యాక ఫైనల్ అవుతుందన్నారు. దిల్‌రాజు చేసిన వ్యాఖ్యలు ఇపుడు చర్చకు దారితీస్తున్నాయి.

## మెగాస్టార్ 'గాడ్ ఫాదర్' డిటైల్స్

గాడ్‌ఫాదర్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో మెగాస్టార్ చిరంజీవి రఫ్‌అండ్ స్టయిలిష్ లుక్‌తో ఆశ్చర్యపరిచారు. ఆ పాత్రను పరిచయం చేయటానికి ఉద్దేశించిన చిత్రం గ్లింప్స్ కూడ అద్భుమతైన స్పందనను పొందింది.. ఇంకా అద్భుతమైన అప్‌డేట్ చూడాలంటే మరోమూడు రోజులు ఆగాల్సిందే. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 21న సినిమా టీజర్ విడుదల కానుంది.. ఇక గురువారం విడుదల చేసిన పోస్టర్‌లో చిరంజీవి సీరియస్‌గా కన్పిస్తున్నారు.. తను బ్లాక్ షేడ్స్‌తో



కన్పిస్తున్నారు. బ్యాగ్రౌండ్‌లో సిటీ యొక్క రాత్రి దృశ్యం కన్పిస్తోంది.. చాలా కాలం తర్వాత చిరంజీవి తన కెరీర్‌లో రఫ్ అండ్ స్టైయిలిష్ లుక్‌లో కన్పించటం ఇదే తొలిసారి.. గాడ్ ఫాదర్ భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. ఈచిత్రానికి మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్‌బి చౌదరి,, ఎన్‌వి ప్రసాద్ నిర్మిస్తున్నారు. కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు. బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. నయనతార కీలకపాత్రలో నటిస్తోంది.. పూరి జగన్నాథ్ , సత్యదేవ్ అతిథి పాత్రల్లో మెప్పించనున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది దసరా సందర్భంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'జిన్నా' టీజర్ రిలీజ్ డేట్



డైనమిక్ స్టార్ విష్ణు మంచు తాజా చిత్రం జిన్నా.. టీజర్‌ను ఆగస్టు 25న విడుదల చేయటానికి రంగం సిద్ధమవుతోంది.. తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో ఈ టీజర్ విడుదల కాబోతోంది.. బాలీవుడ్ స్టార్‌భామ సన్నీలియోన్ ఈచిత్రంలో ఫుల్‌లెంగ్త్ రోల్ చేస్తోంది. ఇటీవల విడుదల చేసిన సన్నీలియోన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు సోషల్‌మీడియాలో సూపర్ స్పందన వచ్చింది. సూర్య దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కోన వెంకట్ అందించారు.. ఈచిత్రంలో హీరో విష్ణు మంచు సరసన సన్నీలియోన్, తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన మరో హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ నటిస్తున్నారు..ఈచిత్రానిన అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోది.. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అనూప్‌రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.


## నటుడిగా నాకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది: మధు నంబియార్

ఇటీవల విడుదలై మంచి హిట్ టాక్ తెచ్చుకున్నసినిమా సీతారామ్.. ఈచిత్రంలోని నటులకుమంచి గుర్తింపు తెచ్చిపెట్టిందీ చిత్రం.. ఈ అంశంపైనే ఆనందాన్ని వ్యక్తంచేస్తూ ఇలాంటి సినిమాలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా మంచి పాత్రను పోషించటం తనకెంతో సంతృప్తి నిచ్చిందని క్యారెక్టర్ నటుడు మధు నంబియార్ అన్నారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేసి వచ్చి నటుడిగా మారిన



తనకు సీతారామంలో ఇంటరాగేషన్ ఆఫీసర్ వంటి పాత్ర లభించటం, చిన్న పాత్ర అయినా రష్మిక, సుమంత్ కాంబినేషన్‌లో చేరిన కీలక సన్నివేశం కావటంతో ఆ క్యారెక్టర్ గురించి బంధువులు, స్నేహితులు, సన్ని హితులే కాక చిత్ర పరిశ్రమకు చెందిన వారుకూడ ప్రశంసిస్తూ తనకు ఓ కొత్త ఎనర్జీని ఇస్తున్నారన్నారు.. ఈసందర్భం గా తనకు మంచి పాత్ర నిచ్చి ప్రోత్స హించిన నిర్మాతలు అశ్వినీదత్, స్వప్న దత్, ప్రియాంక దత్‌లకు, దర్శకుడు హను రాఘవపూడికికి, రవితేజ గార్లకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఇప్పటికే 20 చిత్రాల్లో చేశానని, ప్రస్తుతం విజయ్ దేవరకొండ, సమంత ఖుషీ చిత్రంలో నూ, బసవ రామ తారకం ఆర్ట్స్ పతా కంపై వస్తున్న నందమూరి చైతన్య కృష్ణ చిత్రంలోనూ, మరో మూడు సినిమాల్లోనూ, ఒక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రంలోనూ, ఓ వెబ్‌సిరీస్‌లో మంచి పాత్రలు చేస్తున్నట్టు తెలి పారు. ప్రధాన చిత్రాలతోపాటు ఓటిటి సినిమాలు, వెబ్‌సిరీస్‌లు జోరుగా సాగుతున్న ప్రస్తుతం తరుణం తనవంటి ఎందరో నటీనటులకు వరంగా మారిందన్నారు. విరివిగా అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.

## 'నా వెంట పడుతున్న చిన్నవాడెవడమ్మా'



జివిఆర్ ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై తేజ్ కూరపాటి, అఖిల ఆకర్షణ జంటగా రూపొందుతున్నచిత్రం నా వెంట పడుతున్న చిన్నవాడెవడమ్మా.. వెంకట్ పందెల దర్శకత్వం వహిస్తున్నారు. ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారథ్యం వహిస్తున్నారు. ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన పాటలకు విశేష స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈచిత్రం సెప్టెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఇండస్ట్రీ కళకళలాడుతోందన్నారు.. మంచి కంటెంట్ ఉన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.. ఈచిత్రాన్ని మంచి కాన్సెప్ట్‌తో పల్లెటూరి నేపథ్యంలో సాగే చక్కటి ప్రేమకథలో యూత్‌కు కావాల్సిన వినోదాన్ని మిక్స్ చేసి తెరకెక్కించటం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాతలు ముల్లేటి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల ప్రసంగించారు.

# కిట్టయ్య ఒదిగిన అందమైన నగలు



శ్రీకృష్ణుడు నగల రూపంలో! బాలుడిగా, వేణువూదుతూ, రాధతో జతగా.. ఇలా ఎన్నో రూపాల్లో నగల్లోకి కిట్టయ్య ఒదిగిపోయాడు. మీకు నచ్చిన తీరులో బంధించుకోవడమే తరువాయి!

















# పరిపూర్ణ ప్రేమతత్త్వమే శ్రీకృష్ణ తత్త్వం

**తియ్యని మత్తున ముంచిన మురళీలోలుడు !**
**మాయిని దూరము చేసిన గీతాచార్యుడు !**
**కనుకనే అతని కథ తరములు నిలిచే కదా!**
**తలచిని వారి ఎద తరగని మధురసుధ'**



కృష్ణ తత్వాన్ని మామూలు మాటలతో ఆవిష్కరుఇంపజేసిన సిరివెన్నెల సీతారామశాస్త్రి కవితాత్మక హృదయమిది. శ్రీ కృష్ణుడు కర్మయోగి, జ్ఞానయోగి, ఒకదానిని తక్కిన రెండింటితో సమన్వయ చేస్తే, తన అవతార సందేశాన్ని లోకానికి అందించిన జ్ఞా న మూర్తి. శ్రీ కృష్ణుడి అవతార తత్త్వంలో సమున్నతమైన విలువలు అడుగు డుగునా కనిపిస్తాయి. అందుకే శ్రీ కృష్ణావతారం సార్వ జనీనకమై, సత్య ప్రామాణికమై, పరిపూర్ణావతారంగా నిలిచి పోయింది. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి శ్రీ కృష్ణుడు. ప్రతి క్షణం ధర్మానికి అండగా ఉంటూ ధర్మాన్ని గెలిపించేడు. శరణాగతవత్సలుడు అయ్యేడు. ప్రేమైక మూర్తిగా నిలిచేడు. అందుకే యుగయుగాల పాటు శ్రీ కృష్ణుని కథ నిలిచిపోయింది. పూజలు అందుకుంటోంది. శ్రీకృష్ణుని జన్మదినాన్నే కృష్ణాష్టమిగా/ జన్మాష్టమిగా మనం జరుపుకుంటున్నాం. శ్రీ ముఖ నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమీ రోహిణీ నక్షత్రంలో దేవకీ వసుదేవుల అష్టమ గర్భాన, చెరసాలలో అర్థరాత్రి శ్రీకృష్ణ జననం జరిగింది. చెరసాల అంటే చీకటి ప్రదేశం. మనిషి చుట్టూ ఆవరించి ఉన్న అజ్ఞా నానికి ప్రతీకయింది. ఇక అష్టమ గర్భం, అష్టమి తిథి. అష్టమ సంఖ్య అనేది అష్టాంగా యోగాన చివరిదైన సమాధి స్థితి. సాధకుడు ఈ స్థితిలోనే భగవత్ సాక్షాత్కారాన్ని పొందుతాడు. శ్రీ కృష్ణ జననమే యిక్కడ జగవత్ సాక్షాత్కారం. శ్రీ కృష్ణుని జననం తర్వాతే వసుదేవునికి సంకెళ్లు విడిపోయేయి. చీరలను దోచుకునే గోపికల దేహ చింతలను తీర్చేడు. చీరలిచ్చి నిండు సభలో ద్రౌపది గౌరవాన్ని కాపాడిన లీలా మానషదారి శ్రీ క్రిష్ణుడు. గోపాలుడనగా గోవులను పాలించిన వాడు. గోసంరక్షకుడు అని అర్థం. ఇక్కడ గోవులు అంటే జీవులు. జీవుల సంరక్షకుడే శ్రీ కృష్ణుడు. విషయ వాసనలతో, యిష్టం వచ్చిన రీతిన ప్రవర్తించే ఇంద్రియాలను కాస్తూ, సరైన మార్గంలో జీవులను నడిపించే సంరక్షకుడు గోపాలుడు. కృతయుగంలో ఋషులు, త్రేతా యుగంలో వానరులే, ద్వాపరంలో గోపికలు కృతయుగంలో ఋషులకు దర్శన భాగ్యమే కలిగింది. త్రేతా యుగంలో వానరులకు సంభాషణా భాగ్యం కూడా కలిగింది. ద్వాపర యుగంలో దర్శన, స్పర్శన, సంభాషణా భాగ్యాలను పొందిన ధన్యజీవులు గోపికలు. విశ్వం సర్వం విష్ణు మయం అని విశ్వసిఆంచి, సర్వత్రా భగవంతుని లీలా విభూతిని దర్శించడమే కర్తవ్యమని నిరూపించేరు గోపికలు. శ్రీ కృష్ణుడు దొంగిలించినది వెన్నను కాదు గోపికల హృదయాలలోని పవిత్రమైన ప్రేమను గోపికలు మధించినది పెరుగను కాదు. వాళ్ల మనుసులను క్రిష్ట నామస్మరణతో మధించేరు. ఫలితంగా గోపికలకు భగవదనుగ్రహం అనే వెన్న దక్కింది. జీవుల భౌతిక ఆవరణలను ఛేదించి, అశాశ్వతమైన రాగ ద్వేషాలలో చిక్కుకున్న జీవులకు ముక్తిని ప్రసాదించడమే పాలు/ పెరుగు కుండలను పగులగొట్టడం. పెరుగుతో తడుపుకున్న పాదముద్రల ఆధారంగానే కృష్ణుణ్ణి గోపికలు పట్టుకో గలిగేరు. అంటే భగవంతుని పాదాలు పట్టుకుంటే భగవదనుగ్రహం తప్పక దొరుకుతుందనేది విశేషార్థం. కృష్ణుణ్ణి రోలుకి యశోద బంధించి నప్పుడు, కట్టిన తాడు రెండు కోసలలో ఒకటి బ్రహ్మ నిష్ట. రెండోది ధర్మ నిష్ట అని చెబుతారు. అమ్మ ప్రేమ పాశానికి, వాత్సల్యానికి తనంత తానుగా కట్టుబడి పోయాడు శ్రీ కృష్ణుడు. కృష్ణుణ్ణి రోలుకి యశోద బంధించినప్పుడు, కట్టిన తాడు రెండు కొసలలో ఒకటి బ్రహ్మ నిష్ట. రెండోది ధర్మ నిష్ట అని చెబుతారు.





అమ్మ ప్రేమ పాశానికి, వాత్సల్యానికి తనంత తానుగా కట్టుబడి పోయేడు శ్రీ కృష్ణుడు. కాళీయ మర్ధనం. మ డుగు సంసారానికి ప్రతీక. కాళీయుడు విషయం వాంఛా పూరితుడైన మానవునికి చిహ్నం. కాళీయుని శిరసుపై శ్రీకృష్ణుడు తాండవం చేయగానే విషమంతా బయటకు వచ్చింది. కాబట్టి సంసారమనే మడుగులో మమకారాలనే లోతైన బురదలో విషయ వాంచలతో కూరుకుపోయే మానవులను ఉద్దరించడమే కాళీయ మర్ధనం. తోవర్ధన గిరిని ఎత్తడం వెనుకా ఓ కథ ఉంది. రామావతారంలో వారిధి కట్టేప్పుడు, ఓ వానరుడు ఓ పర్వతాన్ని, సేతు నిర్మాణ పూర్తైపోతున్న సమయంలో తీసుకువస్తాడు. దాని అవసరం అప్పుడు లేకపోయింది. 'నేనురామకార్యానికి ఉపయోగపడలేకపోయేనని' చాలా బాధపడిపోయింది ఆ పర్వతం. 'వచ్చే అవతారంలో నిన్ను ఉద్ధరిస్తానని' ఆ పర్వతానికి మాట యిస్తాడు శ్రీ రాముడు. ఆ పర్వతమే గోవర్ధన గిరి. నిజమైన హితుడు, స్నేహితుడు భగవంతుడు ఒక్కడే అనే సత్యాన్ని చెప్పేదే కుచేలుని చరిత్ర. ప్రకృతి పరుషుఅల కలయికలను తెలిపే తత్త్వబోధనే రుక్మిణీ కళ్యాణం. రుక్మిణి జీవాత్మ. శ్రీ కృష్ణుడు పరమాత్మ. జీవాత్మ పరమాత్మను చేరాలనే తపనే రుక్మిణీ కళ్యాణం. ఎన్నో లీలలు మహిమలు చేసి అవతార మూర్తిత్వ మహూన్నత తత్త్వాన్ని దాటి చూపడు. గోపాలునిగా గోసేవ చేయడం, రాజసూయ యాగ సమయంలో, ఋత్తిక్కుల పాదాలు కడగటం, తినిన ఆకుల్ని తీయడం, యుద్ధం అయింతర్వాత ప్రతిరోజు, అరు ఝునిని సారధిగి అశ్వాలకు సేవ చేయడం లాంటివి, మానవాకారంలో భగవంతుడు సర్వ జీవులకు సేవచేసే నిమిత్తమై అవతరిస్తాడనే సత్యానికి నిదర్శనాలు. కృష్ణ అనే నామానికి.. 'కృషి తీతి కృష్ణ' కర్ష తీతి కృష్ణ' 'కుష్ తీతి కృష్ణ' అనే 3 రకాలైన వివరణలు ఉన్నాయి. శ్రీ కృష్ణుడు హృదయాలనే భూముల్ని సాగు చేసేవాడు. ఆటపాటలతో సర్వులను ఆకర్షించేవాడు. నిరంతరం ఆనందంగా తానుంటూ, అందరినీ ఆనందపరిచే వాడని అర్థం. కృష్ణావతార ప్రధాన లక్ష్యం ప్రబోధ. సాధు రోణ-దుష్ట శిక్షణ (పరిత్రాణాయ సాధూనాం) భర్త రక్షణ ('అనన్యాశ్చిన్తయన్తోమాం) శరణాగత రక్షణ (సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం) అనే 3 ప్రతినలను అవతార లక్ష్యంగా చేసుకున్నాడు శ్రీ కృష్ణుడు తానాచరించిన తర్వాతే బోధలు చేసేడు. ప్రబోధలు చేసేడు. గీతామృతాన్ని లోకానికి పంచేడు. శ్రీ కృష్ణుడు చేసిన ప్రతి కార్యం వెనుక బలీయుమైన కారణముంటుంది. తార్కికతతో కూడిన తాత్వికత ఉంటుంది.

వేటూరి సుందర రామ్మూర్తిగారు అన్నట్లు 'గీతార్థ సారమిచ్చి గీతలెన్నో మార్చిన/ నీలమై నిఖిలమై కాలమై నిలిచిన/ పోతన్న కైతలన్ని పోత పోసుకున్న/ వరదయ్య గానాల వరదలై పొంగిన' పరిపూర్ణ ప్రేమైక అమృత మూర్తి శ్రీ క్రిష్ణుడు అమదానంత అవతార దీప్తి శ్రీ కృష్ణుడు.

**- రమాప్రసాద్ ఆదిభట్ల**

# జుట్టుకు.. బ్లాక్ జీరా



నల్లని కురులను ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేయడంలో కేశాలది ముఖ్యపాత్ర. మరి అలాంటి కురులు తెల్లబడితే.. కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాంటి వారు నల్లటి జుట్టుకోసం ఈ టిప్స్ పాటిస్తే సరి.

- . ఒకటిన్నర నీటిని తీసుకుని వేడిచేసి.. ఈ నీటిలో ఐదు టీస్పూన్ల టీ ఆకులు, రెండు టీస్పూన్ల నల్లజీలకర్ర వేసి పదిహేను నిమిషాల పాటు సన్నని మంట మీద మరిగించాలి.
- నీళ్ల మరిగాక వడగట్టి నీటిని గిన్నెలో తీసుకుని దానిలో నాలుగు టీ స్పూన్ల కాఫీ పొడి, మూడు టీ స్పూన్ల ఆలోవిరా జెల్ వేసి కలపాలి.
- వీటిలో వడగట్టిన టీ ఆకులు కూడా వేసి పేస్టులా గ్రైండ్ చేసుకోవాలి.
- తలస్నానం చేసిన తరువాత తడి తలమీదే ఈ పేస్టుని మాడు నుంచి చివర్ల వరకు అప్లై చేసి నాలుగు గంటల తరువాత కడిగేయాలి. 5. వారానికి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తెల్ల జుట్టు క్రమంగా నల్లగా మారుతుంది.❑

# నిద్రతో ఒత్తిడి దూరం



మానసిక ఒత్తిడిని జయించి.. ఉత్సాహంగా ఉండా లంటూ రోజూ చక్కగా నిద్రపోవాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. హాయిగా నిద్రపోవడం వల్ల మనసు, మెదడు ప్రశాంతంగా ఉంటాయి. అందువల్ల ఒత్తిడి వంటి మానసిక ఆరోగ్య సమస్యలు తగ్గిపోతాయి.

- రాత్రిపూట ఆలస్యంగా పడుకుని ఉదయాన పొద్దెక్కాక ఆలస్యంగా లేచేవారికన్నా.. రాత్రి త్వరగా పడుకుని తెల్లఆరగానే లేచేవారు ఉత్సాహంగా పనులన్నీ పూర్తిచేసుకుం టారు.
- సరైన నిద్ర మనసు ను శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల ఒత్తిడి దరిచేరదని వైద్యులు సూచిస్తున్నారు.
- ప్రతీరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకేసమయానికి నిద్రలేవడం అలవాటు చేసుకోవాలి. ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవాలి. దీంతో మానసిక, శారీరక సమస్యలు దరిచేంవంటున్నరు పరిశోధకులు. ❑

# చెలి చిట్కా



- ఎండు మిరపకాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా కోయాల్సి వచ్చిన ప్పుడు ముందుగా చేతులకు కొద్దిగా నూనె రాసుకుంటే చేతులు మండవు.
- పుదీనా, కొత్తమీర చట్నీ చేసేటప్పుడు అందులో కొద్దిగా పెరుగు వేస్తే రుచిగా ఉంటుంది. ❑

# చంటాడి ఆరోగ్యానికి..



కొందరు చిన్నారులు ఏడాది నిండుతున్నా తల్లిపాలు తాగుతుంటారు. ఆసమయంలో తల్లికి, పిల్లలకు పోషకాలు పుష్కలంగా అందకపోతే అది ఇరువురి ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపిస్తుంది. ఇటువంటప్పుడు కొన్ని రకాల సలాడ్లు తల్లి తీసుకుంటే, అవి చిన్నారికీ శక్తిని అందిస్తాయంటున్నారు. వైద్యనిపుణులు. వారు సూచిస్తున్న సలాడ్లు ఏంటంటే..

**టొమాటో .....** పీచు, థయామిన్, ఫోలిక్ యాసిడ్, ఎ,సి విటమిన్లు అధికంగా ఉండే టొమాటో ఇరువురి ఆరోగ్యానికి మంచిది. వారానికి మూడు నాలుగు సార్లు ఈ పండ్ల రసాన్ని సలాడ్‌లో కలిపి తీసుకుంటే తద్వారా పిల్లల్లోనూ వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

**నిమ్మ, పుదీనా ..** పండ్ల సలాడ్లు చేసుకునేటప్పుడు వాటిలో కాస్తంత నిమ్మ రసం, చిన్నముక్కలుగా తరిగిన పుదీనా ఆకులు జీర్ణశక్తిని పెంచడమే కాకుండా పోషకాలను అందిస్తాయి. అలాగే నారింజ, కివీ పండ్లను స్మూథీలా తీసుకుంటే తల్లికి వ్యాధి నిరోధక శక్తి పెరిగి, శక్తిని అందిస్తుంది. దీని ద్వారా పిల్లలూ ఆరోగ్యంగా ఉంటారు.

**ద్రాక్ష, కివీ ...** సి విటమిన్, పీచు సమృద్ధిగా ఉండే ద్రాక్షపండు, కివీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇవిత్వరగా జీర్ణమవడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. తల్లి శరీరం లోని జీవక్రియలను సమన్వయం చేసి, కొలెస్ట్రాల్‌ను పెరగనివ్వవు. ఈ సలాడ్ తింటే బిడ్డకు తగినంత శక్తి అందు తుంది. ❑

# బరువు తగ్గాలా..

బరువు తగ్గాలంటే నోరు కట్టేసుకోవడం ఒకటే మార్గం అనుకుంటారు చాలామంది. కానీ ఈ పదార్థాలు తింటే కూడా అది సాధ్యమే అంటున్నారు పోషకాహార నిపుణులు..



అవేంటంటే..

**బ్లాక్ బీన్స్..** వీటిలో బోలెడు పీచు ఉంటుంది. వీటిని తింటే పొట్ట నిండిన భావన కలిగి చాలా సేపటి వరకు ఆకలి వేయదు. ఈ బీన్స్ హానికార ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను అయిదు శాతం తగ్గిస్తాయట.

**మిరియాలు..** వీటిలోని పెపరైన్ అనే పదార్థం కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా అడ్డుకుంటుంది. ఇది శరీరంలోని కొలె స్ట్రాల్, పొట్టా రెండింటినీ తగ్గిస్తుంది.



**బెల్ పెప్పర్..** విటమిన్-సి దండిగా ఉంటుంది. ఇది కొవ్వును కరిగిం చడంలో సాయపడి పిండి పదార్థా లను శక్తిగా మారుస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది.

**పాలకూర..** ఐరన్ అధికంగా ఉండే ఈ ఆకుకూరను గుడ్డుతో కలిపి ఆమ్లెట్‌లా తీసుకుని చూడండి. పోషకాలూ అందుతాయి. బరువూ నియంత్రణలో ఉంటుంది. మరింకేం వీఇని ప్రయత్నించి చూడండి.

**కొబ్బరి నూనె..** దీనిలోని కొవ్వులు బరువును నియంత్రిస్తాయి. ఈ నూనెను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ పెరగదు. ఆరోగ్యమూ బాగుంటుంది. ❑

# సహజ పద్ధతిలో మచ్చలు మాయం



కళ్ల దగ్గర చర్మం పలచగా ఉంటుంది. సూర్యరశ్మిలోని హానికర కిరణాలు కళ్ల దగ్గరి చర్మాన్ని తొందరగా ముడతలు పడేలా చేస్తాయి. అలానే వయసు పెరుగుతున్న కొద్దీ కళ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు ఇబ్బందిగా అనిపిస్తాయి. వాటిని సహజ పద్ధతిలో వీటిని తొలగించి కళ్లను అందంగా మారుకోండిలా..

**బంగాళ దుంప :** కళ్లవాపు తగ్గించడంలో బంగాళదుంప బెస్ట్. దీనిలోని ఎంజైమ్‌లు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి, కళ్ల కింది చర్మాన్ని బిగుతుగా చూస్తాయి. బంగాళదుంపను ముక్కలుగా కోసి, వాటికి పిన్నులు గుచ్చి ఫ్రిజ్‌లో పెట్టాలి. వీటిని కళ్ల మీద పది నిమిషాల పాటు ఉంచాలి. తరువాత నీళ్లతో శుభ్రం చేసుకొని ఐ క్రీమ్ రాసుకోవాలి.

**కీరదోస :** దీనిలో చర్మానికి పోషణనిచ్చి, చర్మాన్ని దృఢంగా మార్చే గుణాలున్నాయి. తాజా కీరదోసను సన్న ముక్కలుగా కోసి కొద్దిసేపు ఫ్రీజ్‌లో ఉంచాలి. వాటిని కళ్ల మీద 10 నిమి షాలు పెట్టుకోవాలి. దాంతో కళ్ల కింది చర్మానికి రక్తప్రసరణ పెరిగి వలయాలు, మచ్చలు మాయమవుతాయి.

**టొమాటో :** వీటిలోని లైకోపిన్ చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. అంతేకాదు కళ్ల కింది నల్లటి వలయాలను తగ్గిస్తుంది. టొమాటో ముక్కలను కళ్లమీద పెట్టుకోవాలి. లేదంటే టొమాటో రసం, కలబంద గుజ్జు సమపాళ్లలో తీసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కళ్ల చుట్టూ రాసుకుంటే తేమ అంది కళ్లు తాజాగా కనిపిస్తాయి.

**చామంతి టీ :** యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలున్న ఈ టీ కళ్ల కింది చర్మానికి సాంత్వ ననిస్తాయి. చామంతి టీ బ్యాగును నీళ్లలో కొద్దిసేపు ఉంచాలి. తరువాత వాటిని ఫ్రిజ్‌లో 30 నిమిషాలు పెట్టాలి. ఈ టీ బ్యాగులను కళ్ల మీద పెట్టుకుంటే కళ్ల దగ్గరి నరాలకు ఉపశమనం లభిస్తుంది.❑



# ఓపెనర్లతోనే మొదటి వన్డేలో టీమిండియా విక్టరీ

## పది వికెట్ల తేడాతో జింబాబ్వే ఓటమి

**హరారే:** జింబాబ్వే రాజధాని హరారేలో ప్రారంభం అయిన మూడు వన్డేలసిరీస్‌లో భారత్ బోణీ అదిరింది. గురువారం జరిగిన తొలి వన్డేలో జింబాబ్వేపై పూర్తిస్థాయిలో ఆధిపత్యం చెలాయించిన టీమిండియా పది వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 40.3 ఓవర్లలో 189 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం లక్ష్యాన్ని భారత్ జట్టు ఓపెనర్లు వుభమన్‌గిల్, శిఖర్‌ధావన్‌లు పూర్తిచేసారు. గిల్ 82 పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. 72 బంతుల్లో పది ఫోర్లు ఒకసిక్స్ బాదాడు. ఇక శిఖర్‌ధావన్ 81 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 113 బంతుల్లో తొమ్మిది ఫోర్లు కూడా చేసాడు. 30.5 ఓవర్లలోనే 192/0 స్కోరుతో జింబాబ్వే లక్ష్యం ఛేదించింది. దాంతో మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో భారత్ ఆధిక్యంలో ఉంటే రెండో వన్డే కూడా హరారేలోనే శనివారం మధ్యాహ్నం 12.45 గంటలకు జరుగుతుంది.

జింబాబ్వే జట్టులో కెప్టెన్ చకబ్వా 35 పరుగులుచేసాడు. 51 బొంతుల్లో నాలుగుఫోర్లు చేసాడు. బ్రాడ్ ఎవాన్స్ 33 పరుగులతో 29 బంతుల్లో మూడుఫోర్లు, ఒకసిక్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. రిచర్డ్ గరవా 42 బంతుల్లో మూడుఫోర్లు ఒకసిక్స్‌తోకలిపి 34 పరుగులుచేసాడు. భారత బౌలర్లు అక్షర్‌పటేల్ 24 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే దీపక్‌చాహర్‌క్ 27 పరుగులతో మూడు వికెట్లుతీసాడు. అలాగే ప్రసిద్‌కృష్ణ కూడా 50 పరుగులతో మూడు వికెట్లు తీయడంతో ఏదశలోను జింబాబ్వే కోలుకోలేకపోయింది. కాని చివరిలో ఎవాన్స్, గరవ జోడి అతికష్టంగా అర్ధసెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడంతో కనీసం 189 పరుగులైనా జింబాబ్వే చేయగలిగింది. 190 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన భారత్ ఓపెనర్లని జింబాబ్వే బౌలర్లు ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయారు. ఛేదన ఆరంభంలో శిఖర్‌ధావన్ దూకుడుగా ఆడేయగా అర్ధసెంచరీ తర్వాతశుభమన్‌గిల్ టాప్‌గేర్‌లోకి వెళ్లాడు. ఇద్దరూ పోటీపడి మరీ బౌండరీలు బాదడంతో జింబాబ్వే ఫీల్డర్లు ప్రేక్షకుల్లా మైదానంలో కనిపించారు. తొలి వికెట్‌కి అజేయంగా 192 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన శిఖర్‌ధావన్‌శుభమన్‌గిల్‌జోడీ వన్డేల్లో పది వికెట్ల తేడాతో గెలిచిన మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన భారత రెండో ఓపెనింగ్ జోడీగా నిలిచింది.

## ఇంగ్లండ్ టీమ్‌కు పేసర్ రబాడా షాక్

### 165 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్ జట్టు

**లండన్:** దక్షిణాఫ్రికాపేసర్‌కగిసో రబాడా దెబ్బకు లార్డ్‌మైదానంలో ఇంగ్లండ్ టీమ్ 165 పరుగులకే ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కుప్పకూలిపోయింది. మ్యాచ్‌లో రెండోరోజు గురువారం ఓవర్‌నైట్ స్కోరు 116/6తో తొలి ఇన్నింగ్స్‌ని కొనసాగించిన ఇంగ్లండ్ టీమ్ మొదటి సెషన్‌లోనే 165 పరుగులకి ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ టీమ్‌లో ఒలిపోప్ 102 బంతుల్లో ఐదు ఫోర్లతో 73 పరుగులు చేసాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబాడా 5/52తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా నోకియా మూడు, మార్కోజాన్‌సెన్ రెండు వికెట్లు తీసాడు. ఓవర్‌నైట్ వ్యక్తిగత స్కోరు 61తో బ్యాటింగ్‌ని కొనసాగించిన ఒలి పోప్ కాసేపు స్టువర్ట్‌బ్రాడ్‌తోకలిసి ఇంగ్లండ్ స్కోరుబోర్డు నడిపించాడు. కానీ టీమ్ స్కోరు 134 వద్ద ఒలిపోప్ ఔట్ కాగా తర్వాత ఇంగ్లండ్ బ్యాటర్లని కగిసో రబాడా ఎక్కువసేపు క్రీజులో ఉండనివ్వలేదు. మాటీ పోట్స్ ఆరు, జేమ్స్ ఆండర్సన్ ఒక్కపరుగులేకుండానే ఔట్ అయ్యాడు. జాక్‌లీచ్ 15పరుగులవద్ద వికెట్లు కాపాడుకోడానికే ప్రయత్నించారు. అయితే దక్షిణాఫ్రికా బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్‌చేయడంతో 45 ఓవర్లలోనే ఇంగ్లండ్ టీమ్ 165 పరుగులకు కుప్పకూలింది. జులైనుంచి ఇంగ్లండ్‌లోపర్యటిస్తున్న దక్షిణాఫ్రికా ఇప్పటికే మూడు వన్డేలసిరీస్‌ని 1:1తో ముగించింది. ఒకవన్డేలో ఫలితం రాలేదు. తర్వాత మూడు టి20ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ని 2:1తేడాతో ఓడించేసిన దక్షిణాఫ్రికా మూడు టెస్టుల సిరీస్‌లోనూ అదిరిపోయే ఆరంభం ఇచ్చింది.



## వైవాహిక బంధానికి విడాకులు?

### విభిన్నరీతిలో స్పందిస్తున్న చాహల్, ధనశ్రీ

**న్యూఢిల్లీ:** టీమిండియా లెగ్‌స్పిన్నర్ యుజువేంద్ర చాహల్,ధనశ్రీవర్మ జంటకు సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్‌కు తెరపడుతోందా, ఇద్దరిమధ్య స్పర్థలు పెరిగాయా అంటే ఫాన్స్ నుంచి ఔననే చెపుతున్నారు. ఇందుకు ప్రతి చిన్న కారణాన్ని కూడా ఫాన్స్ అన్వేషిస్తున్నారు. నాలుగురోజులక్రితమే చాహల్‌ను హెచ్చరిస్తూ ఫాన్స్ పోస్టులుపెట్టారు. రెండు రోజులక్రితం ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో కొత్తజీవితం మొదలవుతోందన్న పోస్టు పెట్టాడు. దీనితో ఈఫోటో నెట్టింట వైరల్ అయింది. ధనశ్రీ తల్లి అవుతుందేమోనన్న వార్తలను ఫాన్స్ నెట్టింట వైరల్‌చేసారు. అయితే అదేసమయంలోచాహల్ సతీమణి ధనశ్రీవర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చాహల్‌పేరును తొలగించడంతో గందరగోళం మొదలయింది. పెళ్లి తర్వాత ధనశ్రీవర్మచాహల్‌గా ఉన్న పేరును ఇపుడు ఆమె ధనశ్రీవర్మకే పరిమితం చేసింది. నిజానికి చాహల్‌పోస్టుకంటే ముందే ఆమె తనపేరులో చాహల్ పదాన్ని తొలగించుకున్నట్లు ఫాన్స్ గుర్తించారు. అంతేకాకుండా నిన్న ఆమెఒక ఫోటోను షేర్‌చేస్తూ యువరాణి తన బాధను కూడా శక్తిగా మార్చుకుంటుంది అని రాసుకొచ్చింది. దీనితో ఇద్దరూ విడిపోతున్నారన్న అనుమానాలు వెల్లువెత్తాయి. ముంబయికి చెందిన డెంటిస్ట్ కొరియోగ్రాఫర్ అయిన ధనశ్రీవద్ద చాహల్ డాన్స్ క్లాసులకువెళ్లాడు. ఆ పరిచయం ప్రేమగా మారి 2020 డిసెంబరులో వారిద్దరూ గురుగ్రామ్‌లో వివాహంచేసుకున్నారు. పెళ్లి తర్వాత వీరిద్దరూ కలిసి చేసిన విడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఇటీవల జరిగిన టి20 మెగా టోర్నీలోనూ చాహల్‌అడే మ్యాచ్‌లకు ధనశ్రీవచ్చి గ్యాలరీనుంచి ఉత్తేజపరిచింది. ఫోటోలు ఎప్పటికప్పుడు సోషల్‌మీడియాలోషేర్‌చేసింది. కొంతకాలంగా వీరిద్దరిమధ్య స్పర్థలు వచ్చాయి.

## ఆసియా కప్‌తో విరాట్ మళ్లీ పుంజుకునేనా?

### కింగ్ కోహ్లీ ప్రస్థానానికి 14 యేళ్లు

### ఇదే తనకు గొప్ప గౌరవమని ట్వీట్‌చేసిన రన్‌మెషిన్



న్యూఢిల్లీ: రికార్డుల రారాజు, రన్‌మెషిన్‌గా పేరుపొందిన విరాట్‌కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో నేటికి 14 ఏళ్లుపూర్తిచేసుకున్నాడు. ఈ సందర్భంగా గురువారం కోహ్లీ భావోద్వేగానికి గురయ్యాడు. 14 ఏళ్లక్రితం ఇదేరోజు అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టా. ఇదినాకు దక్కిన గొప్ప గౌరవం అంటూ ట్వీట్‌చేసాడు. క్రీజ్‌లో ప్రత్యర్థులకు దడపుట్టిస్తూ ప్రత్యర్థులు మనం తప్పుచేయడానికి వీల్లేదు. జాగ్రత్త క్రీజ్‌లో కోహ్లీ ఉన్నాడు అని ప్రతి కెప్టెన్ అనేవారు. ఒకప్పుడు సచిన్, ఇపుడు కోహ్లీ అని అందరూ చెప్పుకునేస్థాయికి ఎదిగిన కోహ్లీ 2008లో తొలుత అండర్19 ప్రపంచకప్‌జట్టుకు సారథ్యం వహించి ఛాంపియన్‌గా నిలిపాడు. సిరీస్‌లో భారీ లక్ష్యాలు అవలీలగా ఛేదించాడు. బౌలర్లను, ఫీల్డర్లను మారుస్తూ ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో అదరగొట్టాడు. అండర్19 ప్రపంచకప్ విజయంతో రాత్రికిరాత్రే భవిష్యత్తు తారగా ముద్రవేసుకున్నాడు. వెంటనే ఐపిఎల్‌లో ఆర్సీబి పిలుపును అందుకున్నాడు. శ్రీలంకతో సిరీస్‌కు సచిన్ సెహ్వాగ్ గాయాలతో దూరం కావడంతో కోహ్లీకి చాన్స్ వచ్చింది.

19 ఏళ్లవయసులో 14 ఏళ్లక్రితం ఇదేరోజు కోహ్లీ క్రికెటర్ కావాలన్న కల నెరవేరింది. 2009లో శ్రీలంక పర్యటనలో నాలుగో వన్డేకు గాయం కావడంతోయువీ దూరం అయ్యాడు. ఆస్థానం కోహ్లీకి వచ్చింది. గౌతమ్ గంభీర్‌తోకలిసి సింగిల్స్ తీస్తూ తన తొలిశతకం తీసాడు. మూడో వికెట్‌కు ఇద్దరూ 224 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. కోహ్లీ ఆటకు ముగ్ధుడైన గంభీర్ తనకు వచ్చిన మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌పురస్కారాన్ని కోహ్లీకి ఇచ్చేసాడు. అదేపరుగుల ప్రవాహం కొనసాగిస్తూ జట్టులో శాశ్వత సభ్యుడిగా మారిన కోహ్లీ అనతికాలంలోనే స్టార్ క్రికెటర్‌గాను, టీమిండియా కెప్టెన్‌గాను ఎదిగాడు. అయితే మూడేళ్లుగా ఆతని ఆటతీరు మసకబారుతోంది. 14 ఏళ్ల కెరీర్‌లో టెస్టులు, వన్డేలు కలిపి 70 సెంచరీలు చేసిన కోహ్లీ 71వ సెంచరీకోసం వేచిచూస్తున్నాడు. కోహ్లీ విషయంలో ఈ వెనుకంజ కొనసాగుతూ వస్తోంది. విండీస్ టూర్‌కు దూరంగా ఉన్న కోహ్లీ ఆసియా కప్ 2022 ద్వారా టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఫామ్ అందుకోడంపై దృష్టిసారించిన కోహ్లీతీవ్ర కసరత్తులు చేస్తున్నాడు.

చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగేమ్యాచ్‌తోమళ్లీ క్రీజులోకి వస్తున్నాడు. 14 ఏళ్ల కెరీర్‌లో కోహ్లీ 102 టెస్టుల్లో 8074 పరుగులు, 262 వన్డేల్లో 12,344 పరుగులు, 99 టి20ల్లో 3308 పరుగులుచేసాడు. వన్డేల్లో 43 సెంచరీలు, టెస్టుల్లో 27 సెంచరీలుసాధించిన కోహ్లీ టి20ల్లో మాత్రం 30 అర్ధశతకాలుసాధించాడు.



## తొలి వన్డే విక్టరీతోపాటే భారత్ రికార్డుల మోత

**హరారే:** జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో టీమిండియా రికార్డులు మోతమోగించింది. గురువారం హరారే వేదికగా జరిగిన వన్డేలో కెఎల్‌రాహుల్‌సేన జింబాబ్వేపై పది వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓపెనర్లు శిఖర్‌ధావన్, శుభమన్‌గిల్‌లు కొత్త రికార్డుసాధించారు. పది వికెట్ల తేడాతో విజయంసాధించిన సందర్భాల్లో అత్యధిక పరుగులు భాగస్వామ్యం తెచ్చిన జాబితాలో ఇద్దరూరెండోప్లేస్‌లో ఉన్నారు. ఇక తొలిస్థానంలో జింబాబ్వేపైనే 1998లో షార్జావేదికగాజరిగినమ్యాచ్‌లో 197/0 పరుగులు తొలిస్థానం. తర్వాత మరోసారి జింబాబ్వేపై 2016లో 126/0తో మూడోస్థానంలోఉంది. ఇక టీమిండియాకు వన్డేల్లో 200కంటే లక్ష్యఛేదనల్లో ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా వరుసగా ఎనిమిదోసారి విజయం సాధించింది. జింబాబ్వేపై భారత్‌కు వరుసగా 13వ వన్డే విజయం. 2013:22 మద్యకాలంలో ఇంతకుముందు బంగ్లాదేశ్‌పై 12 విజయాలు 1998:2004లో న్యూజిలాండ్‌పై 11 విజయాలు, 2002:05లో పదిసార్లు జింబాబ్వేపైనే విజయాలుసాధించింది.

# వాణిజ్యం

## స్వల్ప లాభాలకే స్టాక్ మార్కెట్లు పరిమితం

**ముంబై, ఆగస్టు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ఆద్యంతం నష్టాల్లో పయనించి, చివరి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, గత వరుస సెషన్ల ర్యాలీ నేపథ్యంలో లాభాల స్వీకరణ మార్కెట్లను మధ్యాహ్నం వరకు కలవరపెట్టాయి. అయితే చమురుధరల తగ్గుదల, రూపాయి స్థిరంగా కొనసాగుతుండడం, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన కార్పొరేట్ ఫలితాల నేపథ్యంలో సూచీలకు దిగవ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. దీంతో మధ్యాహ్నం తర్వాత సూచీలు క్రమంగా పుంజుకుంటూ వచ్చాయి. సెన్సెక్స్ చివరికి 37.87 పాయింట్లు లాభపడి 60,298.00 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 20.95 పాయింట్ల పుంజుకొని 17,965.20 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, పవర్‌గ్రిడ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాక్టర్ రెడ్డీస్, విప్రో, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## రిటైల్ పోరులోకి దమానీ, అంబానీ..

**ముంబై, ఆగస్టు 18:** రాకేష్ ఝున్‌ఝున్‌వాలా గురువు రాధాకృష్ణ దమానీ, రిలయన్స్ గ్రూప్ యజమాని ముఖేష్ అంబానీల మధ్య ఇప్పుడు గట్టి పోటీ నెలకొంది. ప్రస్తుతం వీరిద్దరూ రిటైల్ వ్యాపారంలో పోరుకు సిద్ధమయ్యారు. భారతీయ బిలియనీర్ రాధాకృష్ణదమానీ స్థాపించిన డిస్కౌంట్ సూపర్ మార్కెట్ చైన్ డీమార్ట్ తన స్టోర్ల సంఖ్యను ఐదు రెట్లు పెంచాలని ప్రయత్నిస్తోంది. దమానీ రిటైల్ రంగంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటోంది. మరోవైపు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ కూడా దూకుడుగా వ్యాపారాన్ని విస్తరిస్తోంది. దేశంలోని ఇతర సూపర్ మార్కెట్ చైన్లు కూడా ప్రస్తుతం తమ స్టోర్లను వేగంగా విస్తరిస్తున్నాయి. అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ తన స్టోర్ల సంఖ్యను 284 నుంచి 1500 పెంచవచ్చని సిఇఒ నవిల్ నోరోన్హా వెల్లడించారు. రిటైల్ రంగంలో పెద్ద ఆటగాళ్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని నోరోన్హా అన్నారు. రానున్న 20యేళ్ల వరకు ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వృద్ధికి అద్భుతమైన అవకాశం ఉందని అన్నారు. అయితే ఈ సమయంలో రిలయన్స్ రిటైల్ కూడా అవెన్యూ సూపర్ మార్ట్ స్టోర్లను స్వాధీనం చేసుకోవడంతో తన మార్కెట్‌ను పెంచుకుంటోంది. అంబానీ ఫోకస్ పెంచడంతో ఈ రంగంలో దిగ్గజాలైన దమానీ, అంబానీ మధ్య పోరు తీవ్రరూపంర దాల్చవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. వ్యవస్థీకృత కిరాణా మార్కెట్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయిన నోరోన్హా అన్నారు. దేశంలో వ్యవస్థీకృత కిరాణా మార్కెట్ ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉందని అభిప్రాయపడ్డారు. డీమార్ట్ దాదాపు ప్రతి ఉత్పత్తిపై తన కస్టమర్‌లకు తగ్గింపులను అందచేస్తుందని ఆయన తెలిపారు. అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేర్ 2017లో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయింది. లిస్టింగ్ సమయం నుంచి స్టాక్ 1370 శాతం రాబడిని అందించింది. ప్రస్తుతం స్టాక్ 4,466.05 వద్ద ట్రేడవుతోంది. ఈ స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.5,899 వద్ద ఉండగా, స్టాక్ కనిష్ట ధర రూ.3,185గా ఉంది.



## మార్కెట్లోకి ఆల్ న్యూ ఆల్టో కె10

**ముంబై, ఆగస్టు 18:** మోస్ట్ ఎవైటెడ్ మారుతి సుజుకి ఆల్టో కె10 2022 మోడల్ వచ్చేసింది. గురువారం మారుతి సుజుకి ఇండియా లాంచ్ చేసింది. మారుతి చల్ పడీ అంటూ ఆటో కె10 2022ను తీసుకొచ్చింది. రెడ్ అండ్ బ్లూ రంగుల్లో ఆవిష్కరించింది. ఆల్టో కె10 2022 కేవలం ప్రారంభ ధర రూ.మూడు లక్షల తొంబై తొమ్మిది వేలుగా కంపెనీ నిర్ణయించింది. మొత్తం నాలుగు మోడళ్లలో ఈ న్యూ వెర్షన్ ఆల్టో కె10 2022 లభించనుంది. మారుతి సుజుకి ఇప్పటికే కొత్త 2022 ఆల్టో కోసం బుకింగ్ లను ప్రారంభించింది. ఆసక్తి గత కొనుగోలుదారులు ఆల్టోను రూ.11 వేలతో బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది. కొత్త మారుతి సుజుకి ఆల్టో కె10 మారుతి సుజుకి ఆల్టో 800 ఎంట్రీ లెవల్ హ్యాచ్‌బ్యాక్‌తో పాటు కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. కాగా మారుతి సుజుకి ఆల్టో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో ఒకటి. కంపెనీ ఇప్పటి వరకు ఈ కారును 40 లక్షల యూనిట్లకుపైగా విక్రయించింది. ఆల్టోఫస్ట్ జనరేషన్ 2000లో ఆల్టో 800గా లాంచ్ అయిన సంగతి విదితమే. కొత్త మారుతి సుజుకి ఆల్టో కె10కి రెనాల్ట్ నుంచి మాత్రమే పోటీ ఇస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.



## యూట్యూబ్ ఫేక్ ఛానళ్లపై కేంద్రం బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత్‌లో యూట్యూబ్ ఛానళ్ల హవా అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో వీటిలో జాతి వ్యతిరేక ప్రచారంతో కంటెంట్ కూడా పెరుగుతోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం కొరడా ఝుళిపిస్తోంది. వరుసగా ఇలాంటి ఛానల్స్‌ను బ్లాక్ చేస్తోంది. ఇదే క్రమంలో తాజాగా 8 యూట్యూబ్ ఛానళ్లపై కేంద్రం వేటు వేసింది. ఇందులో ఏడు భారతీయ యూట్యూబ్ ఛానళ్లు, ఓ పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఛానల్‌లున్నాయి. భారత్‌లో గతేడాది అమల్లోకి వచ్చిన ఐటి రూల్స్ ప్రకారం మొత్తం 8 యూట్యూబ్ న్యూస్ ఛానళ్లను బ్లాక్ చేసినట్లు కేంద్రం ప్రకటించింది. ఇందులో ఏడు భారతీయ యూట్యూబ్ న్యూస్ ఛానళ్లు, ఓ పాకిస్థాన్ ఆధారిత యూట్యూబ్ న్యూస్ ఛానల్ ఉన్నాయి. వీటన్నింటిలోనూ భారత్ వ్యతిరేక వీడియోలు పోస్ట్ చేస్తున్నట్లు గుర్తించారు. అందుకే వీటిని బ్లాక్ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా ఈ ఛానళ్లకు సంబంధించిన మరిన్ని సంచలన విషయాలు బయట పడ్డాయి. కేంద్రం బ్లాక్ చేసిన ఎనిమిది యూట్యూబ్ న్యూస్ ఛానళ్లకు కలిపి మొత్తం 114 కోట్ల వ్యూస్ ఉన్నట్లు తేలింది. అంతేకాకుండా 85.73 లక్షల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. దీంతో వీటికి యూట్యూబ్ నుంచి భారీ ఎత్తున డబ్బు కూడా వస్తోంది. అయితే భారత్ వ్యతిరేక నకిలీ ప్రచారం చేస్తున్నారన్న కారణంతో యూట్యూబ్‌కు చెప్పి వీటిని కేంద్రం బ్లాక్ చేయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది.




## ఉద్యోగులకు విప్రో బంపర్ ఆఫర్

**ముంబై, ఆగస్టు 18:** గత త్రైమాసికంలో సంస్థ లాభాలు తగ్గడంతో వేతనాల పెంపును నిలిపివేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ప్రముఖ ఐటి సంస్థ విప్రో స్పందించింది. సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి రావాల్సిన ఉద్యోగుల వేతనాల పెంపును నిలిపే ఉద్దేశం లేదని విప్రో ప్రకటించింది. మీడియాలో వస్తున్నట్లు వేతనాల పెంపును నిలిపివేసే ఎటువంటి నిర్ణ యాన్ని తాము తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. అలాగే ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలోనూ వెనుకడుగు వేయడం లేదని విప్రో ప్రకటించింది. ఇప్పటికే తొలి దశ ప్రమోషన్ల ప్రక్రియ పూర్తైందని ప్రకటించింది. ఏప్రిల్-జూన్ నెలలో కంపెనీకి లాభాలు తగ్గడంతో ఉద్యోగుల వేతనాల్లో భాగమైన వేరియబుల్ పేను కంపెనీ నిలిపివేస్తుందని ప్రచారం సాగింది. దీంతో సంస్థ ఉద్యోగులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో కంపెనీ స్పందించింది. వేతనాల పెంపుపై క్లారిటీ ఇచ్చిన విప్రో వేరియ బుల్‌పే చెల్లింపుల మొత్తంపై ఇప్పుడు తాము ఎలాంటి ప్రకటన చేయబోమని తెలిపింది. సంస్థ లాభాల ఆధారంగా ప్రతి 3 నెలలకు ఓ సారి విప్రో సంస్థ తన ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లిస్తుంటుంది. కంపెనీ ఉద్యోగులకు ప్రమోషన్ల విషయంలోనూ విప్రో క్లారిటీ ఇచ్చింది. జులై నుంచి ప్రమోషన్లు అమల్లోకి వస్తున్నాయని, ఉత్తర ప్రతిభ కనబరచిన మిడ్ మేనేజ్‌మెంట్‌పై స్థాయి ఉద్యోగులకు త్రైమాసికాల వారీగా కూడా ప్రమోషన్లు కల్పిస్తామని ప్రకటించింది. కాగా ఈ యేడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వార్షిక ప్రాతిపదికన సంస్థ లాభాలు 18.8 శాతం నుంచి 15 శాతానికి తగ్గిన క్రమంలో వేతనాల పెంపును నిలిపివేస్తుందనే వాదన బలంగా వినిపించింది.

## రిటైల్ ట్రేడింగ్‌లో18 % వృద్ధి

**ముంబై, ఆగస్టు 18:** దేశవ్యాప్తంగా రిటైల్ వ్యాపారాలు కొవిడ్ ముందస్తు స్థాయిల కంటే ఆరోగ్యకరమైన వృద్ధిని కొనసాగించాయి. 2019తో పోలిస్తే ఈ యేడాది జులై అమ్మకాలు 18శాతం పెరిగాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. రిటైల్ వ్యాపారం తూర్పు భారత్‌లో అత్యధికంగా 25శాతం వృద్ధి సాధించింది. దక్షిణాదిలో 21, ఉత్తరాది 16, పశ్చిమ భారత్‌లో 10శాతం అధికమైంది. అత్యధికంగా 32శాతం వృద్ధితో క్రీడా సామాగ్రి అమ్ముడైంది. పాదరక్షలు, ఫర్నీచర్, గృహాలంకరణ వస్తువుల విభాగాలు ఒక్కొక్కటి 23 శాతం, దుస్తులు, వస్త్రాలు 22, క్విక్ సర్వీస్ రెస్టారెంట్లు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ 17శాతం దూసుకెళ్లాయి. ఆభరణాలు 15శాతం, ఆహారం, సరుకులు 11, సౌందర్య సాధనాలు, వెల్‌నెస్, వ్యక్తిగత సంరక్షణ 3శాతం పెరిగాయి. పండుగల సీజన్‌లో మెరుగైన విక్రయాలు ఉంటాయని రిటైలర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రిటైల్ వ్యాపారాలు 2019తో పోలిస్తే జూన్‌లో 13శాతం పెరిగాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## గంటల్లోనే 5జి స్పెక్ట్రమ్ కేటాయింపు

### ఎయిర్‌టెల్ చైర్మన్ ఆశ్చర్యం

**ముంబై, ఆగస్టు 18:** 5జి స్పెక్ట్రమ్ కొనుగోలుకు సంబంధించి ఎయిర్‌టెల్ ముందస్తు చెల్లింపులు చేసిన కొన్ని గంటల్లోనే సంబంధిత స్పెక్ట్రమ్‌ను సంస్థకు కేటాయించడం విశేషంగా నిలిచింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా స్పందించిన తీరుపై ఎయిర్‌టెల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ ప్రశంసలు కురిపించారు. ఊహించిన దానికంటే ముందుగానే 4జితో పోలిస్తే 10 రెట్ల వేగంగా 5జి సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. ఎయిర్‌టెల్ చెల్లింపులు చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే 5జి స్పెక్ట్రం కేటాయించినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికం నుంచి లేఖ



అందిందని ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ సంతోషం ప్రకటించారు. నిర్ణీత ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల కేటాయింపు లేఖ చేతికందిందని, ఇచ్చిన హామీ మేరకు స్పెక్ట్రమ్‌తో పాటు ఇ బ్యాండ్ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. బహుశా చెల్లింపులు జరిపిన రోజే ఇలా లేఖ అందడం ఆశ్చర్యం కలిగించిందనీ, చరిత్రలో తొలిసారి అని పేర్కొన్నారు. తన 30యేళ్ల అనుభవంలో తొలిసారి ఇలా జరిగిందంటూ ఉబ్బితబ్బుముతున్నారు. ఎలాంటి గందరగోళం, వివరాల ఆరాలు, ఆఫీసుల చుట్టూ తిరగడాలు ఇలాంటివి ఏమీ లేకుండానే ఇది సాధ్యమైందని తెలిపారు. టెలికం సర్వీస్ ప్రొవైడర్లకు స్పెక్ట్రమ్ కేటాయింపు లేఖలను జారీచేసినట్లు ప్రభుత్వం గురువారం వెల్లడించింది. ఎయిర్‌టెల్ ఈ నెలాఖరులో 5జి సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. షెడ్యూల్ కంటే 4 సంవత్సరాల ముందుగానే బకాయిలను చెల్లించిందని కేంద్ర కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్‌కూ ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.